# ఈనాడు విశాఖపట్నం

సిటీ | బుధవారం 23 ఆగస్టు 2017 | 16 పేజీలు






విశాఖ టెన్నిస్ సంచలనం సాకేత్ క్రీడల్లో అర్జునుడయ్యాడు.. కేంద్ర ప్రభుత్వం మంగళవారం అర్జున పురస్కారాన్ని ప్రకటించడంతోనే నగరంలోని క్రీడాభిమానులు సహా అతని బంధుమిత్రులు సంబరాల్లో మునిగిపోయారు.

న్యూస్‌టుడే, విశాఖ క్రీడలు

# సాహో సాకేత్

అర్జున అవార్డు ప్రకటించిన కేంద్రం

నగరంలోనే చిన్నతనంలో రాకెట్ చేతపట్టి.. అంచెలంచెలుగా విజయాలు సాధిస్తూ.. అంతర్జాతీయంగా అద్భుత విజయాలు సాధిస్తూ.. వర్ధమాన క్రీడాకారులకు రోల్‌మోడల్‌గా నిలిచాడు.

**అతని బలం:** ★ సాకేత్ బలమంతా అతని సర్వీసే. అద్భుతమైన సర్వీసులతోనే ఎక్కువ పాయింట్లు తెచ్చుకోవడంలో దిట్ట. సర్వీసుతో పాటు ఫోర్‌హ్యాండ్‌తో మంచి షాట్లు కొడతాడు. కర్వ్ అండ్ వాలీ బాగా ఆడుతూ అభిమానులను అలరిస్తాడు. అండర్-14, 16 వరకు నగరంలో ఆడిన సాకేత్ సాయి అనంతరం హైదరాబాద్, అమెరికాలలో మరింత సాధన చేసి ఆటపై పట్టు సంపాదిస్తున్నాడు.

### ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

సాకేత్‌సాయికి అర్జున అవార్డు రావడం పట్ల కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. సాకేత్ మంచి క్రీడాకారుడని.. భవిష్యత్తులో టెన్నిస్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

★ ఏషియన్ గేమ్స్ డబుల్స్‌లో స్వర్ణం, సింగిల్స్‌లో రజతం

సాకేత్ సాయి గతంలో జరిగిన ఏషియన్ గేమ్స్‌లో డబుల్స్‌లో స్వర్ణం గెలుపొందాడు. సహచర క్రీడాకారుడు మనన్‌సింగ్‌తో కలిసి ఆడాడు. సింగిల్స్‌తో రజతం గెలుపొంది భారతదేశం గర్వించే క్రీడాకారుడిగా గుర్తింపు పొందాడు. ఐటీఎఫ్‌లో అద్భుతమైన ఆటను కొనసాగిస్తున్నాడు. కిందటి ఏడాది ఆస్ట్రేలియా ఓపెన్‌లో అర్హత సాధించి మెయిన్ డ్రాకు సైతం చేరుకున్నాడు. ఇటీవల లండన్ ఒలింపిక్స్‌కు దాదాపు పేరు ఖరారై చివరి నిమిషంలో అవకాశం చేజారింది. ఎప్పటికైనా ఒలింపిక్స్‌లో దేశానికి ప్రాతినిధ్యం వహించి పతకం గెలుపొందుతానని సాకేత్‌సాయి తెలిపాడు. అర్జున అవార్డు వచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నాడు.

## నగరి సిగలో... టెక్ హబ్

ఐటీ సంస్థల కోసం అధునాతన వసతులతో భవనం

రేపు అధికారికంగా ప్రారంభం



టెక్‌హబ్‌లో ఓ సంస్థ కార్యాలయం

విశాఖ ఐటీ రంగంలో నూతన శకం ప్రారంభంకానుంది. గురువారం నగరంలో ఎనిమిది కొత్త ఐ.టి. సంస్థల్ని ప్రారంభించేందుకు రాష్ట్ర ఐ.టి. మంత్రిత్వశాఖ ఉన్నతాధికారులు యుద్ధప్రాతిపదికన సన్నాహాలు చేస్తున్నారు. నగరంలోని సత్యం కూడలిలో విస్తృతమైన మౌలిక సదుపాయాలతో కూడిన 'టెక్ హబ్' భవనాన్ని ప్రారంభించబోతున్నారు.

- వివరాలు మధ్యపేజీల్లో

# పట్టాల్లోనూ... పట్టేశారు!

30 మంది ఉద్యోగులపై అవినీతి ఆరోపణలు

విచారణ చేపట్టిన యంత్రాంగం

న్యూస్‌టుడే వన్‌టౌన్

**ఇందుగలడందు లేడందునా అన్నట్టు...**

అక్రమార్కులు.. పేదలకిచ్చిన పట్టాల పంపిణీలోనూ చేతివాటం చూపించారు. తొలి విడత పంపిణీలో పెద్దగా అవినీతి ఆరోపణలు రాలేదు. యంత్రాంగం సైతం పకడ్బందీ ప్రచారంతో లబ్ధిదారులకు ఇబ్బందుల్లేకుండా చూసింది. రెండో విడతలో గత నెల 26న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి సమక్షంలో 22 వేల మందికి పట్టాలిచ్చింది. లబ్ధిదారులంతా గాజువాక, పెందుర్తి, భీమిలి, విశాఖ తూర్పు, ఉత్తర, పశ్చిమ నియోజకవర్గాల పరిధిలోని వారే. పట్టాల తయారీ, స్థలాల పరిశీలన, సర్వే పేరుతో తమ నుంచి రెవెన్యూ సిబ్బంది మామూళ్లు వసూలు చేశారని పలువురు లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పరిష్కార ...మిగతా 7లో





## మానవ వనరుల సంస్థకు వుడా రోహౌసింగ్ ఇళ్లు

ఉన్నతాధికారుల సమీక్షలో నిర్ణయం

లీజు పద్ధతిలో కేటాయింపు

ఈనాడు, విశాఖపట్నం: వుడా రుషికొండ ప్రాంతంలో సింగపూర్ తరహాలో నిర్మించిన రోహౌసింగ్ ఇళ్లకు ఎట్టకేలకు మోక్షం కలగనుంది. ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఏపీ హెచ్ఆర్‌డీఏ) తమ కార్యాలయం ఏర్పాటుకు వీటిని లీజుకు తీసుకోవడానికి ముందుకొచ్చింది. మంగళవారం అమరావతిలో ఉన్నతాధికారుల ...మిగతా 7లో

# సబ్బవరంలో పిడుగుల బీభత్సం



సబ్బవరం సాయినగర్‌కాలనీలో నడిపల్లి కోటేశ్వరరావు ఇంట్లో చేరిన నీరు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలో మంగళవారం సాయంత్రం పిడుగులు బీభత్సం సృష్టించాయి. ఒక్క పక్క భారీ వర్షం, మరో పక్క పిడుగులు స్థానికులను భయభ్రాంతులను గురి చేశాయి. నాయనమ్మపాలెంలో ఒకటి, బాట జంగాల పాలెం శివారు అజయ్‌నగర్ కాలనీలో 3 పిడుగులు పడ్డాయి.

★ బాటజంగాలపాలెం శివారు అజయ్‌నగర్ కాలనీలో మూడు పిడుగులు పడ్డాయి. వీటిలో ఒకటి గ్రామానికి చెందిన బోజంకి సత్యనారాయణకు చెందిన ఆవు మీద పడటంతో ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. గ్రామంలోని విద్యుత్ మీటర్ల తీగలు కాలిపోయాయని స్థానికులు తెలిపారు.

✪ సబ్బవరం సాయినగర్‌కాలనీలో పడిన భారీ వర్షానికి కొండమీద నుంచి వచ్చిన నీరు దిగువ ప్రాంతంలోని నడిపల్లి కోటేశ్వరరావు, శీరం సూరిబాబు, ద్వారపూడి శ్రీను, అప్పల నర్సమ్మ, వెంకయ్యమ్మ ఇళ్లల్లోకి చేరింది. ఆయా గృహాల్లోని గృహోపకరణాలన్నీ తడిచి ముద్దయ్యాయి. గతంలో కొండ నుంచి వచ్చే గెడ్డలను పూడ్చివేయడంతో ఈ పరిస్థితి వచ్చిందని స్థానికులు వాపోతున్నారు. సర్పంచి ధనిమిరెడ్డి శ్రీనివాసరావు వెంటనే రంగంలోకి దిగి ప్రత్యామ్నాయంగా కాలువ తవ్వి ప్రవాహ వేగాన్ని కొంత వరకు అదుపు చేశారు.

## నీళ్ల ట్యాంకులోకి దూకిన యువకుడు



స్కై లిఫ్ట్ ద్వారా యువకుడిని కిందకు దించుతున్న సిబ్బంది

తాటిచెట్లపాలెం : తాటిచెట్లపాలెం రైల్వే ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఉన్న నీళ్ల ట్యాంకులో దూకిన యువకుడిని పోలీసులు, అగ్నిమాపకదళం రిస్క్యూటీం సిబ్బంది సురక్షితంగా కాపాడారు. ఇక్కడి అరవై అడుగుల నీళ్ల ట్యాంకును రైల్వేశాఖ ఏర్పాటు చేసి ఈ చుట్టు పక్కల రైల్వే కాలనీలకు, లోకోషెడ్, రైల్వే కార్యాలయాలకు తాగునీటిని సరఫరా చేస్తుంది. ఈ ట్యాంకు మీదకు మంగళవారం సాయంత్రం మతి స్థిమితం సరిగ్గా లేని ఇరవై ఏళ్ళ యువకుడు ఎక్కి ట్యాంకులోకి దూకాడు. గమనించిన స్థానిక యువకులు వెంటనే రైల్వే నీటి సరఫరా సీనియర్ సెక్షన్ ఇంజనీర్ సత్య బలరాం దృష్టికి తీసుకువచ్చారు. ఆయన కంచరపాలెం పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఏ.ఎస్.ఐ. కె.వి.జ్యోతి సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి, అగ్నిమాపకదళం అధికారులకు ఈ విషయాన్ని తెలియజేశారు. అగ్నిమాపకదళం అధికారి సురేంద్రనాథ్ ఆధ్వర్యంలో స్కై లిఫ్ట్ రిస్క్యూటీం సిబ్బంది టి.వెంకటరావు, సత్యప్రసాద్, అర్జున్‌లు ట్యాంకు మీదకు వెళ్లారు. ఆ తర్వాత ట్యాంకులోకి జాగ్రత్తగా దిగి నీళ్ళలో ఉన్న ఈ యువకుడిని సురక్షితంగా రక్షించి బయటకు తీశారు. ట్యాంకులో సగమే నీళ్లు ఉండడంతో ప్రమాదం తప్పిందని అగ్నిమాపకదళం అధికారులు పేర్కొన్నారు. ఈ యువకుడు ఎందుకు ఇలా చేసాడో తెలియడం లేదని, ఏదో అర్థంకాని భాష మాట్లాడుతున్నాడని ఏ.ఎస్.ఐ. కె.వి.జ్యోతి తెలిపారు. యువకుడికి మతి స్థిమితం సరిగ్గా లేక ఇలా ప్రవర్తించి ఉండవచ్చునని తెలిపారు. విచారణ కోసం రైల్వే పోలీసులకు యువకుడిని అప్పగించినట్లు పేర్కొన్నారు.

# ఉద్యోగుల చేతివాటంపై సిట్ ఆరా

- మాన్సాస్ భూముల ట్యాంపరింగ్‌లో..
- వీఆర్వో, టైపిస్టుకి ప్రత్యేక దర్యాప్తు బృందం పిలుపు

తగరపువలస, న్యూస్‌టుడే: చిప్పాడలోని మాన్సాస్ భూముల ట్యాంపరింగు విషయంలో ఆ ప్రాంత వీఆర్వో, అప్పటి టైపిస్ట్‌లకు సిట్ నుంచి పిలుపు వచ్చినట్లు సమాచారం. టైపిస్ట్ ప్రస్తుతం వేరే మండలానికి బదిలీ అయ్యారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే అరెస్టయిన భీమిలి పూర్వ తహసీల్దారు బీటీవీ రామారావుకు వీరు సహకరించినట్లు వస్తున్న ఆరోపణల నేపథ్యంలో వీరిని సిట్ అధికారులు పిలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. చిప్పాడ, అన్నవరం ప్రాంతాల్లో మాన్సాస్ భూములు వేరే వ్యక్తుల పేరిట ఆన్‌లైన్ అయ్యాయి. ఇందులో బీటీవీ రామారావు మామ పొన్నాడ సుందర సాంబశివరావు పేరిట 1.58 ఎకరాలు ఆన్‌లైన్ అయ్యింది. మరికొందరి పేరిట ఆన్‌లైన్ అయి పాసుపుస్తకాలు కూడా జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో అన్నవరం, చిప్పాడ భూములకు సంబంధించి పాసు పుస్తకాలు జారీఅయిన వారితో అధికారులకు ఉన్న సంబంధాలపై సిట్ అధికారులు ఆరా తీస్తున్నారు. బీటీవీ రామారావు తహసీల్దారుగా ఉన్న కాలంలో అప్పటి టైపిస్ట్ పనితీరుపై పలువురు రైతులు అప్పట్లో పెద్దఎత్తున ఆందోళన చేపట్టి కొందరు లిఖితపూర్వకంగా ఫిర్యాదు కూడా చేశారు. ఇదిలా ఉండగా అన్నవరం, చిప్పాడ భూముల వ్యవహారంలో కలెక్టరు ఆదేశాల మేరకు రెండునెలల క్రితం బీటీవీ రామారావుపై భీమిలి పోలీసుస్టేషన్‌లో అప్పటి భీమిలి ఇన్‌ఛార్జి తహసీల్దారు వరహాలరావు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు ఇందులో ఏడుగురు వ్యక్తుల ప్రమేయం ఉన్నట్లు గుర్తించి వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినా ఇప్పటి వరకూ బీటీవీ రామారావు మినహా మిగిలిన వారిని అరెస్టు చేయలేదు. ఇందులో ప్రధానపాత్ర ఉన్నట్లు భావిస్తున్న నంబూరి నారాయణరాజు అనే వ్యక్తి కోసం పోలీసులు గాలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈయన పట్టుబడితే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుందని సిట్ అధికారులు భావిస్తున్నారు. భీమిలి మండలానికి సంబంధించి సిట్‌కు నేరుగా వచ్చిన 43 ఫిర్యాదుల్లో 17 ఫిర్యాదులకు సమాధానం పంపినట్లు భీమిలి రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు.

## లైసెన్సు లేకుండా వాహనం నడిపితే ఇక జైలుకే......

### ఇప్పటి వరకు 10 మందికి జైలు

మాధవధార, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదాల్ని నియంత్రించి తద్వారా మరణాలను తగ్గించేందుకు రవాణా శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని డీటీసీ ఎస్.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. లైసెన్సు లేకుండా వాహనాలను నడిపిన వారికి జైలు శిక్ష విధించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు అపరాధ రుసుం విధించేవారని, ఇక నుంచి జైలు శిక్ష పడుతుందన్నారు. మంగళవారం లైసెన్సు లేకుండా వాహనం నడిపినందుకు కొల్లి గోవింద అనే వ్యక్తికి ఒకటవ మెట్రో పాలిటిన్ మేజిస్ట్రేట్ మూడు రోజుల పాటు జైలుశిక్ష విధించారని తెలిపారు. ఇప్పటి వరకు లైసెన్సు లేకుండా పట్టుబడిన 10 మంది వాహనదారులకు శిక్ష విధించారన్నారు.

★ లైసెన్సు లేనివారికి వాహనం ఇచ్చినట్లయితే డ్రైవింగ్ చేసిన వారినీ, వాహన యజమానినీ కోర్టులో హాజరుపరుస్తామన్నారు. గత మూడు నెలల్లో 2243 మందిని వివిధ కోర్టుల్లో ప్రాసిక్యూషన్ చేశారన్నారు.

★ మద్యం తాగి, అధిక వేగంతో వాహనాలు నడిపిన, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని నడిపిన ఆటో డ్రైవర్లకు 6 నెలల పాటు లైసెన్సులను రద్దు చేసినట్లుగా తెలిపారు. ఇప్పటి వరకు 612 లైసెన్సులను రద్దు చేశామని, ఇదే వ్యక్తులు మరోసారి పట్టుబడితే వారి లైసెన్సు పూర్తిగా రద్దు చేయనున్నట్లుగా తెలిపారు.

★ అధిక వేగంతో ప్రయాణించే వాహనదారులపై నిత్యం కేసులను నమోదు చేస్తున్నామని, వాహనాన్ని అతివేగంగా నడిపిన వారి లైసెన్సులు కూడా రద్దు చేయడం జరుగుతుందన్నారు.



## నేడు, రేపు న్యాయవాదుల విధుల బహిష్కరణ

విశాఖ లీగల్, న్యూస్‌టుడే: న్యాయస్థానాల్లో 2012 సంవత్సరం వరకు నమోదైన అన్ని కేసులను డిసెంబరు 31లోగా పరిష్కరించాలన్న హైకోర్టు ఆదేశాల వలన న్యాయప్రక్రియకు విఘాతం కలుగుతుందని.. దీనికి నిరసనగా న్యాయవాదులు బుధ, గురువారాల్లో తమ విధులను బహిష్కరిస్తున్నట్లు విశాఖ న్యాయవాదుల సంఘం కార్యదర్శి కాండ్రేగుల జగదీశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కోర్టు ప్రాంగణంలోగల అన్ని న్యాయస్థానాలతో పాటు వినియోగదారుల ఫోరంలు, సీబీఐ న్యాయస్థానాలు, ట్యాక్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్స్ సహా అన్ని న్యాయస్థానాల్లో విధుల బహిష్కరణ ఉంటుందని తెలిపారు.



# సమ్మెతో స్తంభించిన బ్యాంకుల సేవలు!

**నిలిచిన రూ. 150 కోట్ల లావాదేవీలు**

ఈనాడు, విశాఖపట్నం: వేతన సవరణతో పాటు, ప్రభుత్వరంగ బ్యాంకుల విలీనాన్ని వ్యతిరేకిస్తూ బ్యాంకు ఉద్యోగ సంఘాలు మంగళవారం సమ్మెకు దిగాయి. జిల్లాలోని ప్రభుత్వరంగ బ్యాంకుల శాఖలన్నీ మూతపడ్డాయి. ఎక్కడికక్కడ లావాదేవీలు స్తంభించాయి. విశాఖ నగరం సహా గ్రామీణ జిల్లాలోనూ వేలాదిమంది ఖాతాదారులు అవస్థలు పడ్డారు. జిల్లాలో 41 బ్యాంకుల పరిధిలో 760 శాఖలు సేవలందిస్తున్నాయి. వీటిలో ప్రభుత్వరంగ బ్యాంకులు 33 ఉన్నాయి. ఈ బ్యాంకుల శాఖలు జిల్లాలో 660 ఉన్నాయి. సమ్మె ప్రభావంతో ఆన్‌లైన్ లావాదేవీలు, చెక్కులు, డీడీలు, చలానా, లాకర్లు తదితర సేవలన్నీ స్తంభించాయి. పలు బ్యాంకుల ఎదుట సమ్మె బోర్డులు అతికించారు. నగరంతోపాటు గ్రామీణ జిల్లా పరిధిలోని 1,160 ఏటీఎంల సేవలు యథావిధిగా కొనసాగడంతో నగదుకు ఇబ్బంది ఎదురవ్వలేదు. విశాఖ మన్యంలో, గ్రామీణంలోని శివారు ప్రాంతాల నుంచి బ్యాంకులకు వచ్చిన వారికి అవస్థలు తప్పలేదు. సమ్మె కారణంగా రూ. 150 కోట్ల వరకు లావాదేవీలు స్తంభించినట్లు సమాచారం.

### నిరసన గళం..

తొమ్మిది సంఘాలతో కూడిన యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్ (యూఎఫ్‌బీయూ) పిలుపు మేరకు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బ్యాంకు ఉద్యోగులు సమ్మెలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. జీవీఎంసీ కార్యాలయం ఎదురుగా గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తంచేశారు. జిల్లావ్యాప్తంగా ఎక్కడికక్కడ ఉద్యోగులు నిరసన తెలిపారు. ఫైనాన్షియల్ రిజల్యూషన్ డిపాజిట్ ఇన్సూరెన్స్ (ఎఫ్ఆర్‌డీఐ) బిల్లును కేంద్రం ఆమోదిస్తే ఖాతాదారులు తీవ్రంగా నష్టపోతారని పేర్కొన్నారు. డిపాజిట్‌దారులకు రక్షణగా ఉన్న డిపాజిట్ ఇన్సూరెన్స్, క్రెడిట్ గ్యారంటీ సదుపాయాలు ఇక ఉండవని తెలిపారు. నిరర్థక ఆస్తుల రద్దు మానేసి బకాయిల వసూలుకు ప్రయత్నించాలని, ఆర్థికనేరాలను క్రిమినల్ నేరాలుగా పరిగణించాలని డిమాండ్ చేశారు. అపరిష్కృత సమస్యల పరిష్కారంతోపాటు, డిమాండ్ల సాధనకు ఈ సమ్మె నిర్వహించినట్లు యూఎఫ్‌బీయూ ప్రతినిధులు వెల్లడించారు.




సమ్మె కారణంగా మూతపడిన కలెక్టరేట్‌లోని భారతీయ స్టేట్ బ్యాంకు

## పారిశ్రామికవేత్తపై దాడి కేసులో దర్యాప్తు ప్రారంభం

గురుద్వారా, న్యూస్‌టుడే: ఎలమంచిలి మాజీ ఎమ్మెల్యే యూవీ రమణమూర్తి రాజు (కన్నబాబు) తనపై దాడి చేశారంటూ పారిశ్రామికవేత్త రంజన్‌బాబు ఇచ్చిన ఫిర్యాదుపై నమోదైన కేసులో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మంగళవారం ఉదయం కన్నబాబు స్వగృహానికి ద్వారకాజోన్ స్టేషన్ సీఐ రాంబాబు తన సిబ్బందితో వెళ్లారు. సీసీ కెమెరాల్లో నిక్షిప్తమైన ఆధారాలు సేకరించేందుకు ప్రయత్నించారు. కన్నబాబు అందుబాటులో లేకపోవడంతో అక్కడున్న భద్రతా సిబ్బంది నుంచి వివరాలు తెలుసుకున్నారు. బాధితుడు రంజన్‌బాబు నగదు వేసిన ఖాతాకు సంబంధించి ఇచ్చిన ఆధారాల్ని కూడా పరిశీలించే పనిలో పోలీసులు పడ్డారు.



కన్నబాబు ఇంటి భద్రతా సిబ్బందిని ప్రశ్నిస్తున్న సీఐ రాంబాబు

## ఇంటర్నేషనల్ క్రెడిట్ కార్డు ఖాతాలో 828 డాలర్లు మాయం

**ఆన్‌లైన్‌లో వస్తువులు కొనుగోలు చేసిన నిందితుడు**

గురుద్వారా, న్యూస్‌టుడే: తనకు తెలియకుండా క్రెడిట్ కార్డులో ఉన్న నగదును గుర్తు తెలియని వ్యక్తులు ఆన్‌లైన్ ద్వారా కాజేసినట్లు ఓ వృద్ధుడు ఇచ్చిన ఫిర్యాదుపై ద్వారకాజోన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. సీతమ్మధార నార్త్‌ఎక్స్‌టెన్సన్‌కు చెందిన పోతుల వెంకటసాయి(66)కి ఎస్‌బీఐకి చెందిన ఇంటర్నేషనల్ క్రెడిట్ కార్డు ఉంది. ఈ నెల 15వ తేదీన ఆన్‌లైన్‌లో ఆయన కార్డును గుర్తు తెలియని వ్యక్తులు హ్యాక్ చేసి 828 డాలర్ల విలువైన వస్తువుల్ని కొనుగోలు చేశారు. ఈ విషయంపై ఆయన చరవాణికి సంక్షిప్త సందేశం రావడంతో బాధితుడు పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశాడు. నిందితుడు కాజేసిన డాలర్ల విలువ సుమారు రూ.50 వేల వరకు ఉండొచ్చని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. సీఐ రాంబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పదో తరగతి విద్యార్థుల అదృశ్యం



రాజు



భవానీశంకర్

గాజువాక : పదో తరగతి విద్యార్థులు ఇద్దరు అదృశ్యమైన ఘటనపై గాజువాక పోలీసులకు ఫిర్యాదు అందింది. వారి వివరాల మేరకు... పాతగాజువాక డ్రైవర్స్‌కాలనీకి చెందిన వెంకటేశ్వరరావు కుమారుడు పి.రాజు(15), బీహెచ్‌పీవీ క్వార్టర్స్‌కు చెందిన కె.ప్రసాదరావు కుమారుడు భవానీశంకర్ (15) శ్రీనగర్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో పదో తరగతి చదువుతున్నారు. సోమవారం పాఠశాలకు వచ్చిన వీరిద్దరూ సాయంత్రం సైకిళ్లను పాఠశాల ఆవరణలో వదిలేసి స్కూలు బ్యాగులతో ఆటో ఎక్కి అనకాపల్లి వైపు వెళ్లిపోయారు. రాత్రి వరకు పిల్లలు ఇంటికి చేరకపోవడంతో పాఠశాలలో వాకబు చేసిన తల్లిదండ్రులు గాజువాక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అన్ని స్టేషన్లకు సమాచారం ఇచ్చామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ ఇమ్మానుయేలు రాజు తెలిపారు.

## ఒడ్డుకు చేరిన శౌర్య మృతదేహం

పెదగంట్యాడ : ఈనెల 19వ తేదీన యారాడ తీరంలో అలల ధాటికి కొట్టుకెళ్లిపోయిన శౌర్య (4) మృతదేహం మంగళవారం సాయంత్రం యారాడ తీరంలో ఒడ్డుకు కొట్టుకొచ్చింది. తీరంలో రాళ్లమధ్యలో చిక్కుకుని ఉన్న మృతదేహాన్ని న్యూపోర్టు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కేజీహెచ్‌కు తరలించినట్లు సీఐ సోమశేఖర్ తెలిపారు.

ఓ పని చేయటంలో నిర్లక్ష్యం వహిస్తే.. కాలం గడిచేకొద్దీ దానికి పెద్ద 'మూల్యమే' చెల్లించాల్సి ఉంటుంది. దీనికి ఉదాహరణ విశాఖ మ్యూజియంలోని జనరేటరే. పాడైనప్పుడే దీని పని పడితే వేలల్లో పోయేది.. పట్టించుకోకపోవడం వల్ల నేడు లక్షలు పోస్తేగాని పని జరిగేటట్లు లేదు. డబ్బే కాదు.. పర్యాటకుల ముందు పరువూ పోతోంది.




డబ్బే కాదు.. పరువూ పోతోంది

ఇదీ నిర్లక్ష్యం ఖరీదు

# వేలల్లో అయ్యేది.. లక్షల్లోకొచ్చింది..

న్యూస్‌టుడే, బీచ్‌రోడ్ (ఏయూ ప్రాంగణం)

'విశాఖలోని రామకృష్ణ బీచ్ సాగర తీరాన్ని ప్రపంచ పర్యాటక కేంద్రం చేయాలి. బీచ్‌రోడ్‌లో టీయూ 142 యుద్ధ విమాన మ్యూజియం పనులు తొందరగా ముగించాలి. సాగరం ఒడ్డున కొలువదీరిన జలాంతర్గామి, యుద్ధ విమాన మ్యూజియంలతో విశాఖ మ్యూజియంను అనుసంధానించి ప్రపంచ ప్రఖ్యాత పర్యాటక కేంద్రం చేయాలి.' ఇది అధికార యంత్రాంగం ఆలోచన. కానీ ఓ నిర్లక్ష్యం మొత్తం ప్రణాళికనే వెక్కిరించేలా ఉంది. 'చిన్న పని చేయలేని వారు అంత పెద్ద ప్రణాళికను సక్రమంగా అమలు చేస్తారా?' అన్న విమర్శలు వస్తున్నాయి. ఇందుకు నిదర్శనం ప్రఖ్యాత ప్రదర్శన క్షేత్రమైన విశాఖ మ్యూజియం. ఈ మ్యూజియంలోని జనరేటర్ పాడై సుమారు రెండేళ్లవుతున్నా నేటికీ దానికి మరమ్మతులు చేయకపోవడమే ఇందుకు తార్కాణం.

### చరిత్రాత్మకమైనది..

బీచ్‌రోడ్‌లోని విశాఖ మ్యూజియం ఎంతో చరిత్రాత్మకమైంది. ఇక్కడ మూడు విభాగాలను సందర్శకులు వీక్షించే అవకాశం ఉంది. ఇందులో ఒకటి నావికా, రెండోది పురావస్తు, మూడోది చరిత్ర, సాంస్కృతిక పరమైన మ్యూజియం. ఈ మూడింటి కలయికే విశాఖ మ్యూజియం. నావికా సంబంధమైన మ్యూజియం నిర్వహించే భవనం డచ్ దేశీయులు నిర్మించిన పురాతనమైన భవనంలో నిర్వహిస్తున్నారు. ఇలా చాలా చరిత్ర కలిగిన మ్యూజియం. దీనికి శుక్రవారం సెలవు. మిగిలిన రోజులు తెరుస్తారు. సోమవారం నుంచి గురువారం వరకు ఉదయం 11 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు సందర్శించవచ్చు. శని, ఆదివారాల్లో మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సందర్శించే అవకాశం ఉంది. పెద్దలు రూ.10, 5 నుంచి 12 ఏళ్ల లోపు చిన్నారులు రూ.5 చొప్పున చెల్లించాలి. దీనిని జీవీఎంసీ నిర్వహిస్తోంది.




దాదాపు రెండేళ్ల కిందట మరమ్మతులకు గురైన 125 కేవీఏ జనరేటర్

### రూ. 20 వేల సమస్య నేడు లక్షలకు....

మ్యూజియంలో 2010 ప్రాంతంలో 125 కేవీఏ జనరేటర్‌ను ఏర్పాటు చేశారు. ఇది రెండేళ్ల కిందట మరమ్మతులకు గురైంది. ఆ సమయంలో సుమారు రూ. 20 వేల వ్యయంతో మరమ్మతులు పూర్తయ్యేవి. మరమ్మతులు చేసేందుకు జీవీఎంసీ అంచనాలు వేసినా పనులు చేపట్టలేదు. అధికారులు తరచూ జనరేటర్‌ను బాగు చేసేందుకు అంచనాలు వేయడం అవి పెరుగుతూ రావడం తప్ప పని జరగలేదు. తాజాగా జీవీఎంసి వేసిన అంచనాల ప్రకారం జనరేటర్ మరమ్మతులకు సుమారు రూ. 2 లక్షలు అవసరమైనట్లు తెలిసింది. ప్రతిపాదనలు ఉన్నా పనులు మాత్రం రెండేళ్ల నుంచి జరగలేదు. కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ జీవీఎంసి కమిషనర్‌గా చేసినప్పట్నుంచి ఈ సమస్య ఉంది. విద్యుత్తు విభాగం కాకపోతే సివిల్ విభాగమైనా ఈ బాధ్యతలు చేపట్టాలని అప్పట్లో కలెక్టర్ ఆదేశించినట్లు విశ్వసనీయ సమాచారం. అయినా చలనం లేదు. ప్రధానంగా బయటి ప్రాంతాల వారు, విదేశీయులు సందర్శనకు వచ్చిన సమయంలో కరెంటు పోతే విశాఖ పరువు పోతుందన్న బాధ కూడా ఇక్కడ వ్యక్తమవుతోంది.

### చీకట్లోనే..

విశాఖ నగరం పేరుకు ఆకర్షణీయమైనదే అయినా విద్యుత్తు సమస్య అధికం. తరచూ ఏదో ఒక ప్రాంతంలో మరమ్మతులు, లైన్ల నిర్మాణం తదితరాల కోసం కోతలు విధిస్తుంటారు. సాగర తీరంలో మరీ అధికం. విశాఖ మ్యూజియం ప్రాంతంలోనూ తరచూ కోతలుంటాయి. ఈ సమయంలో మ్యూజియం చీకటిమయమవుతోంది. మ్యూజియం లోపల విలువైన, అతి పురాతన వస్తువులు, సామగ్రి ఉండడం వల్ల భద్రత కోసం కిటికీలు మూసే ఉంచాలి. సందర్శకులు వీక్షించే సమయంలో విద్యుత్తు సమస్య తలెత్తి కోత విధిస్తే కటిక చీకటే. తీరా టికెట్టు తీసుకున్నాక లోపలికెళితే కరెంటు లేక సందర్శకులు సిబ్బందితో గొడవ పడిన సందర్భాలూ ఉన్నాయి. విచిత్రమేమంటే కరెంటు పోయిన సందర్భాల్లో ప్రత్యామ్నాయ దీపాలు ఏర్పాటు చేయలేదు.



విశాఖ హెరిటేజ్ మ్యూజియం సందర్శనకు వచ్చిన విద్యార్థులు

### రెండేళ్లలో 10 నుంచి 15 పర్యాయాలు..

జనరేటర్ దెబ్బతిన్న నాటి నుంచి మరమ్మతులు చేయాలని కోరుతూ గడచిన ఈ రెండేళ్లలో సుమారు 10 నుంచి 15 పర్యాయాలు వినతిపత్రం అందించాను. జనరేటర్ లేకపోవడం సందర్శకులకు ఇబ్బందిగానే ఉంది. మరోమారు ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తా.

- ఎం.ఎన్.ఎ.పాత్రుడు, విశాఖ మ్యూజియం క్యూరేటర్



మ్యూజియంలో పురాతన విగ్రహాల వివరాలు నమోదు చేసుకుంటున్న విద్యార్థులు

# జీఎస్టీ విధానంపై శిక్షణ

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: వివిధ సెక్టార్లకు సంబంధించిన అధికారులు జీఎస్టీని ఎలా అమలు చేయాలనే విషయంపై వుడా భవనంలోని గల వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలో మంగళవారం వాణిజ్య పన్నుల శాఖ అధికారులతో అడ్వాన్స్‌డ్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. జాయింట్ కమిషనర్ కె.నాగేంద్ర ఇతర ప్రాంతాల నుంచి రవాణా అవుతున్న వస్తువులపై జి.ఎస్.టి విధింపు విధానం.. ఎంత శాతం వేయాల్సి ఉందనేది వివరించారు. మల్టీనేషనల్ కంపెనీల్లో జాబ్ వర్కర్స్ ఎక్కువగా ఉంటారని.. వీరు జి.ఎస్.టి.కి అర్హులు కారన్నారు. కార్యక్రమంలో వాణిజ్య పన్నుల శాఖ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ నాగేంద్ర, అధికారులు

# వేతన సవరణ చేయాలి

## నల్లరిబ్బన్లు ధరించి నిరసన

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకుల ఏడో వేతన సవరణ అమలు చేయాలని ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం జిల్లా కార్యదర్శి డాక్టర్ పోలా ఉమామహేశ్వర రావు డిమాండ్ చేశారు. మంగళవారం కృష్ణ డిగ్రీ కళాశాల ఆవరణలో అధ్యాపకులు నల్లరిబ్బన్లు ధరించి నిరసన చేపట్టారు. ఆల్‌ఇండియా ఫెడరేషన్ ఆఫ్ విశ్వవిద్యాలయం, కళాశాలల అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో అన్ని కళాశాలల్లో నిరసన చేపడుతున్నట్లు తెలిపారు. విద్యను వాణిజ్యం చేయవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు రామచంద్రరెడ్డి, కళాశాల అధ్యాపకులు డాక్టర్ సి. హెచ్.విష్ణుమూర్తి, డాక్టర్ వి.చిట్టిబ్బాయి, డాక్టర్ ఆర్.రామారావు, డాక్టర్ వి.నారాయణరావు, డాక్టర్ ప్రతాప్, శ్రావణ్‌కుమార్, రత్న భారతి తదితరులు పాల్గొన్నారు.



నిరసన చేపట్టిన కళాశాల అధ్యాపకులు

# పెందుర్తి

## సామాజిక కార్యక్రమాల్లో భాగమవ్వాలి..

**సబ్బవరం, న్యూస్‌టుడే:** విద్యార్థులు విద్యతోపాటు సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సబ్బవరం మండలం గాలిభీమవరం ఆర్యభట్ట పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ పి.అశోక్‌రాజు అన్నారు. కేంద్రప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడలశాఖ, నెహ్రూ యువ జన కేంద్రం ఆధ్వర్యంలో శ్రీసత్యసాయి గ్రామ కళ్యాణ యువజన సేవా సంఘం మంగళవారం కార్యక్రమం నిర్వహించింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న అశోక్‌రాజు మాట్లాడుతూ విద్యార్థులు ఒక పక్క చదువుకుంటూ మరో పక్క ఉద్యోగ అన్వేషణలో ఉండాలన్నారు. లేదా స్వయం ఉపాధికి బాటలు వేసుకుని తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో వి.అప్పారావు, పి.సురేష్, ప్రదీప్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మట్టి విగ్రహాల పంపిణీ

**నరవ (వేపగుంట), న్యూస్‌టుడే :** ఈనెల 25న వినాయకచవితిని పురస్కరించుకుని బుధవారం ఉదయం నరవలో మట్టివిగ్రహాల పంపిణీ చేస్తున్నట్లు బెహరా పాలిటెక్నికల్ కళాశాల యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. ఉదయం 9 గంటలకు బెహరా విద్యాసంస్థల డైరక్టరు విజయచైతన్య కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడానికి మట్టి బొమ్మలు భక్తులకు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## పగటి వెలుగులు.. ఎవరి కోసం



పరవాడ సంత బయలు నుంచి కళాశాల కూడలికి వెళ్లే మార్గంలో ఆర్‌ఈసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోడియం విద్యుత్తు దీపాల నిర్వహణ అధ్వానంగా తయారైంది. వీటిలో కొన్ని దీపాలు మరమ్మతులకు గురై మూలకు చేరగా, మిగిలిన దీపాలు గత వారం రోజులుగా పగలు కూడా వెలుగులను విరబూస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే నిరంతరం వెలుగుతూ విద్యుత్తు వృథా అవుతోందని స్థానికులు చెబుతున్నారు. విద్యుత్తు పొదుపు చేయండి అంటూ పదేపదే చెప్పే ఆర్‌ఈసీఎస్ అధికారులకు వృథా వెలుగులు కనిపించడం లేదా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా పగటి వెలుగులకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

**- పరవాడ, న్యూస్‌టుడే**

## యోగా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

**పెందుర్తి, న్యూస్‌టుడే:** చింతలగ్రహారం ప్రాంతానికి చెందిన పలువురు విద్యార్థులు జిల్లా స్థాయి యోగా పోటీల్లో ప్రతిభ కనబరిచారని యోగా కేంద్రం గురువు దాడి సురేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల సీతమ్మధారలోని కృష్ణ మందిరంలో జిల్లా స్థాయి యోగా పోటీలు జరిగాయన్నారు. వీటిలో 14, 7 సంవత్సరాల వయసు విభాగాల్లో తొలి మూడు స్థానాల్లో గ్రామానికి చెందిన విద్యార్థులు పులరమశెట్టి షణ్ముక ప్రసాద్, తనకాల వంశి, బొడ్డేటి జగన్ బహుమతులు గెలుపొందారన్నారు. వీరు సెప్టెంబర్ 9, 10, 11 తేదీల్లో తిరుపతిలో జరిగే రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు అర్హత సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు.



ప్రతిభ చూపిన విద్యార్థులు

## రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో..

**నరవ (వేపగుంట), న్యూస్‌టుడే :** నరవ జామియా ఇస్లామియా అస్రఫుల్ ఉలూమ్ ఆంగ్లమాధ్యమం పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు మంగళవారం పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ప్రిన్సిపల్ అతావూర్ రహమాన్ మాట్లాడుతూ ఇటీవల నగరంలో జరిగిన ఈ పోటీల్లో ఉమర్ ఫరూక్ బంగారం, ఫాజిల్, నౌషాద్, రిహాన్, హర్షవర్ధన్, అబ్దుల్‌రహమాన్ రజత పతకాలు, ఉదయ్‌షా, సోమశేఖర్, పుష్పతేజ, నిహిత్ కాంస్య పతకాలను సాధించారని పేర్కొన్నారు.



విజేతలతో ప్రిన్సిపల్ అతావూర్ రహమాన్.

✦ వారం రోజుల కిందట సబ్బవరం మండలం వంగలి గ్రామంలో ఇంటింటా జ్వరాలు ప్రబలాయి. ప్రజలు ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి. చివరికి అధికారులు స్పందించి ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. పారిశుద్ధ్యం సరిగా లేకపోవడమే వంగలిలో జ్వరాలు ప్రబలడానికి కారణమని అధికారులు తేల్చారు..

✦ ప్రస్తుతం సబ్బవరంలో జ్వరాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఆగస్టు నెలలో ఇప్పటి వరకు సబ్బవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జ్వరానికి సంబధించి 215 కేసులు నమోదయ్యాయి. ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందే వారిని చూస్తే ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ 215 కేసుల్లో 43 కేసులు సబ్బవరానికి చెందినవే ఉన్నాయి. ఇంత పెద్ద సంఖ్యలో జ్వరాలు ప్రబలడానికి గ్రామంలో పారిశుద్ధ్యం దిగజారడమే కారణమని ప్రజలు, వైద్య శాఖ అధికారులు భావిస్తున్నారు.



సబ్బవరం పీఏసీఎస్ నుంచి గెడ్డంవారి వీధికి వెళ్లే మార్గంలో మురుగు

# గుణపాఠం నేర్వకపోవడమే శాపం

- ✦ సబ్బవరంలో పెరుగుతున్న జ్వరాలు
- ✦ పారిశుద్ధ్య లోపమే కారణం
- ✦ వంగలిని చూసైనా మారని అధికారులు

సబ్బవరం, న్యూస్‌టుడే

సబ్బవరం మండంలో డెంగీ కేసులు నమోదవుతున్నా తమకు సంబంధం లేదని, కేజీ ఆసుపత్రి నుంచి నివేదిక వస్తేనే డెంగీ కేసులుగా పరిగణిస్తామని సబ్బవరం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు చెబుతున్నారు. తమ పరిధిలో జె.నిఖిల అనే బాలికకు డెంగీ సోకిందని కేజీ ఆసుపత్రి నుంచి నివేదిక రావడంతో సబ్బవరం పరిసర ప్రాంతాల్లో దోమల నివారణ మందులు పిచికారీ చేయించామని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు కిషోర్ కుమార్ తెలిపారు. మండంలో ఇరువాడ, పెదనాయుడుపాలెం, వంగలి, సబ్బవరంలలో జ్వరాలతో బాధపడుతున్నవారి సంఖ్య పెరుగుతూనే ఉంది. వంగలి జ్వరాల పంజా విసిరిన తర్వాతైనా సబ్బవరం అధికారులు గుణపాఠం నేర్వకపోవడం గమనార్హం.

### కుప్పలుగా పేరుకుపోతున్న చెత్త

సబ్బవరం వాణిజ్య ప్రాంతంగా అభివృద్ధి చెందుతోంది. ఇక్కడి వాణిజ్య సముదాయాల నుంచి పెద్దఎత్తున చెత్త ఉత్పత్తి అవుతోంది. ఆదివారం, గురువారం సంతలు, ఆపై డైలీ మార్కెట్ ఉండటంతో వాటి నుంచి అదనంగా చెత్త ఉత్పత్తి అవుతోంది. మరో వైపు గ్రామం విస్తరిస్తూ ఉండటంతో మురుగు కాలువలు, రోడ్లు పెరుగుతున్నాయి. ఈ పెరుగుదలకు సరిపడినంతగా పారిశుధ్య కార్మికుల సంఖ్య లేదు. ఈ కారణంగా వీధుల్లో చెత్త పేరుకుపోతోంది. కాలువలు శుభ్రతకు నోచుకోకపోవడంతో పూడిక పేరుకుపోయి మురుగు పారుదల కావడం లేదు. స్వచ్ఛభారత్‌ను పక్కాగా అమలు చేయాలని ఇటీవల జిల్లా కలెక్టర్ నుంచి ఆదేశాలు రావడంతో ప్రధాన రహదారుల మీద పంచాయతీ అధికారులు దృష్టిపెట్టారు. ప్రతిరోజు ప్రధాన రహదారిపై ఉన్న చెత్తను మాత్రమే పారిశుధ్య సిబ్బంది తొలగిస్తున్నారు. వీధి రహదార్లు, కాలువలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. ఫలితంగా దోమలు వృద్ధి చెంది స్థానికులు జ్వరాల బారిన పడుతున్నారు.



చింతల్‌నగర్‌లో పేరుకుపోయిన చెత్త

- ✦ సబ్బవరం జనాభా: 16,821 (2011లెక్కల ప్రకారం)
- ✦ పెరిగిన జనాభాతో అంచనా: 20వేలకు పైగా
- ✦ శివారు గ్రామాల సంఖ్య: 7
- ✦ పెరిగిన కాలనీలు: 10వరకు
- ✦ గుర్తించిన కాల్వలు: 125 (వీటిలో పక్కా కాల్వలు 60, మట్టికాల్వలు 65)
- ✦ పారిశుద్ధ్య సిబ్బంది: డ్రైవర్ సహా 16 మంది

**కాల్వలు అధ్వానంగా ఉన్న ప్రాంతాలు**

- ✦ గోపాల్‌నగర్
- ✦ సాయినగర్‌కాలనీ
- ✦ దుర్గానగర్ కాలనీ
- ✦ చింతల్‌నగర్ కాలనీ
- ✦ పాత సబ్బవరం

### సర్వేకే పరిమితమైన భూగర్భ డ్రైనేజీ

5వేల జనాభా దాటిన ప్రతి గ్రామ పంచాయతీలో భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేయాలని ఇటీవల ప్రభుత్వం చేసిన ప్రతిపాదన అటకెక్కింది. భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేయాలంటే సుమారు 3.5కోట్లు అవసరం ఉంటుందని అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. దీంతో ఈ ప్రతిపాదన అటకెక్కింది.

### దోమలు దాడి చేస్తున్నాయి..



కాలువల్లో మురుగు పేరుకుపోవడం వల్ల దోమలు వృద్ధి చెందుతున్నాయి. రాత్రి వేళల్లో ప్రజలపై దోమలు దాడి చేయడంతో జ్వరాలు ప్రబలుతున్నాయి. సబ్బవరం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద కాలువలో మురుగు పేరుకుపోతోంది. వారానికి ఒకసారి కూడా సరిగా తొలగించడం లేదు. ఇక్కడ నిత్యం కాల్వలో పూడిక తీసే ఏర్పాటు చేయాలి.

–ఎం.గౌరేశ్వరరావు, సబ్బవరం

### త్వరలో పారిశుద్ధ్యం మెరుగుదల



పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య తగినంతగా లేకపోవడం సమస్యగా మారింది. ఊరు రోజురోజుకు విస్తరిస్తోంది. ప్రస్తుతం 16 మంది పారిశుద్ధ్య సిబ్బంది ఉన్నారు. ఇద్దరు మినహా మిగిలిన వారు పొరుగు సేవల సిబ్బంది. వారికి నెలకు ఒక్కొక్కరికి రూ. 5వేల నుంచి రూ. 6 వేల వరకు జీతం చెల్లిస్తున్నాం. వీరు గ్రామంలో ఎక్కడైనా పెళ్లిళ్లు, పండగలు జరిగితే విధులకు రావడం లేదు. వారిని మాన్పిద్దామంటే పారిశుద్ధ్య పని చేయడానికి ఎవరూ ముందుకు రావడంలేదు. అయినా ప్రభుత్వ ఆదేశాల మేరకు సబ్బవరంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం ఏర్పాటు చేస్తున్నాం. త్వరలోనే నిర్మాణం పూర్తి అవుతుంది. ప్రతి సిబ్బందికి ట్రైసైకిల్ ఇచ్చి ఎప్పటి చెత్త అప్పుడు తరలించే ఏర్పాటు చేయిస్తాం.

– డి.రఘునాథబాబు, ఈవో, సబ్బవరం

### లోపలి వీధులను వదిలేశారు..



ప్రధాన వీధుల్లో చెత్తను ప్రతిరోజు తొలగిస్తున్నారు. లోపల వీధుల వంక పారిశుద్ధ్య సిబ్బంది చూడటంలేదు. దీంతో మురుగు, చెత్త పేరుకుపోయి దోమలు విజృంభిస్తున్నాయి. లోపల వీధులకు కనీసం వారానికి రెండు సార్లు అయినా పారిశుద్ధ్య సిబ్బందిని పంపి ఫినాయిల్, బ్లీచింగ్ చల్లించాలి.

–ఎన్ శంకర్, సబ్బవరం

## స్వాగత వేడుకలతో విద్యార్థుల్లో ఐక్యతా రాగం

**వేపగుంట, న్యూస్‌టుడే :** పాఠశాలలు, కళాశాలల్లో స్వాగత వేడుకలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో ఐక్యత ఏర్పడుతుందని ఎస్‌వీఎల్ఎన్ కళాశాల కరస్పాండెంట్ రాజేంద్ర అన్నారు. కళాశాలలో జూనియర్ ఇంటర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులకు మంగళవారం స్వాగత వేడుకలను నిర్వహించారు. రాజేంద్ర మాట్లాడుతూ సీనియర్లు, జూనియర్లకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం పలు పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాళ్లు సీవీవీ ప్రసాదరావు, సి.హెచ్.రాజు, శిరీష తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

## వినాయక వేదికలకు అనుమతి తప్పని సరి

**సబ్బవరం, న్యూస్‌టుడే:** వినాయక చవితి ఉత్సవాలకు ఏర్పాటు చేసే వేదికలు, మైక్‌లకు డీఎస్పీ అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని సబ్బవరం ఎస్సై మల్లేశ్వర రావు తెలిపారు. నిర్వాహకులు అశ్లీల నృత్యాలు ప్రోత్సహించటం, ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడటం, ప్రజల హక్కులకు భంగం కలిగేలా ప్రవర్తించడం చేస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో ఎవరైనా ఊరు వెళ్లేటప్పుడు పోలీసులకు చెబితే వారి ఇళ్ల వద్ద నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. దీనికోసం ప్రభుత్వం ప్రత్యేక యాప్ రూపొందించిందన్నారు. ఈ యాప్ ఎవరైనా డౌన్‌లోడ్ చేసుకోవచ్చుని పేర్కొన్నారు.

# పెందుర్తి

## అంధకారంలో సింహపురికాలనీ




### నెల రోజులుగా వెలగని దీపాలు

న్యూస్‌టుడే, వేపగుంట, పరవాడ

★ 72వ వార్డు సింహపురికాలనీలో 20బి/1 స్తంభం నుంచి వీధి దీపాలన్నీ గత నెల రోజులుగా వెలగడంలేదు. కాలనీఅంతా అంధకారం నెలకొంది. రాత్రిళ్లు కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు. **– రాజ్యలక్ష్మి, సింహపురికాలనీ**

**సమాధానం:** మీ కాలనీలో వీధి దీపాలు ఒక్కసారిగా కాలిపోయాయి. దీనిపై ఫిర్యాదు నమోదు చేశాం. వీధి దీపాల సామగ్రి కొరతగా ఉంది. రెండురోజుల్లో వచ్చే అవకాశం ఉంది. వచ్చిన వెంటనే మరమ్మతులు చేయించి వెలిగించేందుకు చర్యలు తీసుకుంటాం.

### పేరుకుపోతున్న చెత్త



★ భరత్‌నగర్ రహదారిలో రోజుల తరబడి చెత్తను తొలగించడం లేదు. ఎన్ని మార్లు ఫిర్యాదు చేస్తున్నా మళ్లీ అదే సమస్య పునరావృతమవుతోంది. నిత్యం శుభ్రతకు నోచుకునేలా చర్యలు తీసుకోవాలి.

**– కోటేశ్వరరావు, భరత్‌నగర్‌రోడ్**

**సమాధానం:** మీ ప్రాంతానికి చెందిన పారిశుద్ధ్య సిబ్బందితో మాట్లాడి వెంటనే చెత్తను తొలగించేలా చర్యలు తీసుకుంటాం.

– కె.వి.జ్యోతి, ప్రజారోగ్యవిభాగం అధికారిణి, జోన్–6.

**మీ ప్రాంతంలోని పారిశుద్ధ్యం, రహదారి, వీధి దీపాలు, మురుగు, తదితర సమస్యలపై చిత్రాలను పంపాల్సిన వాట్సాప్ నెంబర్లు**

| | |
|---|---|
| పెందుర్తి, వేపగుంట | 90598 98721 |
| సబ్బవరం | 80085 74807 |
| పరవాడ | 99890 07614 |

### సామాజిక భవనం శిథిలం



★ పరవాడ బీసీకాలనీలోని సామాజిక భవనం శిథిలావస్థకు చేరుకుంది. స్లాబ్ నుంచి పెచ్చులూడిపడుతున్నాయి. సమావేశాల నిర్వహణతో పాటు ఉత్సవాల సమయాల్లో ఇబ్బందులు తప్పడం లేదు.

**– శ్రీను, బీసీకాలనీ**

సమాధానం: మండల పరిషత్తు అధికారులతో మాట్లాడి శిథిల భవనం స్థానంలో కొత్త భవనం నిర్మించడానికి చర్యలు తీసుకుంటాం.

**– చుక్క రామునాయుడు, సర్పంచి, పరవాడ**

### పనులు పూర్తయినా..తలుపులు లేవు..

★ పరవాడ మండలం ధర్మారాయుడుపేటలో నూతనంగా నిర్మించిన యువ భవనం పనులు పూర్తయినా తలుపులు బిగించలేదు. లోపలకి శునకాలు ప్రవేశించి పాడుచేస్తున్నాయి.

**– రమణ, రావాడ**

**సమాధానం:** ఇటీవల యువత భవనం పనులు పూర్తయ్యాయి. త్వరలోనే తలుపులు ఏర్పాటు చేయించి భవనాన్ని ప్రారంభిస్తాం.

**– వియ్యపు లక్ష్మి, సర్పంచి, రావాడ**







### పెందుర్తి సినిమాలు

లక్ష్మీకాంత్ స్క్రీన్ 1: **జయ జానకి నాయక**

స్క్రీన్ 2: **ఆనందోబ్రహ్మ**

### గోపాలపట్నం సినిమాలు

నరసింహ(3డి): **జయ జానకి నాయక,** శ్రీనరసింహ: **ప్రతిక్షణం** సుకన్య: **రాజు నేనే మంత్రి** సౌజన్య: **ఫిదా,** శంకర: **లై,** సత్యం: **ఆనందోబ్రహ్మ ,** మౌర్య: **జయ జానకి నాయక**

### గాజువాక సినిమాలు

కన్య: **ఆనందోబ్రహ్మ, శ్రీకన్య:** ఫిదా, **శ్రీకన్య హెవెన్:** దర్శకుడు, లక్ష్మీకాంత్: **నేనేరాజు నేనే మంత్రి,** లక్ష్మి: **నేనే రాజు నేనే మంత్రి,** విశేష్ : **వాసుకి,** మినీ మోహినీ: **ప్రతిక్షణం,** మోహినీ (35ఎంఎం): **లై,** మోహినీ (70ఎంఎం) : **జయ జానకి నాయక**





## ఘనంగా నర్శింగబిల్లమ్మ అమ్మవారి పండుగ





ఘటాల ఊరేగింపు, పూజలందుకున్న నర్శింగబిల్లమ్మ అమ్మవారు.

**వేపగుంట, న్యూస్‌టుడే :** నాయుడుతోట పరిసర ఏడు గ్రామాల ప్రజల ఆరాధ్య దైవం నర్శింగబిల్లమ్మ అమ్మవారి పండగ మంగళవారం ఘనంగా జరిగింది. తెల్లవారుజాము నుంచే వేపగుంట, నాయుడుతోట, ఆర్.ఆర్. వెంకటాపురం, వెంకటాపురం, పద్మనాభనగర్, ప్రహ్లాదపురం, అప్పన్నపాలెం పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని పసుపు, కుంకుమ చెల్లించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి అభిషేకం, కుంకుమపూజ, హోమాలు చేశారు. సాయంత్రం వేపగుంట రామాలయం నుంచి అమ్మవారి నూతన ప్రతిమలను ఊరేగింపుగా నాయుడుతోట నర్శింగబిల్లమ్మ అమ్మవారి ఆలయం వరకు తీసుకెళ్లారు. గ్రామపెద్దలు గంట్ల పెంటారావు, ముత్యానాయుడు, రాపర్తి కన్నాలతోపాటు తెదేపా నాయకులు అడ్డాల రామరాజు, గంట్లదేముడు, శెట్టి అప్పారావు, తేలసారి కనకరాజు, కర్రిరాజు, కొల్లూరు నానాజీ తదితరులు ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పులివేషాలు, తీన్‌మార్ డప్పులు, బాణసంచా కాల్పులు ఆకట్టుకున్నాయి. అమ్మవారిని పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి బండారు అప్పలనాయుడు దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా తెదేపా నగర కార్యదర్శి బాలసుబ్రమణ్యం గోపాలపట్నం నుంచి ఘటాలతో ఊరేగింపుగా వచ్చి పూజలు చేశారు. సొంత నిధులతో ఆలయప్రాంగణంలో మూడు వేల మందికి అన్నప్రసాద వితరణ చేశారు.

## ద్విచక్ర వాహనాలకు రెండు తాళాలు వినియోగించండి



పెందుర్తి కూడలిలో ద్విచక్ర వాహనాలకు స్టిక్కర్లు అతికిస్తున్న సీఐ మురళి, సిబ్బంది

**పెందుర్తి, న్యూస్‌టుడే:** ద్విచక్ర వాహనాలు చోరీలకు గురవుతున్న నేపథ్యంలో ప్రతి ద్విచక్ర వాహనదారుడు రెండు తాళాలను వినియోగించాలని పెందుర్తి సీఐ జె.మురళి తెలిపారు. ద్విచక్ర వాహనదారుల్లో అవగాహన కల్పించేందుకు మంగళవారం సాయంత్రం పెందుర్తి, వేపగుంట కూడళ్లలో వాహనాలకు స్టిక్కర్లు అతికించారు. సీఐ మురళి మాట్లాడుతూ ఇటీవల ద్విచక్ర వాహనాలు అధికంగా చోరీకి గురవుతున్నాయన్నారు. వాహనాలకు ఉన్న తాళాలు సక్రమంగా పనిచేయకపోవడం దీనికి కారణంగా గుర్తించామన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ద్విచక్ర వాహనదారుడు తమ వాహనానికి అదనంగా మరో తాళం వేసుకోవాలని సూచించారు. ఎస్ఐలు అప్పలరాజు, స్వామినాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.













## కంటి వ్యాధుల పట్ల నిర్లక్ష్యం కూడదు

**చీమలాపల్లి (వేపగుంట), న్యూస్‌టుడే:** కంటి వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేయకూడదని భాజపా నగర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బొడ్డేపల్లి కృష్ణవేణి అన్నారు. చీమలాపల్లిలో భాజపా, స్థానిక గాయత్రి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటివైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని కృష్ణవేణి ప్రారంభించారు. చీమలాపల్లి, పొర్లుపాలెం, లక్ష్మీపురం, వరలక్ష్మీనగర్, చింతలగ్రహారం ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు. కంటిచూపులో లోపాలున్న వారిని ఆసుపత్రికి తరలించి శస్త్ర చికిత్సలు చేయిస్తామని కృష్ణవేణి తెలిపారు. భాజపా వార్డు అధ్యక్షుడు ఎస్.రాజశేఖరబాబు, ఉపాధ్యక్షులు బి.శ్రీనివాసరావు, ఆకుల కిశోర్, ప్రదీప్, పెందుర్తి కన్వీనరు కోన మంగయ్యనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నేత్ర పరీక్షలు

**వేపగుంట, న్యూస్‌టుడే :** డాక్టర్ వై.వి.ఎస్.మూర్తి ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పేదల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని ట్రస్టు ప్రతినిధి సి.ఎస్.ప్రసాద్ అన్నారు. ట్రస్టు, శ్రీసాయిమాధవనగర్‌లోని శంకర్‌ఫౌండేషన్ కంటిఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కంటిపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు అందించారు. మొత్తం 805 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 72 మందికి ప్రసాద్ చేతుల మీదుగా కంటిఅద్దాలు అందజేశారు. ఆసుపత్రి సీఈవో ఆనంద్‌సూదన్ తదితరులు పాల్గొన్నారు.

# CLASSIFIEDS

## REAL ESTATE

### PLOT FOR SALE

**Subhagruha Infra:** Spot Reg. Near Bhogapuram Airport & BeachRoad. 100 Acres Near Kothavalasa Road. Cont: 8099455556.

## TO-LET

### COMMERCIAL

**1200 Sft.,** Furnished (I Flr.) for Office / Comm. use with False Ceiling, Glass Partitions on Sankaramatam Rd. ✆ 8309912419.

## JOBS

**Urgent** Requirement Freelance Recruiter/ PRO, Councillor (M/F) Freshers/ Exp. Sal: Negotiable Ph: 0891-6663311, 90022 95995.

## AUTOMOTIVE

### VEHICLES FOR SALE

**కార్లు అమ్మకం** (1) రెనాల్ట్ క్విడ్ పెట్రోల్‌వైట్ 2017 మోడల్ (2) మారుతీ ఆల్టో 800 పెట్రోల్ సిల్కీ సిల్వర్ 2014 సంప్ర: ✆ 7337370011, 9951520510.

**కార్లు అమ్మకం:** (1) మారుతి వేగనార్ (2) ఫోర్స్- తుఫాన్ (3) మారుతీ ఆల్టో 800 (4) ఫోర్డ్‌ఫిగో (5) ఇండికావిస్టా (6) టొయోటా ఇతియోస్ అమ్మకం. సంప్రII ✆ 92466 11933, 84669 91133.

## BUSINESS SERVICES

**LED Lights** Repairs @ Our workshop all Def. Lities & 1 Yr. Warranty. (All LED St. Lites Flood Lites & Panellites). ✆ 98489 91902.

### BUSINESS OFFER

**తక్కువ పెట్టుబడితో** ఇంట్లో ఉండి ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే మెషిన్స్ కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారయ్యేవి కొంటాం, అగ్రిమెంట్. నవదీప్ ఎంటర్‌ప్రైజెస్. ✆ 84668 78284.

**శ్రీ గాయిత్రి** కుటీర పరిశ్రమ. ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హేండ్‌మేడ్ హైడ్రాలిక్ మెషిన్స్ అగ్రిమెంట్‌పై కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి కొంటాం. సాయికృష్ణా థియేటర్ వద్ద, రాజమండ్రి. 98498 22423. (నో ఛార్జెస్)

### WEBSITES

**Website Designing** @ 5K Website+ Webapp @ 12K Website, Logo, Flex Banner, VC, ID Card, Designing @ 7K. Contact: 70939 55027.

## BUILDING & CONSTRUCTION

### BOREWELLS

**TWWS We** undertake 4 1/2, 6 1/2 Collapsed Bores & Redepthour Speciality High Pressure Rig. Dealers in Sub. Mersible Motors ✆ 9494012215, 8978753762.

## EDUCATION

### VOCATIONAL TRAINING COURSES

**ESSEL Offering** Following Courses At Low Fee. Govt Of India Certification. Fire & Safety, Construction Safety, Quality Management, Oil & Gas Safety, PPT, Computer Courses, Vocational, Health Care, Designing: ESSEL: 8179399124

### TUITIONS

**Engineering & Polytechnic** Tuitions: BE, B.Tech, Dip, B.Sc, B.Com., MBA, BBM. Spoken Hindi, English, C, C++ Java, Autocad. ✆ 9347046459.

**"AIMS Home Tuitions"** LKG- XII (ICSE/ CBSE/ SSC) Inter (MPC/ BiPC/ MEC) M.Com, IIT- JEE/ NEET/ MBBS/ B.Tech (all BR) by IITians. ✆ 9247518007.

**IIT/ Bitsat/** Neet & Long Term exclusively only for Chemistry, Maths, physics at Home/ Institute A/C Classes ✆ 9989399329, 9441716866.

### HOME TUTIONS

**"ACHIEVERS" HOME** Tuitions (Exp 15 Yrs) 1st-10th, Inter, +1, +2, EAMCET, NEET, IIT, Engg., * Exp Fac* * Weekly Tests* (Spl. Care for "Average" Students) Ph : 9581919451.

## HEALTH CARE

**మందు మాన్పించబడును.** త్రాగేవ్యక్తికి తెలియకుండా (ఆల్కహాల్-డ్రగ్స్), సెక్స్ పవర్ పెంచుకొనుటకు, సెక్స్-మానసిక, జీవిత సమస్యలకు అద్భుత పరిష్కారం. Mindpower, జగదాంబ జంII, లేపాక్షిప్రక్కన. ✆ 8885555513.

### WEIGHT LOSS CENTERS

**వెయిట్‌లాస్‌లో** భాస్కరశర్మగారికే సాధ్యమవుతున్న రిజల్ట్స్. 3 నెలల్లో 30 Kgs తగ్గిన వారు కూడా ఉన్నారు. నీరసం లేకుండా ఫిట్‌నెస్ & మోడల్ షేప్‌తో. 3 డేస్ ఆఫర్ 50% డిస్కౌంట్. Ph: 9666684295.

**5 వారాలలో** డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తోడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. Ph: 9059320974

## HOME NEEDS

### PEST CONTROL

**Hari Pestcontrol:** White Ants, Cockroaches, Rats, Lizards, Spider for Old & New Buildgs, Aptmt Services ✆ 9000253382, 9010001239.

**Pest Masters** India (Bayer Network Partner & ISI Certified) Call: 9866544868 for Pest Control Services (Termite, Cockroach etc.).

**No Smell,** No Polution Genuine & Safe. Govt. Licenced Spl. in Termite & Cockroach Coastal Pest Control. Ph: 0891-6532121, 8121219307.

## MARRIAGE SERVICES

**SC, ST** వివాహ సంబంధాల కొరకు స్నేహ మ్యారేజ్‌బ్యూరోని సంప్రదించండి. రాజేంద్రనగర్; సీతమ్మపేట, వైజాగ్. ✆ 9246663046, 7660027665.

## PROFESSIONAL SERVICES

### ASTROLOGY

**పాండురంగ జ్యోతిష్యులు,** యమ్.తుకారాం శాస్త్రిగారు. స్త్రీ, పురుష గుప్తసమస్యలు, దాంపత్య, ఉద్యోగ, వివాహ ఎటువంటి సమస్యకైనా ఫోన్ ద్వారా పరిష్కారం ముంబై: 08828348324.

### NUMEROLOGY

**న్యూమరాలజీ ద్వారా** పేరులో అక్షరం మార్పు జాతక పరిశీలన వాస్తు రెమెడీస్‌తో మీ సమస్యలకు సులువైన పరిష్కారాలకై సాయి శ్రీనివాస్, ద్వారకానగర్. Ph: 8179166777.

## PEOPLE CARE

### OLD AGE HOME

**మదర్ గోల్డెన్** ఓల్డేజ్ హోమ్ వృద్ధులకు దీర్ఘకాల మంచాన ఉన్న వారికి భోజనం, వసతి 24 గం ఆయా, నర్సింగ్, డాక్టర్స్, అంబులెన్స్. మీ ఇంటి వద్దకే మా సేవలు. ✆ 9247245777, 8886534108.

**వృద్ధులకు మంచాన** ఉన్నవారికి ఆహ్లాదకరమైన వాతావరణంలో డాక్టర్ల పర్యవేక్షణలో సేవలు లభించును. మరియు మీ ఇంటి వద్దకే సేవలు. ✆ 9640428395.

**గోల్డేజ్ హెల్ప్‌లైన్** ఆర్మీ డాక్టర్లచే 1979 నుండి ఇండియాలో అతి పెద్ద రిటైర్మెంట్ హోమ్ చైన్, వృద్ధులకు హోం నర్సింగ్, హాస్పటల్ & ఆశ్రమ సేవలు, ద్వారకానగర్. ✆ 9248514644, 9290635086.

**రామకృష్ణ ఓల్డేజ్** హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులకు, మంచాన ఉన్నవారికి 24 గంII సేవలు చేయుటకు అనుభవంగల ఆయాలు/ అటెండర్లను మీ ఇంటికి పంపగలం. ✆ 9553731122 / 9640751122.

**శ్రీనివాస ఓల్డేజ్‌హోం** & హోంకేర్ సర్వీస్ వృద్ధులకు మంచాన ఉన్నవారికి 24 గంII సేవలు చేయుటకు అనుభవంగల ఆయాలు/ అటెండర్లను మీ ఇంటికి పంపగలం. ✆ 9603323355 / 9951803355.

**మదర్ & ఫాదర్** ఓల్డేజ్‌హోం & హోంనర్సింగ్ సర్వీసెస్ గురుద్వార జంక్షన్ వద్దవున్న మా ఓల్డేజ్‌హోంలో డాక్టర్ల పర్యవేక్షణలో వృద్ధులకు, బెడ్ పేషెంట్లకు ఆశ్రమసేవలు & మీ ఇంటివద్దకే నర్సింగ్ సేవలు. ✆ 7794948777.

**మన గాజువాకలో** గల సిటీఓల్డేజ్ హోంలో వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు మంచి వాతావరణంలో రుచికరమైన భోII 24 గంII, డాII నర్సింగ్, ఆయా సేవలు మా హోంనందు అందించబడును. 7,000 నుండి మొదలు. ✆ 9100817761/ 62

## REAL ESTATE

### FLAT FOR SALE

**1350 Sft** 3 BH E/W facing 1650 Sft 3 BHK South facing. Ready to occupy Flats at Yendada. Ph: 7893126804.

**New Car+** New Flat= 25 Lakhs in Home Loan Mela @ Kanithi Road Gajuwaka. 100% Bank Loan. ✆ 97034 00018.

**3 BHK** Flat for Sale 104 Area, Marripalem 1300 Sft. S/F, Car Parking, Lift, Generator. 9154693781 / 9154702777.

**2 BHK** U/C, Flats for Sale at Pendurti Police Station down- Rly. Station Rd., Sushrut Sadan Sriram Nagar layout Ph: 9246671972.

### HOUSE FOR SALE

**150 Sq.Yds.** G+1 Independent House North 20 Ft. Road Facing Nr. Sunitha Nursing Home at P&T Colony, Seethammadhara. Ph: 9848199584, 9492199584.

**రాజులతాళ్ళవలస హైవే** చేరువలో అతి తక్కువ ధరకే బ్యాంక్ లోన్ సదుపాయంతో ఇండివిద్యువల్/ డూప్లెక్స్ ఇల్లు కట్టించి ఇవ్వబడును. ✆ 90522 54462, 88850 49666.

### PLOT FOR SALE





**VUDA Plots** Bhogapuram Internationl Airport, Vizianagaram Rd 3 KM * Raghu Engg. College Behind 4500/- per Sq.Yd * Anandapuram 3 KM. ✆ 9866720716/ 9666696930.

**VUDA @** Plots for Sale @ Nidigattu, INS Kalinga, Nr. Bhimili, Spot Reg. 80% Bank Loan & R.Tallavalasa also available. ✆ 90300 98979.

**Dorathota, Nr.** Nidigattu, 80 Ft Road facing VUDA Plots, NH-5 Polipalli, VUDA fully Developed. Loan facility. ✆ 98481 26195.

**Bheemili (Nidigattu)** Nr. Dhorathota Road & Nr. INS Kalinga Beach Road VUDA Layout BT Roads E/F Plots available. ✆ 98666 15404.

**Bookings are** open for just 17 Lakhs for Independent Houses, Beside Saiganapati Engg. College, Gidijela. Ct: ✆ 7416170229.

**Plots in** well Developed Gated Community Layouts with all amenities near Pendurthi & Sabbavaram. ✆ 79934 79759.

**Lurdumata Layout** VUDA approved Marikavalasa 200 Sq.yds. Plot for Sale & 2 B/R Flats for Sale Nr. Saradapitam, Chinamusidivada ✆ 9346648120.

**వసుంధర ఎస్టేట్** VZM గొట్లాంలో ప్రపోజ్డ్ సెంచూరియన్ యూనివర్శిటీకి ఆనుకొని ఉన్న లేఅవుట్‌లో 100 గజాలు ఇంటిస్థలం 2.5Lకే EMI సదుII ✆ 9494518797.

**స్థిరాస్థి సిద్ధిరస్తు...** వైజాగ్ to విజయనగరం గేటెడ్ కమ్యూనిటీ with L.P. నెం./ బ్యాంక్ లోన్ ఇండ్ల స్థలములు LIG, MIG, HIG & విల్లాస్. ఫ్రీ రిజిస్ట్రేషన్. ఈ వారం మాత్రమే. ✆ 8978445498.

**VUDA Plots** @ ఆనందపురం Nr. to హైవే దువ్వాడ Near రైల్వేస్టేషన్, బ్యాంక్ లోన్స్ కలవు. ఇండివిద్యువల్ హౌసెస్ / విల్లా ప్లాట్స్. 7997210999, 7013748872.

**భోగాపురం హైవేకి** ఆనుకొని అప్రూవల్ ప్లాట్లు (రాబోవు ఎయిర్‌పోర్ట్, బ్యాంక్స్, కాలేజిలకు దగ్గరలో) & కొత్తవలస - అప్పన్నపాలెం హైవేకి దగ్గరలో ప్లాట్లు, బ్యాంక్‌లోన్ ✆ 9063827675.

**కొత్తవలస రైల్వేస్టేషన్,** బస్‌స్టేషన్ & NHకు అతి సమీపంలో తక్కువ ధరకే ఉడా ప్లాట్లు. ఎలక్ట్రిసిటీ, డ్రైనేజీ, ప్లాంటేషన్ (ఎర్ర చందనం & టేకు) గెస్ట్‌హౌస్. ✆ 96764 07689.

**కొత్తవలసలో అతి** తక్కువ రేటుకే పంచాయతీ (ఓపెన్ ప్లాట్లు) కొత్తవలస రైల్వేస్టేషన్, బస్‌స్టేషన్ మరియు విద్యాసంస్థలకు దగ్గరలో సంప్రII ✆ 85008 98014.

**కొత్తవలస రైల్వేస్టేషన్‌కి** అత్యంత సమీపంలో ఇల్లు కట్టుటకు వీలుగా ఉడాప్లాట్లు 5,20,000/- మాత్రమే స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంక్ లోన్స్ సంప్రII ✆ 7036322810.

**సిరివెంకటేశ్వరవారి** VUDA ప్లాట్లు @ ఆనందపురం, భీమిలి, తగరపువలస, భోగాపురం, దాకమర్రి, అచ్యుతాపురం స్పాట్ రిజిII ✆ 9246667272, 9246267272.

**311 చ॥గ॥లు** స్థలము కూర్మన్నపాలెం మాతృశ్రీ కోపరేటివ్ సొసైటీ లేఅవుట్‌లో ఫేజ్-III యూనిట్ నెం. 68 అమ్మకంనకు కలదు. 9704923334.

**VUDA LP** No 69/2017 Plots For Sale at Kothavalasa Near Gold Star Junction with all Facilities Located Near by Cell: 8500940613.

**VUDA Plots** @ ఆనందపురం, తగరపువలస "Y" జంII, హైవే దగ్గరలో & అచ్చుతాపురం, దువ్వాడ 70% బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 9394293035, 8520959916.

**విశాఖపరిధిలో విలేజ్‌ని** ఆనుకొని కన్వర్షన్ ప్లాట్స్ చ॥గ॥ 1100/-కే. రి.జి.తో ఊరిని ఆనుకొని చ॥గ॥ 1900/- కే DTCP ప్లాట్స్ చ॥గ॥ 1600/-కే ✆ 90593 34789.

**మీ సొంత** ఇంటి కలను నిజం చేసుకొనుటకు వైజాగ్ & VZM చుట్టు ప్రక్కల ఏరియాలలో అతి తక్కువ ధరకే ఇండ్ల స్థలాలకు సంప్రదించండి. ✆ 77298 78678.

**వైజాగ్, మధురవాడలో** ఉజ్వల్ హాస్పిటల్ వెనుక, W/F, 935 చ॥గ॥ల స్థలం అమ్మబడును. మంచి వస్తు, రాజకీయ నాయకులకు అనుకూలం. Cell: 99481 37999.

**VZM కలెక్టర్** ఆఫీస్ నుండి కేవలం 4 KM దూరంలో VUDA, పంచాయితీ Plots Rs. 1600/-లకు అమ్మకం కలదు. ఎక్కడయినా Plots, Lands కొనబడును. 7396622711.

## REPAIRS

**శ్రీసోనోవిజన్ ఎలక్ట్రానిక్స్** మీ ఇంటి వద్దనే TV, LCD, LED మైక్రోఒవెన్, వాషింగ్‌మిషన్ A/C, ఫ్రిజ్, 1 Yr వారంటీతో రిపేరు చేయబడును. ✆ 9640857599.

### TV REPAIR

**9989962939 TV రిపేరా?** 1 ఫోన్ కాల్‌తో మీ ఇంటి వద్దనే Ex-Enggచే TV, LED, LCD, A/C, ఫ్రిజ్స్, వాషింగ్‌మెషిన్స్ స్పాట్ రిపేరు. (25 సంIIలు సంస్థ) 5 Yrs వారంటీ. చార్జీ 49/-. SS ఎలక్ట్రానిక్స్.

## TO-LET

**Lawsonsbay Colony** Ajanta Apartments MIG-50 Flat No-4 Near Ravindra Bhati School is for Rent. ✆ 98492 24830, 73308 10075.

**2BHK DLX** North Facing Flat Fully Furnished, As Per Vastu Near HSBC Siripuram Jn For Rent. Call: 9989244126

**3 Bed** Room Flat for Rent at New Venkojipalem J.R. Nagar peaceful living area. Flat fully furnished ✆ 9652499959, 9618323889.

**3 ఫ్లోర్స్** బిల్డింగ్ సెల్లార్ పార్కింగ్ ప్రతీఫ్లోర్ 1900 Sft. మొత్తం 3 ఫ్లోర్స్ 5700 Sft. (Opp.) RTC కాంప్లెక్స్, సెంట్రల్ గేట్, అనకాపల్లి. 9246677365, 8500058224.

### COMMERCIAL

**1100 Sft.** Commercial Space at Ram Nr. Raghavendra Swamy Temple above MRF Tryre Showroom. Contact: 7893182511.

**1000 Sft.** 1st Floor Commercial Space Office for Rent 60 Ft. Main Road Near Krishna College, Maddilapalem, VSP. ✆ 9440122678.

### WANTED

**3 BHK** Flat/ఇల్లు డబ్బుకు వడ్డీ లేకుండా ఇంటికి అద్దె లేకుండా విశాఖసిటీ పరిధిలో ఇల్లు కావలెను. ఆసక్తిగల ఓనర్స్ సంప్రదించండి. ✆ 9703962963.

## JOBS

**Marketing Executives** Below 30 yrs well exp. in Marketing Industrial Products with PSU / Pvt Industries. Own vehicle pref. ✆ 9849339098, 6641502.

**Female System** Operators. Inter / Degree & Male ITI or Inter Freshers only for Service Centre. Contact: 9059666166, 7075948057.

**Wanted Faculty** for - ITI Electrical / Fitter / Welder Trades. Qul.: B.Tech. / Diploma / ITI with CTI or NAC Hitech ITI Lankelapalem. Ph: 9642587684, 9989475691.

**Wanted Delivery** Staff for Delivering Snapdeal Shipments with Byk Sal 9000 + PF + ESI + Inc + Conveyance ✆ 9030668668, 7995017700.

**Wanted Accountant** with Comp. knowledge Q: Inter/ any Degree. Age: 20 to 35 yrs. (Male) Nr. Reddy Hospital, Ramatalkies ✆ 8142147666.

**Require Office** Assistant (Female) with SAP knowledge to work in a Medical Office Near Z.P. Junction ✆ 9393129818.

**Wanted Candidates** (30 to 50 yrs.) having two wheeler for Guest House at MVP Vizag. Cont: 9441335999.

**Wanted Experienced** Telecallers & Techincians for Water Purifier Company. Attractive Salary. Cont: 79892 55690.

**Wanted Office** Assistant for Iris International Dental Care Pedawaltair Q:Inter Salary 8 to 10 thousand ✆ 9640638980, 0891-6055777.

**Hurry Part/** Fulltime Earn 30 to 60,000/- PM a Well Estd Pvt Ltd. Company Urgently Requires (1) Asst. Managers, & Chief Marketing Managers & any Marketing Persons (M/F) 30 Yrs & above, Retd Persons & Educated,Housewives are eligible. Interviews, Benfits. ✆ 81213 78169.

**Wanted Courier** Boys 10th/ Inter Pass/ Fail Sonta Bike to Sal: 6500/-+ Petrol DTDC Couriers, Autonagar, GWK ✆ 9490744434.

**Medical Coding** Medlines Provides Training with 100% Placement Guidance in just 45 days. ✆ 9866444667, 6646606. www.medlines.in

**18 సంIIరాల** నుండి 40 సంIIరాలు వయస్సు గల నిరుద్యోగ యువతీ యువకులకు PMKVY ప్రోగ్రాం ద్వారా హోటల్ మేనేజ్‌మెంట్ రంగంలో వైజాగ్ నందు ఉచిత శిక్షణ. ఆపై ఉద్యోగం కల్పించబడును. సంII 9505056509, 7995057636.

**ప్రముఖ ప్రాపర్టీ** కన్సల్టెన్సీలో పనిచేయుటకు కంII ఆపరేటర్స్ (ఫొటోషాప్), మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F), టెలీకాలర్స్ (Exp) కావలెను. జీతం+ ఇన్సెంటివ్స్. ✆ 90634 20805.

**Hydలో 5** Star Hotelsలో, ఫిలిం యాక్టర్స్ & VIP పార్టీకి క్యాటరింగ్ బాయ్స్ & హెల్పర్స్ కావలెను. జీ: 12,000-14,500/- వ: 18-30, రూం+మీల్స్ ఫ్రీ. ✆ 8187842675, 7702136673.

**Part/ Full** Time Job Works available for details Contact: 8317678156, 7995824166.

**సాధ్యస్పెషల్ స్కూల్‌నందు** టీచర్స్: స్పీచ్‌థెరపిస్ట్: ఆక్యుపేషనల్ థెరపిస్ట్ & ట్రైనర్స్ కావలెను. ✆ 98666 58858, 94938 27328, 98490 93326.

**సంపాదనే ధ్యేయంగా** కృషి, పట్టుదలతో మీకు నచ్చినచోట నుండి ప్రముఖ ఇంటర్నేషనల్ కంపెనీతో పనిచేయుటకు కావలెను. నెలకు 20 వేలు-50 వేలు సంపాదన అవకాశం. ఫుల్ / పార్ట్‌టైం. ✆ 7095817777.

**మీ జిల్లాలోని,** ప్రముఖ కంపెనీలకు సూపర్ వైజర్స్, ఇన్‌చార్జీలు, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీతం: 17000/- + O.T లు, భోజనం+రూమ్ Q. 5th-Degree ✆ 8142900853/ 8297786201

**ఉద్యోగావకాశము: మా** సంస్థ 30 సంIIలు పూర్తి చేసుకొన్న శుభతరుణంలో చిరుద్యోగులు/ ఉద్యోగులు/ పదవీ విరమణ చేసిన & గృహిణులకు మీ యొక్క అర్హతలనుబట్టి ఉద్యోగం కల్పించబడును. ఇంటర్వ్యూ సమయంలో (ఈరోజు & రేపు) జీతము కంపెనీ నిబంధనలు ప్రకారము నిర్ణయించబడును. ✆ RK. 96768 11666.

**ప్రముఖ లిమిటెడ్** కంపెనీల్లో స్పాట్ జాయినింగ్. సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 13,500 - 19,000, రూం + భోజనం ఫ్రీ. ✆ 70975 23055, 70973 22984.

**AP ఇండస్ట్రియల్** జిల్లాలవారీగా ఉద్యోగాలు బి.టెక్ (ME, EEE) డిప్లొమా ఐటిఐ ఆల్ 10th, ఇంటర్, డిగ్రీ. వ: 30 లోపు, జీ: 10 to 15 వేలు, రూ+ భో. సౌకర్యం. అర్హతకల్గినవారు మీ పూర్తి అడ్రస్‌ను SMS మాత్రమే చేయగలరు. ✆ 98483 48684.

**BS now** in Team Building M/F Spot Recruitment as managers and PA to BS. Types bhaskara sharma in youtube. Contact. Cell: 9666684295.

**ప్రముఖ కంIIలో** పనిచేయుటకు సూIIవైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీ: 17 వేలు OTతో ఆపైన రూం+ భో ఫ్రీ. Q: 5th ఆపైన. 7097123055, 7097422984.

**ప్రముఖ ఫైనాన్స్** కంపెనీలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్, టెలికాలర్స్ కలెక్షన్, బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్, అకౌంటెంట్ కావలెను. ✆ 9505855554, 8142055554.

**ఆంధ్రావాయిస్ తెలుగు** దినపత్రికలో పనిచేయుటకు ఆఫీస్ అసిస్టెంట్స్ జీతం: 10 వేలు, రిపోర్టర్స్, కెమెరామెన్ అనుభవం బట్టి జీతం + కమీషన్ ఇవ్వబడును. ✆ 7702109438.

**అర్జెంటుగా కావలెను.** ఎయిర్‌పోర్టు కాంట్రాక్టర్ల వద్ద పనిచేయుటకు 10th to డిగ్రీ, సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, లాడర్స్, హౌస్‌కీపింగ్. జీ: 10,000 to 20,000. ✆ 7842361161, 8885494861.

**MNC కంIIలలో** పనిచేయుటకు 10th to డిగ్రీ, డిప్లమో, బి.టెక్, ITI, MBA (Fin & HR) సూపర్‌వైజర్స్, టెలికాలర్స్, కౌన్సిలర్స్, రిసెప్షనిస్ట్స్, సెక్యూరిటీ (ఫుడ్ + వసతి) జీ: 10,000 to 28,000 ✆ 7036139196, 8885494861.

**వైజాగ్ షాపింగ్‌మాల్‌లో** పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (Male / Female) కావలెను. డ్యూటీ సమయం 12 గంII ✆ 7013166121, 7396143333.

**నూతనంగా ప్రారంభించబడిన** వైజాగ్/ విజయనగరం/ రాజమండ్రి & హైదరాబాద్ మా కొత్త గేటెడ్ కమ్యూనిటీ VUDA వెంచర్స్ మార్కెటింగ్ చేయుటకు టీమ్‌లీడర్స్, మార్కెటింగ్ హెడ్స్ కావలెను. కమీషన్/ జీతము+ ఇన్సెంటివ్స్ కలవు. ✆ 98665 53556/ 86395 87291.

**అర్జెంటుగా ప్రముఖ** రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు రిసెప్షనిస్టు మరియు ఆఫీస్ బోయ్స్ కావలెను. Nr. సంపత్ వినాయక టెంపుల్, సిరిపురం. ✆ 8388838887, 9333003331.

**వాంటెడ్‌లీడర్స్: కొత్తగా** ప్రారంభం కానున్న బ్రాంచ్‌కి న్యూ స్టాఫ్ & పార్ట్/ ఫుల్‌టైం జాబ్ చేయుటకు సిబ్బంది కావలెను. ఫిక్స్‌డ్ శాలరీ. ✆ 90006 68952, 82473 19017.

### SECURITY GUARDS

**వైజాగ్ సిటీ,** డాక్‌యార్డ్, పోర్టు, స్టీలుప్లాంట్, పరవాడ, అచ్యుతాపురం, గాజువాక, మధురవాడ, మద్దిలపాలెం, RK బీచ్‌కి పనికొరకు సెక్యూరిటీ గార్డ్సు కావలెను. 10th పాస్, జీతం 15,000/-, 20,000/- రూము, భోజనం కలదు. Ph: 8019453700.

**అర్జెంటుగా సెక్యూరిటిగార్డ్స్** కావలెను. గ్లోబ్ డిటెక్టివ్ ఏజెన్సీ. Contact: 7799018456, 9848980993.

## TOURS & TRAVELS

**Singapore** & Malaysia @ 49,999/- Dubai & Abudhabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd. ✆ 97016 95555.

**శ్రీలంక రామాయణ** యాత్ర & శాంకరీదేవితో @ 33,999/- శోభన, ద్వారక, ఉజ్జయిని & ఓంకాళేశ్వరితో @ 14,999/- కాకాని హాలిడేస్ ప్రైII లిమిటెడ్. ✆ 91779 42424.

**భద్రాచలం బోటు** యాత్ర *2 రోII *26/8/2017 శనివారం రాత్రి *పాపికొండలు *పేరంటాలపల్లి *పట్టిసీమ *పర్ణశాల *ద్వారకాతిరుమల *భువనేశ్వరి ట్రావెల్స్ ✆ 9866955238, 9849656525.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

## పట్టాల్లోనూ పట్టేశారు!

(మొదటి పేజీ తరువాయి) వేదిక 1100 టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. దీన్ని రియల్‌టైం గవర్నన్స్ విభాగం పర్యవేక్షిస్తోంది. ఈ విభాగం సోమవారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు నివేదిక అందజేసింది. పట్టాల పంపిణీలో 30 మంది ఉద్యోగులు డబ్బులు వసూలు చేసిన విషయాన్ని అందులో ప్రస్తావించింది. దీనిపై తక్షణమే విచారణ చేసి, ఎవరెవరి నుంచి డబ్బులు వసూలు చేశారో గుర్తించి, వారికి తిరిగి వెనక్కి ఇవ్వడంతో పాటు అక్రమాలకు పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. దీంతో రెవెన్యూ శాఖలో కలకలం రేగుతోంది. ఇప్పటికే భూ కబ్జాలు, ఆక్రమణలు, భూ దస్త్రాల తారుమారు వ్యవహారంలో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న రెవెన్యూ యంత్రాంగానికి తాజా అంకం మరింత ఇబ్బందికర పరిస్థితి తెచ్చినట్లయింది.

**అక్రమాలు ఎలా జరిగాయంటే...:** నగర పరిధిలో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో వందగజాల లోపు స్థలాలను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం 296 నెంబరు జీవో ఇచ్చింది. గతేడాది ఆగస్టులో 30 వేల మందికి క్రమబద్ధీకరణ పట్టాలను ఉచితంగా అందజేసింది. రెండో విడతగా గత నెల్లో 22 వేల మందికి పట్టాలిచ్చింది. వీరిలో 296 జీవో కింద 17 వేల మంది, గాజువాక భూముల క్రమబద్ధీకరణ కింద మరో 5 వేల మంది లబ్ధిదారులున్నారు. పట్టాల తయారీ కోసం లబ్ధిదారుల నుంచి కొంతమంది ఉద్యోగులు డబ్బులు వసూలు చేశారన్నది ఆరోపణ. గాజువాక, పెందుర్తి, భీమునిపట్నం, విశాఖ రూరల్ తదితర మండలాల పరిధిలో ఆక్రమిత స్థలాలను మండల సర్వేయర్లు, ప్రైవేటు సంస్థ జియోకాన్ సంస్థ సర్వేయర్లతో పాటు వీఆర్వోల ఆధ్వర్యంలో సర్వే చేశారు. ఆ సమయంలో ఒక్కో లబ్ధిదారుడి వద్ద రూ. 3 వేల నుంచి రూ. 5 వేల వరకు వసూలు చేసినట్లు 1100కు ఫోన్ చేసి పలువురు ఫిర్యాదు చేశారు. కొలతల్లో తేడాలున్నాయని, అవి యథాతథంగా రాస్తే పట్టాలు ఇవ్వడం కుదరదని, ఎంతో కొంత ముట్టజెప్పాల్సిందేనని బేరాలు పెట్టినట్లు సమాచారం. ఈ విషయాన్ని కొంతమంది లబ్ధిదారులు స్థానిక ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్లారు. తాజాగా సీఎం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబరుకూ ఫిర్యాదు చేశారు. అమరావతిలోని కమాండ్ కంట్రోలు కేంద్రం నుంచి అభిప్రాయాలు సేకరించినపుడు మరికొందరు లబ్ధిదారులు తమకెదురైన అనుభవాలను తెలియజేశారు. ఈ అంశాలన్నీ నేరుగా సీఎం కార్యాలయానికి వెళ్లడంతో జిల్లా యంత్రాంగం దీనిపై ఆరా తీయడం ప్రారంభించింది. ఇటీవల జరిగిన వీడియో కాన్ఫరెన్సులో కూడా రెవెన్యూశాఖ ఉన్నతాధికారి ఒకరు ఈ అంశాన్ని ప్రస్తావించి జిల్లా అధికారుల నుంచి సమాచారం వాకబు చేసినట్లు సమాచారం. లబ్ధిదారుల ఫిర్యాదుల ప్రకారం మామూళ్లు వసూలు చేసిన వారి వివరాలను యంత్రాంగం గుర్తించాల్సి ఉంది.

### వారం వ్యవధిలో చర్యలను తీసుకుంటాం: కలెక్టర్

కొంతమంది పట్టాదారుల నుంచి అధికారులు డబ్బులు వసూలు చేసినట్లు సమాచారం వచ్చిందని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేసి బాధ్యులపై చర్యలను తీసుకుంటామని చెప్పారు. విచారణ బాధ్యతలను సంయుక్త కలెక్టర్ సృజనకు అప్పగించినట్లు తెలిపారు. ఎవరెవరు అక్రమాలకు పాల్పడిందీ తెలియాల్సి ఉందని, వారంరోజుల వ్యవధిలో తదుపరి చర్యలను తీసుకుంటామన్నారు. ఫిర్యాదులు చేసిన వారితో మాట్లాడతామన్నారు.

## మానవ వనరుల సంస్థకు వుడా రోహౌసింగ్ ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి) సమీక్షలో 20 ఇళ్లను లీజుకివ్వాలని నిర్ణయించారు. ఈ సమీక్షలో పట్టణాభివృద్ధి, హెచ్ఆర్‌డీఏ ఉన్నతాధికారులు సహా వుడా వీసీ పట్నాల బసంత్‌కుమార్ పాల్గొన్నారు. తొలుత ఈ గృహాలను హెచ్ఆర్‌డీఏకు విక్రయించాలని భావించినా.. ఇక్కడికి సమీపంలో శాశ్వత భవన నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నందున లీజువైపే మొగ్గు చూపించారు. ఈ ఇళ్లను 2009లో నిర్మించారు. మొత్తం 88 గృహాల్లో 44 మాత్రమే అమ్ముడయ్యాయి. మిగిలినవాటిల్లో 20 ఇళ్లను ఏపీ హెచ్ఆర్‌డీఏకు లీజుకిచ్చేందుకు ప్రభుత్వ ఆమోదం లభించడంతో.. సమస్యకు పరిష్కారం దొరికినట్లయింది. ఈ కార్యాలయం ఏర్పాటుతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని.. మిగిలిన గృహాలు కూడా అమ్ముడుపోతాయని.. వాణిజ్యపరంగా చుట్టుపక్కల అభివృద్ధి చెందే వీలుందని వుడా భావిస్తోంది.

**స్పష్టత వచ్చాక.. :** లీజు ధర ఎంతన్నదానిపై మాత్రం స్పష్టత రాలేదు. ప్రభుత్వ ధర ప్రకారం చదరపు అడుగుకు రూ. 12 చొప్పున నెలసరి అద్దె చెల్లించాలన్న నిబంధన ఉంది. నిర్వహణ ఖర్చు కింద చదరపు అడుగుకు రూ. 1.80 చొప్పున కలిపి మొత్తం రూ. 13.80 చొప్పున చెల్లించాల్సి ఉంటుందని వుడా వీసీ బసంత్‌కుమార్ పేర్కొన్నారు. ఈ ధర చెల్లింపుపైనా సమావేశంలో చర్చ సాగింది. హెచ్ఆర్‌డీఏ ప్రతినిధులు రూ. 8 చెల్లిస్తామని పేర్కొన్నారని.. మధ్యస్థంగా చదరపు అడుగు అద్దె రూ. 10 చెల్లించేలా నిర్ణయానికి వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

## 10 తులాల బంగారం, రూ.7 వేల నగదు చోరీ

**పెదవాల్తేరు, న్యూస్‌టుడే :** నేతాజీవీధిలో పట్టపగలు చోరీ జరిగింది. సుమారు 10 తులాల బంగారు ఆభరణాలు, రూ. 7 వేల నగదు దొంగలు అపహరించారు. మూడో పట్టణ పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. చినవాల్తేరు నేతాజీవీధి ఓ అపార్టుమెంటులో నివాసముంటున్న శారదాంబ ఓ ప్రయివేటు పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తుండగా, భర్త అధ్యాపకుడు. కుమారుడు ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. వీరు ముగ్గురు రోజూ ఉదయం 8 గంటలకు బయటకు వెళ్లి సాయంత్రం 4.30 గంటలకు ఇంటికి వస్తారు. రోజూలాగే మంగళవారం సాయంత్రం తిరిగి వచ్చేప్పటికి ఇంటి తాళం పగలగొట్టి ఉంది. ఇంట్లోని బీరువా తలుపులు తెరిచి ఉన్నాయి. తరచి చూస్తే 10 తులాల బంగారం, రూ. 7 వేల నగదు అపహరణ జరిగిందని గుర్తించారు. దీనిపై శారదాంబ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏసీపీ అన్నెపు నర్సింహామూర్తి, సీసీఎస్ ఏసీపీ గోవిందరావు, ఎస్సై హరికృష్ణ సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. క్లూస్‌టీమ్‌ను రప్పించి వేలిముద్రలు సేకరించారు.

## పిడుగుపాటుతో పేలిన సెల్‌ఫోన్

**సబ్బవరం:** విశాఖ జిల్లా సబ్బవరం మండలంలో మంగళవారం సాయంత్రం పిడుగు పాటుకు సెల్‌ఫోన్ పేలి యువకుడు గాయపడ్డాడు. సబ్బవరం మండలం నాయనమ్మపాలెం గ్రామానికి చెందిన మాటూరి అశోక్ (19) డిగ్రీ చదువుతున్నాడు. మంగళవారం సాయంత్రం పొలం పనులకు వెళ్లాడు. అక్కడ సెల్‌ఫోన్ మాట్లాడుతుండగా సమీపంలో పిడుగు పడింది. ఈ సంఘటనలో అతని చేతిలోని సెల్‌ఫోన్ పేలిపోయి చెవికి, చేతికి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే అశోక్‌ను అంబులెన్సులో ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## విద్యార్థులకు ఆరోగ్య కార్డులు: మంత్రి గంటా

**ఈనాడు, అమరావతి:** విద్యార్థుల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ఆరోగ్యకార్డులు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని మానవవనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. విశాఖపట్నం జిల్లాలో ప్రయోగాత్మకంగా 71వేల మందికిపైగా విద్యార్థులకు ఆరోగ్యకార్డులను అందించనున్నట్లు తెలిపారు. దీని వల్ల విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించిన పూర్తి సమాచారం లభిస్తుందని, ఏమైనా అనారోగ్య సమస్యలు ఉంటే వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవచ్చని వెల్లడించారు. మంగళవారం సాయంత్రం సచివాలయంలోని తన ఛాంబర్‌లో మంత్రి గంటా ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సెప్టెంబరు ఒకటో తేదీ లోపు అన్ని జిల్లాలకు పూర్తి స్థాయి డీఈఓలను నియమించేలా సత్వర చర్యలను చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం యాన్యూటి పద్ధతిలో రూ. 4,848 కోట్లు ఖర్చు చేయనున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా పైలాన్‌ను ఆవిష్కరించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. పైలాన్ ఆవిష్కరణకు పాఠశాలను ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. కేజీబీవీలు, ఆదర్శ పాఠశాలలు, ఏపీఆర్ఈఐఎస్‌లలో 8నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు జాతీయ స్థాయి పోటీ పరీక్షలను ఎదుర్కొనేలా ఫౌండేషన్ తరగతులు నిర్వహించాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో వర్చువల్ తరగతులు ఏర్పాటు చేస్తే బాగుంటుందని, ఆ మేరకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వచ్చే నెల 5న జరిగే ఉపాధ్యాయ దినోత్సవం, అమ్మకు వందనం కార్యక్రమాల నిర్వహణపైనా చర్చించారు. విద్యార్థులకు ఇస్తున్న ఏకరూపదుస్తులు ఎందుకు సరిపోవడం లేదని ప్రశ్నించారు. కేజీబీవీలు, ఆదర్శ పాఠశాలల్లో ఫ్యాన్లు, ఆర్వోప్లాంట్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మొక్కను నాటి పెంచే విద్యార్థులతో పాటు క్రీడల్లో ప్రతిభ చూపిన వారికి అదనంగా మార్కులు కేటాయించేలా నిబంధనలు రూపొందించాలన్నారు.

## ప్రత్యేక రైలు సర్వీసులు

**రైల్వే స్టేషన్:** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని హావ్‌డా- బెంగళూరు, హావ్‌డా- యశ్వంతపూర్, బెంగళూరు- హావ్‌డా, మాల్డాటౌన్- బెంగళూరు సిటీకి ప్రత్యేక రైలు సర్వీసులు నడపనున్నట్లు తూర్పు కోస్తా రైల్వే వాల్తేర్ డివిజన్ కమర్షియల్ మేనేజర్ (కో- ఆర్డినేషన్) జి. సునీల్‌కుమార్ తెలిపారు.

★ **బెంగళూరు సిటీ- హావ్‌డా (02509)** ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 23వ తేదీ రాత్రి 11.40 గంటలకు బెంగళూరు సిటీలో బయలుదేరి మరుసటి రోజు సాయంత్రం 7.15 గంటలకు విశాఖ చేరుకుని, అక్కడి నుంచి 7.35 గంటలకు బయలుదేరి తర్వాత రోజు ఉదయం 10.55 గంటలకు హావ్‌డా చేరుకుంటుంది.

★ రెండు సెకండ్ ఏసీ, 7 థర్డ్ ఏసీ, 10 స్లీపర్, 2 సాధారణ రెండో తరగతి, 2 సాధారణ రెండో తరగతి కమ్ లగేజీ బోగీలతో ఈ రైలు కృష్ణరాజపురం, బంగారపేట్, జోలారిపెట్టై, కాట్పాడి, అరక్కోణం, చెన్నై, ఒంగోలు, విజయవాడ, రాజమహేంద్రవరం, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం రోడ్డు, పలాస, బరంపూర్, బలుగాన్, ఖుర్దారోడ్, భువనేశ్వర్, కటక్, జాజ్‌పూర్, భద్రక్, బాలాసోర్, ఖరగ్‌పూర్, సంత్రాగచ్చి మీదుగా ప్రయాణం సాగిస్తుంది. ★ **మాల్డాటౌన్- బెంగళూరు కంటోన్మెంట్ (02504)** ప్రత్యేక రైలు ఈనెల 23వ తేదీన ఉదయం 6.50 గంటలకు మాల్డాటౌన్‌లో బయలుదేరి అర్ధరాత్రి దాటిన తరువాత ఉదయం 2.10 గంటలకు విశాఖపట్నం చేరుకుని అక్కడి నుంచి 2.30 గంటలకు బయలుదేరి ఆ రోజు రాత్రి 9.15 గంటలకు బెంగళూరు కంటోన్మెంట్‌కు చేరుకుంటుంది. ★ అన్నీ థర్డ్ ఏసీ బోగీలు ఉండే ఈ రైలు రాంపుర్హాత్, ఖనా, బర్ధమాన్, హావ్‌డా, ఖరగ్‌పూర్, భద్రక్, కటక్, భువనేశ్వర్, ఖుర్దారోడ్, బరంపూర్, పలాస, శ్రీకాకుళంరోడ్డు, విజయనగరం, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, విజయవాడ, పెరంబూర్, కాట్పాడి, వైట్‌ఫీల్డ్ మీదుగా ప్రయాణం సాగిస్తుంది.

★ **హావ్‌డా-యశ్వంత్‌పూర్ (02552)** ప్రత్యేక రైలు ఆగస్టు 24వ తేదీ ఉదయం 10 గంటలకు హావ్‌డాలో బయలుదేరి అదే రోజు రాత్రి 10 గంటలకు విజయనగరం చేరుకుని అక్కడి నుంచి 10.10 గంటలకు బయలుదేరి మరుసటి రోజు సాయంత్రం 6.25 గంటలకు యశ్వంత్‌పూర్ చేరుకుంటుంది.

★ ఈ రైలు ఖరగ్‌పూర్, హిజ్లీ, బాలాసోర్, కటక్, భువనేశ్వర్, ఖుర్దారోడ్, బరంపూర్, విజయనగరం, సామర్లకోట, విజయవాడ, గూడూరు, చెన్నై, కాట్పాడి, జోలారిపెట్టై స్టేషన్ల మీదుగా ప్రయాణిస్తుంది. ★ **హావ్‌డా- బెంగళూర్ సిటీ (02502)** ప్రత్యేక రైలు ఆగస్టు 27న (ఆగస్టు 26 అర్ధరాత్రి దాటిన తరువాత) ఉదయం 1.05 గంటలకు హావ్‌డాలో బయలుదేరి అదే రోజు మధ్యాహ్నం 3.30 గంటలకు విశాఖపట్నం చేరుకొని, అక్కడి నుంచి 3.50 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 11.50 గంటలకు బెంగళూర్ సిటీ చేరుకుంటుంది. ఈ రైలు ఖరగ్‌పూర్. కటక్, భువనేశ్వర్, ఖుర్దారోడ్, బరంపూర్, విజయనగరం, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, పెరంబూర్, కాట్పాడి, జోలారిపెట్టై, కృష్ణరాజపురం మీదుగా ప్రయాణం సాగిస్తుంది.

**విశాఖ నుంచి సికింద్రాబాద్, తిరుపతికి...:** చవితి రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్, తిరుపతికి ప్రత్యేక రైలు సర్వీసు ఏర్పాటు చేసినట్లు తూర్పు కోస్తా రైల్వే వాల్తేర్ డివిజన్ కమర్షియల్ మేనేజర్ (కో ఆర్డినేషన్) జి.సునీల్ కుమార్ తెలిపారు. ★ **సికింద్రాబాద్- విశాఖపట్నం (07016)** ప్రత్యేక రైలు ఈనెల 24న సాయంత్రం 5.55 గంటలకు సికింద్రాబాద్‌లో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 6.50 గంటలకు విశాఖ చేరుకుంటుంది. ★ **విశాఖపట్నం- సికింద్రాబాద్ (07015)** ప్రత్యేక రైలు ఈనెల 27న సాయంత్రం 5 గంటలకు విశాఖపట్నంలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 5.50 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ★ కాజీపేట, వరంగల్, ఖమ్మం, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమహేంద్రవరం, సామర్లకోట, తుని, దువ్వాడ, మీదుగా రాకపోకలు సాగిస్తుంది. ★ **విశాఖపట్నం-తిరుపతి (07488)** ప్రత్యేక రైలు ఈనెల 25న సాయంత్రం 7.20 గంటలకు విశాఖలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 8.10 గంటలకు తిరుపతి చేరుకుంటుంది.

★ **తిరుపతి-విశాఖపట్నం (07487)** ప్రత్యేక రైలు ఈనెల 26న రాత్రి 8 గంటలకు తిరుపతిలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 10.30 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ★ దువ్వాడ, తుని, సామర్లకోట, రాజమహేంద్రవరం, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట మీదుగా రాకపోకలు సాగిస్తుంది.

గణపతి మండపాల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తులు **303** ఇంతవరకు పోలీసులు అనుమతించినవి **30**

# ప్రతీ మండపానికీ లెక్కే

చవితి ఉత్సవాలంటే ఆ సందడే వేరు. నగరంలోని యువత హడావుడి చెప్పక్కర్లేదు. పోటాపోటీగా మండపాలను ఏర్పాటు చేయడం.. ఒకరిని మించి మరొకరు పెద్ద విగ్రహాలను ప్రతిష్ఠించడం.. వారం పది రోజులపాటు అంగరంగవైభవంగా ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితగా వస్తోంది.

ఈసారి ఉత్సవాలకు పోలీసులు కఠిన నిబంధనలను విధించారు. గతానుభవాలను దృష్టిలో పెట్టుకుని ఒత్తిళ్లను సైతం లెక్క చేయకుండా అనుమతులు మంజూరు చేస్తున్నారు.

అన్ని అంశాలను క్షణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఎక్కడా ప్రజలకు ఇబ్బంది లేని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించని మండపాలకే అనుమతులు మంజూరు చేస్తున్నారు.

న్యూస్‌టుడే - పూర్ణామార్కెట్





గణపతి ఉత్సవాలకు నగరం ముస్తాబవుతోంది. వాడవాడలా మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు సన్నాహాలు ముమ్మరం చేశారు. అయితే అనుమతులిచ్చే విషయంలో యంత్రాంగం నిక్కచ్చిగా వ్యవహరిస్తోంది. చోటా నాయకుల రాయబేరాలు.. ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లను సైతం లెక్క చేయడం లేదు. గతేడాది కొన్ని మండపాల విషయంలో తీవ్ర ఆరోపణలు వచ్చిన నేపథ్యంలోనే పోలీసులు ఈసారి కఠినంగా వ్యవహరిస్తున్నారు. నగర వ్యాప్తంగా ఉన్న ఆరు పోలీసు సబ్‌డివిజన్లలో మంగళవారం మధ్యాహ్నం వరకు సుమారు 303 మండపాల ఏర్పాటుకు అర్జీలు రాగా.. అందులో అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి అనుమతులు ఇచ్చినవి 30 మాత్రమే.

## ఆంక్షలన్నీ పాటించాల్సిందే...

ఆంక్షలన్నిటినీ పాటించాల్సిందేనని పోలీసులు స్పష్టం చేస్తున్నారు. మూడు అడుగుల పైబడి విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తే కచ్చితంగా అనుమతి తీసుకోవాల్సిందేనని చెబుతున్నారు. దీంతో చాలామంది అనుమతుల కోసం సబ్‌డివిజన్ల పరిధిలో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్‌ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఈ ఆంక్షల కారణంగా గతంతో పోలిస్తే ఈసారి అర్జీలు తగ్గుముఖం పట్టాయి. గతంలో వీధుల్లో, కాలనీల్లో రెండు, మూడు మండపాలు ఏర్పాటు చేసేవారు సైతం ఈసారి ఒక్కో మండపాన్నే ఏర్పాటు చేసుకోవాలన్న నిర్ణయానికొస్తున్నారు. మరికొందరు నుమతులు రావడం కష్టమని మధ్యలోనే విరమించుకుంటున్నారు. ఇంకొందరు చివరి నిమిషం వరకు ప్రయత్నించే పనిలో నిమగ్నమయ్యారు.

✦ నిబంధనలు పాటిస్తేనే అనుమతులు

✦ గతానుభవాల దృష్ట్యా ఆంక్షలు విధించిన పోలీసులు

✦ చిన్న పొరపాటు చేసినా చర్యలు తప్పవని హెచ్చరికలు



పూర్ణామార్కెట్ ప్రధాన ద్వారంలో నిర్మిస్తున్న వినాయక మండపం

**మంగళవారం మధ్యాహ్నం వరకు వచ్చిన అర్జీల సంఖ్య..**

| పోలీసు సబ్‌డివిజన్ | వచ్చిన అర్జీలు | అనుమతులు పొందినవి |
|---|---|---|
| తూర్పు సబ్‌డివిజన్ | 128 | 00 |
| పశ్చిమ సబ్‌డివిజన్ | 30 | 30 |
| దక్షిణ సబ్‌డివిజన్ | 06 | 00 |
| హార్బర్ సబ్‌డివిజన్ | 60 | 00 |
| ద్వారాక సబ్‌డివిజన్ | 35 | 00 |
| మధురవాడ సబ్ డివిజన్ | 44 | 00 |
| మొత్తం | 303 | 30 |



**ఇవీ నిబంధనలు..**



✦ 8 అడుగులకు పైబడి ఉన్న విగ్రహాల నిమజ్జనం మండపాల్లోనే చేసేలా ఏర్పాట్లు ఉండాలి.

★ అన్ని నిబంధనలను పక్కాగా పాటించి ప్రజలకు, శాంతిభద్రతలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూస్తామన్న గట్టి హామీని కమిటీలు ఇవ్వాలి.

★ రహదారులను మూసేసి పెద్ద పెద్ద మండపాలు నిర్మించి వాహన రాకపోకలకు ఆటంకం కలిగించకూడదు. అలా చేస్తే కమిటీ సభ్యులందరిపైనా చర్యలు తప్పవు.

★ స్వామి విగ్రహాలను 8 అడుగులకు మించి ప్రతిష్ఠించడానికి ఏర్పాట్లు చేస్తే మాత్రం నిర్వాహకులు తొలుత సంబంధిత అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీసు అధికారి నుంచి అనుమతి పొందాలి.

★ అక్రమ మార్గంలో విద్యుత్తును ఉపయోగించకూడదు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కృత్రిమ రంగులతో తయారు చేసిన విగ్రహాలను ప్రతిష్ఠించకూడదు.

★ పాఠశాలలు, ప్రార్థన మందిరాలు, నివాసాలు, ప్రభుత్వ కార్యాలయాలకు ఆటంకం కలిగించే విధంగా శబ్ద కాలుష్యం చేయకూడదు.

★ ఉత్సవ కమిటీ సంబంధిత సబ్ డివిజన్ ఏసీపీ నుంచి ముందస్తు అనుమతి పొందాలి.

★ నిమజ్జనానికి నిర్దేశించిన సమయంలో ఊరేగింపు ప్రారంభించాలి. నిర్ణీత సమయంలో నిర్దేశించిన ప్రాంతంలోనే నిమజ్జనం చేయాలి.

✦ రాత్రి 10 గంటలు దాటిన తరువాత మండపాల వద్ద ఎలాంటి శబ్ద కాలుష్యం ఉండకూడదు.

✦ రహదారిపై రాకపోకలకు అంతరాయం కలిగేలా మండపాలు నిర్మించరాదు.



## శాంతిభద్రతలకు భంగం కలగకూడదనే...

గాజువాక, పెందుర్తి సహా కొన్ని కీలకమైన ప్రాంతాల్లో గతంలో ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయి. మండపాల వద్ద వర్గ తగాదాలు రచ్చకెక్కి శాంతిభద్రతలు అదుపు తప్పే పరిస్థితి ఏర్పడింది. కొంతమందైతే అక్రమంగా వసూళ్లు చేసిన విషయం వివాదాస్పదమైంది. కొన్ని ప్రాంతాల్లో పాత కక్షలకు మండపాలు వేదికలయ్యాయి. ఇవన్నీ గుర్తించిన పోలీసు ఉన్నతాధికారులు ఈసారి ప్రత్యేకంగా స్టేషన్ స్థాయి అధికారులకు ముందుగానే ఆదేశాలు జారీ చేశారు. ప్రతీ మండపానికి సంబంధించి కమిటీ నుంచి ఐదుగురి సభ్యుల పూర్తి వివరాలు, వారి గుర్తింపు కార్డులను పోలీసులు తీసుకోవాలి. మండపంలో ఏం జరిగినా ఆ కమిటీ సభ్యులదే పూర్తి బాధ్యత అన్న పూచీకత్తు ఇవ్వాలి. విద్యుత్తు సరఫరాకు ఇబ్బంది లేకుండా చూడడం, శబ్ద కాలుష్యానికి అవకాశం ఇవ్వకుండా చూడడం, రాకపోకలకు అంతరాయం కలిగించకుండా ఉండడం, అగ్నిమాపక యంత్రాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడడం.. ఇవన్నీ గుర్తించి మరీ అనుమతులిస్తున్నారు. ఇందుకోసం సంబంధిత స్టేషన్ల నుంచి బ్లూకోల్ట్స్, రక్షక్ సిబ్బంది సహా నగర స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది సంబంధిత మండపాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అనంతరం కమిటీ సభ్యులపై పూర్తి బాధ్యతను మోపి.. అపుడు అనుమతులిస్తున్నారు.



## నిబంధనలు పాటించాల్సిందే



తెలుగు సాంప్రదాయ పరంగా ఆది దేవుడైన వినాయకుని ఉత్సవాలు నిర్వహించుకోవడం ఆనవాయితీ.. శాంతిభద్రతల దృష్ట్యా నగరంలో విధించిన నిబంధనలకు అనుగుణంగా ఉత్సవాలను చక్కగా చేసుకోవాలి. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలను ఉపయోగించాలి. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కృత్రిమ రంగులను ఎట్టి పరిస్థితిలోనూ ఉపయోగించకూడదు. నిబంధనలు ప్రకారం ఎనిమిది అడుగులకు మించి విగ్రహాలను ఏర్పాటు చేయకూడదు. ఒకవేళ ఏర్పాటు చేయాలనుకుంటే ముందస్తుగా సంబంధి స్టేషన్ స్థాయి అధికారులతో పాటుగా సబ్ డివిజన్ స్థాయి అధికారుల నుంచి అనుమతి పొందాలి. ఎనిమిది అడుగుల పైబడిన విగ్రహాలు మండపంలోనే నిమజ్జనం చేయాలి. రహదారులపై మండపాలు నిర్మించడం నేరం. మండపాల వద్ద ఎలాంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా చూడాలి. విద్యుత్తు విభాగం నుంచి అనుమతి పొందాలి. రాత్రి పది గంటలు దాటిన తరువాత మండపాల వద్ద శబ్ద కాలుష్యం చేయకూడదు.

– డి.నాగేంద్ర కుమార్, నగర సంయుక్త పోలీసు కమిషనర్

☛ కాలుష్య నియంత్రణ మండలి విధించిన ప్రమాణాలకు తగ్గట్టుగానే మైకులను ఉపయోగించాలి. ఉల్లంఘిస్తే కమిటీ సభ్యులపై కఠిన చర్యలు తీసుకుంటారు.

☛ ఆర్కే బీచ్‌లోని పార్క్ హోటల్ నుంచి కోస్టల్ బ్యాటరీ వరకు నిమజ్జనం నిషేధం.

☛ బలవంతపు చందాల వసూలు చేయకూడదు. ఏ మండపంలోనూ దర్శనం కోసం డబ్బులు వసూలు చేయకూడదు.

☛ ఊరేగింపు సమయంలో అశ్లీల పాటలు, నృత్యాలు నిషిద్ధం. మందుగుండు సామగ్రి పేలిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటారు.

☛ ఫిషింగ్ హార్బర్, స్పిల్ వే జెట్టీ, పెదవాల్తేరు జాలారిపేట, రుషికొండ, అప్పికొండ, భీమిలి బీచ్, గోస్తని నదిలో మాత్రమే విగ్రహాలను నిమజ్జనం చేయాలి.

☛ భారీ మండపాల వద్ద సీసీ కెమెరాలతోపాటు అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలి.

# ఐటీ వెలుగు



రాష్ట్రప్రభుత్వ ఉన్నతాధికారి ఛాంబర్

విశాఖ నగర ఐటీ ప్రగతిలో మరో కీలక ముందడుగు పడింది. ఈ రంగం కొత్త పుంతలు తొక్కేందుకు రాష్ట్రప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసింది. ఆధునికతకు చిరునామాగా ఉండేలా... ఐ.టి. సంస్థల నిర్వాహకులకు స్వర్గధామంలా... ఉద్యోగులకు కలల సౌధంలా... అత్యాధునిక నిర్మాణశైలితో సాంకేతికతను మేళవించి రూపొందించిన 'టెక్ హబ్' భవనం ప్రారంభించడానికి సిద్ధం చేసింది. ప్రస్తుతం ఎనిమిది సంస్థలతో ప్రారంభం కాబోతున్న ఆ అధునాతన ఐ.టి. భవనం విశిష్టతలెన్నో....

ఈనాడు - విశాఖపట్నం

అందుబాటులో అధునాతన ప్రాంగణం

ఆధునిక సౌకర్యాల ఏర్పాటు



టెక్‌హబ్ భవనం లాబీ

**అంతస్థులు: 9** **విస్తీర్ణం: 1.75 లక్షల చదరపు అడుగులు**

విశాఖ ఐటీ పేరు చెప్పగానే ఇప్పటి వరకు ప్రతి ఒక్కరికీ గుర్తొచ్చేది మధురవాడ ఐ.టి. సెజ్ మాత్రమే. అందులో 20 వరకు ఐ.టి. సంస్థలున్నాయి. దానికి అదనంగా రెండేళ్ల కిందట స్టార్టప్ విలేజ్ ప్రారంభించారు. నగరంలో ఐ.టి. సంస్థలను ఏర్పాటు చేసేందుకు ఎంతోమంది ముందుకొస్తున్నా.. కేటాయించడానికి సమగ్ర సదుపాయాలతో కూడిన రెడీమేడ్ ప్రాంగణం అందుబాటులో లేదు. దీంతో ఐ.టి. ప్రగతి మందకొడిగా మారింది. ఐ.టి. జంట టవర్ల నిర్మాణం ఇంకా ప్రతిపాదనల దశలోనే ఉంది. మిలీనియం టవర్ నిర్మాణం మాత్రం వేగంగా జరుగుతున్నప్పటికీ ఇంకా అందుబాటులోకి రాలేదు. కాపులుప్పాడలో ఐ.టి. లేఅవుట్ ప్రగతి కూడా ఇంకా ప్రాథమిక దశలోనే ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఐ.టి. మంత్రిత్వశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. టెక్ మహీంద్ర నిర్మించిన తొమ్మిది అంతస్తుల భవనాన్ని లీజుకు తీసుకుని ఐ.టి. సంస్థలకు ప్రాంగణాన్ని కేటాయించే ప్రక్రియ ప్రారంభించింది. టెక్‌హబ్‌గా ఆ భవనానికి నామకరణం చేసి నగర ఐటీకి మరో అధునాతన సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చింది.

## అమెరికా కంపెనీల రాక...

దేశంలో అత్యంత సుందరమైన నగరం కావడంతో పలు అమెరికా సంస్థలు తమతమ ఐ.టి. సంస్థలను ప్రారంభించడానికి ఆసక్తి కనబరుస్తున్నాయి. ప్రవాసాంధ్రులు విశాఖలో పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు. అలాంటి వారిని సంప్రదిస్తూ పెట్టుబడులు పెట్టించడానికి ఎ.పి.ఎన్.ఆర్.టి. అనే సంస్థ కృషి చేస్తోంది. ఆ సంస్థకు అధ్యక్షుడు వేమూరు రవిని ముఖ్యమంత్రి తన ఐ.టి. సలహాదారుగా నియమించుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించిన ఎనిమిది సంస్థల్లో అంజూర్, వి.జి.ఎస్. అనే సంస్థలు అమెరికాకు చెందినవే.



అధునికత ఉట్టిపడేలా ఉన్న కారిడార్లు

**ఎపీటా ఆధ్వర్యంలో ఏర్పాట్లు....**


ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్, ఐ.టి. ఏజెన్సీ(ఎపీటా) అధికారుల ఆధ్వర్యంలో టెక్ హబ్‌లో ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఎనిమది ఐ.టి. సంస్థల్లో ఆరు ఇక్కడికి రావడానికి ఎపీటా ఉద్యోగులు చేసిన కృషి ఫలించింది.

## మరో 20 సంస్థల ఆసక్తి.....

విశాఖలో పెట్టుబడులు పెట్టడానికి మరో 20 ఐ.టి. సంస్థలు ఆసక్తిగా ఉన్నాయి. ప్రస్తుతం రెండు సంస్థలకు టెక్‌హబ్‌లో స్థలాన్ని కేటాయించడంతో అవి కార్యకలాపాలు ప్రారంభించాయి. అదే భవనంలో మరో నాలుగు అమెరికా సంస్థలు నెలరోజుల్లో తమ కార్యకలాపాల్ని ప్రారంభించడానికి సన్నాహాలు చేసుకుంటున్నాయి. అనుకూల స్థలం లేకపోవటంతో కొన్ని సంస్థలు వేచిచూస్తున్నాయి. టెక్‌హబ్ తరహాలో ప్రభుత్వం సమగ్ర సదుపాయాలతో ప్రాంగణాల్ని అందుబాటులోకి తెచ్చిన వెంటనే తమ కార్యకలాపాల్ని ప్రారంభించడానికి అవి సిద్ధంగా ఉన్నాయి. గత సంవత్సరం విశాఖలో ఎనిమిది సంస్థలు ఏర్పాటు చేయడానికి ఏపీఎన్ఆర్‌టీ కృషి చేసింది.

– డాక్టర్ మేమూరు రవి, రాష్ట్రప్రభుత్వ సలహాదారు

**సమావేశ మందిరం**



## విశిష్ట వసతులెన్నో....

✦ తొమ్మిది అంతస్థుల్లో (జి+8) 1.75 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో భవనంలో అందుబాటులో ఉంది. ఐ.టి. సంస్థలకు అవసరమైన సమగ్ర వసతులను తీర్చిదిద్దారు. అన్ని సంస్థలూ వినియోగించుకునేలా ఉమ్మడి సౌకర్యాలను ఏర్పాటుచేశారు.

✦ 20 మంది, 50 మంది కూర్చునేలా ఆకర్షణీయ సమావేశ మందిరాలను ఏర్పాటు చేశారు.

✦ సంస్థలోని కీలక వ్యక్తులు, కొద్దిమంది అత్యున్నత స్థాయి ఉద్యోగులు సమావేశాలు నిర్వహించుకోవడానికి ప్రత్యేక సమావేశ మందిరం అధునాతనంగా నిర్మించారు.

✦ రెండువేల మంది ఉద్యోగులు విధులు నిర్వర్తించనున్న నేపథ్యంలో వారికి అసౌకర్యం కలగకుండా విశాలమైన లాబీని అందుబాటులో ఉంచారు. ✦ ప్రతిఫ్లోర్‌కు ఒక చిన్నపాటి కేఫెటేరియోలున్నాయి. టెక్‌హబ్‌కు సమీపంలోని మరో భవనంలో ఉద్యోగుల కోసం అధునాతనమైన, విశాలమైన కేఫెటేరియాను ఒక అంతస్తు మొత్తంలో ఏర్పాటు చేశారు. ✦ కొత్త ఉద్యోగుల కోసం ఐ.టి. సంస్థలు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చేలా విభాగాలను ఏర్పాటుచేశారు.

✦ ఐ.టి. సంస్థలు రోజుకు 24 గంటలపాటూ విధులు నిర్వర్తించుకోవడానికి వీలుగా విస్తృత లైటింగ్ సదుపాయం, పటిష్టమైన ఆధునిక భద్రత ఏర్పాట్లు చేశారు.

✦ అంతస్తుల్లోని కారిడార్లను కూడా ఆధునికత ఉట్టి పడేలా తీర్చిదిద్దారు.

✦ పార్కింగ్‌కు ఇబ్బంది లేకుండా ప్రత్యేకంగా మరో రెండు సెల్లార్లు కేటాయించారు.

# సృజన కళ... భళా బాల

న్యూస్‌టుడే, మల్కాపురం



సృజనాత్మకతో ఆలోచిస్తే... సృష్టిలో ప్రతి వస్తువుతో ఓ కళారూపాన్ని తయారు చేయవచ్చు. ఆ కళారూపాలతో పరిసరాలను అందంగా తీర్చిదిద్దుకోవచ్చు. మల్కాపురం కేంద్రీయ విద్యాలయ ఆవరణలోకి అడుగు పెడితే అక్కడ మనకు అన్నీ ఇలాంటి దృశ్యాలే దర్శనమిస్తాయి. కేవీలో ఆర్ట్ టీచర్‌గా పని చేస్తున్న భావన తన సృజనాత్మక ఆలోచనలతో చిన్నారులకు శిక్షణ ఇస్తున్నారు. పనికి రాని వస్తువులను తీసుకుని చిన్నారులతో అందమైన కళాఖండాలను తయారు చేయించి... కేవీ ఆవరణలో ఇలా అలంకరించారు.



కళాఖండాన్ని తీర్చిదిద్దుతున్న విద్యార్థులు



రంగులద్దుతున్న ఆర్ట్ టీచర్ భావన





ఆకట్టుకునేలా చెట్టు, పూల కుండీలు...



ఆకర్షిస్తున్న కళా రూపాలు

# పదోతరగతి

## సాంఘికశాస్త్రం

### భారతదేశం - భౌగోళిక స్వరూపాలు

**ఒక మార్కు ప్రశ్నలు**

★ కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నకు జవాబివ్వండి.



ప్ర: దక్కన్ పీఠభూమి సరిహద్దులను రాయండి.

జ. ఉత్తరాన: సాత్పురా పర్వతాలు, దక్షిణాన: నీలగిరి పర్వతాలు, తూర్పున: తూర్పు కనుమలు; పశ్చిమాన: పశ్చిమ కనుమలు దక్కన్ పీఠభూమికి సరిహద్దులుగా ఉన్నాయి.

★ కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నకు జవాబివ్వండి.

**హిమాలయాలు - సమాంతర శ్రేణులు**

| | హిమాద్రి శ్రేణి | నిమ్న హిమాలయాలు | శివాలిక్ శ్రేణి |
|---|---|---|---|
| ఎత్తు | 6100 మీ. | 3700–4500 మీ. | 900 – 1100 మీ. |
| ఉనికి | హిమాలయాల్లో అన్నిటి కంటే ఉత్తరాన ఉంది. | హిమాద్రి, శివాలిక్ శ్రేణుల మధ్యలో ఉంది. | అన్నింటి కంటే దక్షిణాన ఉన్న శ్రేణి |

ప్ర: హిమాలయాల్లో ఎత్తయిన పర్వత శ్రేణి ఏది? దానికి ఉన్న మరో పేరేమిటి?

జ. 'హిమాద్రి శ్రేణి' హిమాలయాల్లో ఎత్తయిన పర్వత శ్రేణి. దీనికి మరోపేరు 'ఉన్నత హిమాలయాలు.'

★ పాఠ్యపుస్తకంలో అభ్యాసాల్లో ఇచ్చిన ప్రశ్నలను ఉన్నవి ఉన్నట్లుగా పబ్లిక్ పరీక్షల్లో ఇవ్వరు. వాటిలో చాలా తక్కువ శాతం ప్రశ్నలు మాత్రమే రావచ్చు. కాబట్టి ఇచ్చిన ప్రశ్నల స్వభావం తెలుసుకుని, జవాబులు రాయాలి.

★ ఒకే ప్రశ్నను వివిధ రూపాల్లో అడిగే అవకాశం ఉంది. జవాబు చదివే సమయంలోనే దానిపై రకరకాల ప్రశ్నలను తయారు చేసి పెట్టుకుంటే ఉపయుక్తంగా ఉంటుంది.

★ ఏ ప్రశ్నకు ఏ జవాబు రాయాలో, ఎలా రాయాలో తెలుసుకుని వాటిపై పట్టు సాధిస్తే పరీక్షలో ఎలాంటి ప్రశ్నకైనా తేలికగా జవాబు రాయగలుగుతారు.

# ప్రతిభ

# దేశంలో అత్యంత పొడవైన కాలువ..?



రచయిత
బొమ్మిడి నారాయణరావు
విషయ నిపుణులు

ప్ర: దేశంలో అత్యంత పొడవైన కాలువ ఏది? ఇది ఏ రాష్ట్రానికి నీరు అందిస్తుంది?

జ. దేశంలో అత్యంత పొడవైన కాలువ ఇందిరా గాంధీ కాలువ. ఇది ముఖ్యంగా రాజస్థాన్‌కు నీరు అందిస్తుంది.

ప్ర: శివాలిక్ పర్వతాలకు వివిధ ప్రాంతాల్లో ఉన్న పేర్లను తెలపండి.

జ. జమ్మూ ప్రాంతంలో జమ్మూ కొండలనీ, అరుణాచల్ ప్రదేశ్‌లో మిష్మి కొండలనీ, అసోంలో కచార్ అనీ పిలుస్తారు.

ప్ర: డూన్ అంటే ఏమిటి? ఉదాహరణ ఇవ్వండి.

జ. నిమ్న హిమాలయాలు, శివాలిక్ శ్రేణుల మధ్య ఉండే లోయలను స్థానికంగా 'డూన్'లు అంటారు

ఉదా: డెహ్రాడూన్.

ప్ర: 'భారతదేశం ద్వీపకల్పం' అనే పదాన్ని తరచూ ఎందుకు ఉపయోగిస్తారు?

జ. భారతదేశానికి మూడువైపులా నీరు ఉన్న కారణంగా, దక్షిణ భారతదేశాన్ని ఉద్దేశించి 'ద్వీపకల్పం' అనే పదాన్ని తరచూ ఉపయోగిస్తారు.

ప్ర: అండమాన్ నికోబార్ దీవుల్లో అగ్ని పర్వతాల వల్ల ఏర్పడిన దీవులేవి?

జ. నార్కొండం, బారెన్ దీవులు అగ్ని పర్వతాల వల్ల ఏర్పడ్డాయి.

ప్ర: ప్రపంచ పటంలో భారతదేశాన్ని గుర్తించాలంటే ఏయే అక్షాంశ, రేఖాంశాలు మనకు తెలియాలి?

జ. $8^{\circ}4' - 37^{\circ}6'$ ఉత్తర అక్షాంశాలు, $68^{\circ}7' - 97^{\circ}25'$ తూర్పు రేఖాంశాలు మనకు తెలిస్తే, ప్రపంచ పటంలో భారతదేశాన్ని సులభంగా గుర్తించవచ్చు.

ప్ర: రెండు నదుల మధ్య ప్రాంతాన్ని ఏమని అంటారు?

జ. రెండు నదుల మధ్య ప్రాంతాన్ని 'అంతర్వేది' అని అంటారు.

ప్ర: గోవా వెళితే మనకు తారసపడే తీర ప్రాంతమేది?


జ. గోవా వెళితే మనకు కొంకణ తీరం తారసపడుతుంది.

ప్ర: పూర్వాంచల్ పర్వతాలు అని వేటిని పిలుస్తారు?

జ. భారతదేశానికి తూర్పు సరిహద్దుగా ఉన్న హిమాలయాలను పూర్వాంచల్ పర్వతాలు అంటారు.

ప్ర: కింది చిత్రంలో పేర్కొన్న పగటి సమయాలను పరిశీలించి, వాటికి సంబంధించిన నగరాలను (ఢిల్లీ, లండన్) గడుల్లో రాయండి.

జ.




**నాలుగు మార్కుల ప్రశ్న**

ప్ర: 'భారతదేశంలోని మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు' - ఈ వాక్యాన్ని ఎలా సమర్థిస్తారు?

జ. హిమాలయ నదులైన గంగా, సింధూ, బ్రహ్మపుత్ర వాటి ఉప నదుల వల్ల విశాల ఉత్తర మైదానం ఏర్పడింది. హిమాలయాల నుంచి వచ్చే ఈ నదులు తెచ్చిన రకరకాల ఒండ్రుమట్టి వల్ల ఇది క్రమేపీ పూడుకుంటూ వచ్చింది. అందువల్ల ఇక్కడి నేలలు అధిక భూసారంతో ఉండి, ఎక్కువ దిగుబడిని ఇస్తాయి.

- పీఠభూమి ప్రాంతాలు అగ్నిపర్వత శిలలతో ఏర్పడ్డాయి. ఇవి ఉత్తర మైదాన ప్రాంతాలంత సారవంతమైనవి కావు.
- ఉత్తర మైదాన ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు. ఇవి ఎప్పుడూ నీటితో ఉంటాయి.
- దక్కన్ పీఠభూమి ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు కావు. ఇక్కడ రెండో పంటకు సాగు నీటి కోసం చెరువులు, బోరు బావులపై ఆధారపడవలసి వస్తుంది.
- మైదాన ప్రాంతాల్లో ఉన్న సౌకర్యాలు పీఠభూమి ప్రాంతాల్లో ఉండవు. అందువల్ల 'భారతదేశంలోని ఉత్తర మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు' అనే వాక్యాన్ని నేను సమర్థిస్తాను.

**ముఖ్యమైన ప్రశ్నలు**

1) తూర్పు, పశ్చిమ తీర మైదాన ప్రాంతాల మధ్య పోలికలు, తేడాలను రాయండి.
2) హిమాలయాలు భారతదేశానికి ఏ విధంగా ఉపయోగపడుతున్నాయి?
3) భాబర్, టెరాయిల మధ్య తేడాలను రాయండి.

# BANK EXAMS

## General Awareness

# Sovereign Gold Bonds issued by..



Writer:
A. Veeraswami
Subject Expert

**1.** Sovereign Gold Bond 2017 – 2018 Series II issued as per the announcement of RBI on 6 July 2017. These bonds issued by RBI on behalf of .......
1) SBI 2) World Bank
3) Muthoot Finance
4) Government of India 5) SEBI

**2.** The SGB (Sovereign Gold Bond) issued to the buyers on .......
1) 23 July 2) 31 July 3) 1 August
4) 13 July 5) 28 July

**3.** The RBI sold the SGB to buyers through .....
1) banks 2) designated Post Offices
3) recognized Stock Exchanges
4) Stock Holding Corporation of India Limited (SHCIL) 5) All of above

**4.** The person / entity eligible to buy SGB Bonds is / are ........
1) Individuals 2) HUFs 3) Trusts
4) Universities and Charitable Institutions
5) All of above

**5.** SGB will be denominated in multiples of gram(s) of gold with a basic unit of ........
1) 3 grams 2) 8 grams 3) 10 grams
4) 1 gram 5) 12 grams

**6.** Under the Sovereign Gold Bond 2017 - 18 Series II, instead of buying physical gold, Indian residents can buy the Gold Bonds. These Bonds would be issued for the term of 8 years with exit option from ........
1) 5th year 2) 1st year 3) 4th year
4) 2nd year 5) 3rd year

**7.** Maximum amount of gold that can be subscribed by person / HUF per fiscal year under SGB scheme as announced on 26 July 2017 is ........
1) 100 gms 2) 1000 gms 3) 4000 gms
4) 2000 gms 5) 250 gms

**8.** Maximum amount of gold that can subscribe by trust and similar entities in SGB scheme as per the notification given by the government is ........
1) 50 kgs 2) 80 kgs 3) 20 kgs
4) 40 kgs 5) 30 kgs

**9.** Wrong statement regarding SGB (Sovereign Gold Bond) scheme is ........
1) Bonds are eligible for conversion into DEMAT form
2) Bonds will be tradable on stock exchanges
3) the interest accrued on Gold Bonds shall not be taxable under Income Tax Act,1961
4) Capital gains tax arising on redemption of SGB to an individual has been exempted
5) KYC (Know Your Customer) compulsory to buy

**10.** Under the Sovereign Gold Bonds 2017-18 Series Scheme, investors earn interest rate up to ........ payable semi-annually on the initial value of investment.
1) 2.50 % per annum 2) 1.50 % per annum
3) 8.50 % per annum 4) 4.50 % per annum
5) 7.50 % per annum

**11.** SGB can be used as collateral for loans and for this purpose LTV ratio is to be set equal to ordinary gold loan mandated by the RBI from time to time. In this context, LTV stands for ........
1) LIBOR-to-value 2) linked-to-value
3) liability-to-value 4) loan-to-value
5) locker rent-to-value

**12.** On 6 July 2017, RBI released Compendium of Guidelines for Small Finance Banks - Financial Inclusion and Development. As per it, Small Finance Banks required to open at least ........ of its branches in unbanked rural centers
1) 5% 2) 40% 3) 50% 4) 15% 5) 25%

**13.** Small Finance Banks required to extend 75% of its ANBC to priority sector. In this context, ANBC stands for ........
1)Average Net Bank Credit
2)Adjusted Net Batch Credit
3) Adjusted Nil Bank Credit
4) Adjusted Net Bank Credit
5) Allotment Net Bank Credit

**14.** Total Agricultural advances must be ........ of ANBC given by Small Finance Banks
1) 24% 2) 60% 3) 15% 4) 32% 5) 18%

**15.** Within the 18 percent target for Agriculture, a target of ........ of ANBC is prescribed for Small and Marginal Farmers by Small Banks.
1) 4% 2) 6% 3) 8% 4) 2% 5) 1%

**16.** Advances to weaker sections is the part of Priority Sector holding. What percentage of ANBC must be given to weaker section people by the Small Finance Banks (SFB)?
1)10% 2) 20% 3) 25% 4) 15% 5) 12%

**17.** A target of ........ percent of ANBC must be given to micro enterprises as part of Priority Sector Lending by SFBs.
1) 7.5% 2) 10.5%
3) 6.8% 4) 8.2% 5)10.5%

**18.** Operating Guidelines for Small Finance banks issued by RBI on 6 October 2016. The guidelines for Licensing of Small Finance Banks earlier passed by RBI on...
1) 1 June 2016 2) 26 February 2016
3) 1 February 2014 4) 21 December 2015
5) 27 November 2014

**19.** Minimum Capital Requirement for Small Finance Banks is ........ as per the guide lines issued on 6 October 2016.
1) 9% 2) 10% 3) 15% 4) 21% 5) 11.5%

**20.** Tier 1 common capital ratio is a measurement of a bank's core equity capital compared with its total risk-weighted assets that signifies a bank's financial strength. As per operating guidelines, for Small Finance Banks, the Common Equity Tier 1 is ........ ?
1) 7% 2) 8.5% 3) 10% 4) 9.8% 5) 6%

**21.** The Minimum paid-up equity capital for small finance banks shall be.....?
1) Rs.1,000 crore
2) Rs.5,000 crore 3) Rs.500 crore
4) Rs.10 crore 5) Rs.100 crore

**Key**

| | | | | |
|---|---|---|---|---|
| 1-4 | 6-1 | 11-4 | 16-1 | 21-5. |
| 2-5 | 7-3 | 12-5 | 17-1 | |
| 3-5 | 8-3 | 13-4 | 18-5 | |
| 4-5 | 9-3 | 14-5 | 19-3 | |
| 5-4 | 10-1 | 15-3 | 20-5 | |



# ఒక్కో మెట్టు.. ఆధ్యాత్మిక రాగం పలికేట్టు!

అప్పన్న మెట్ల మార్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలన్న నిర్ణయాన్ని దేవస్థానం అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్‌గజపతిరాజు గతంలోనే ప్రస్తావించారు. ఆయన సూచనల మేరకు రాష్ట్ర దేవాదాయ శాఖ అనుమతులతో దేవస్థానం అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. రూ. 8 కోట్ల వ్యయంతో శతాబ్దాలనాటి మెట్లమార్గాన్ని విస్తరించే పనులకు శ్రీకారం చుట్టారు. మార్గ మధ్యలో ఉన్న వృక్షాలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా నిర్మాణం చేపట్టనున్నారు. ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఉన్న పాత భవనాలు తొలగించి దారిని వెడల్పు చేసి వాటి స్థానంలో అదే రాతితో తిరిగి భవనాలు నిర్మించనున్నారు.

**రూ. 8 కోట్లతో అభివృద్ధికి శ్రీకారం**

**సింహాచలం అప్పన్న దర్శనార్థం నిత్యం వేలాది మంది భక్తులు కొండకు వస్తుంటారు. ఇక్కడ ఆలయానికే కాదు మెట్ల మార్గానికీ ఎంతో ప్రాధాన్యం ఉంది. శతాబ్దాల చరిత్ర ఉన్న ఈ మార్గంలో నడిచి ఎంతోమంది స్వామివారిని ప్రసన్నం చేసుకుంటారు. అందుకే భక్తుల సౌకర్యార్థం ఆ మార్గాన్ని అభివృద్ధి చేసేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.**

**న్యూస్‌టుడే, సింహాచలం**

**అప్పన్న మెట్ల మార్గానికి మహర్దశ**

## ఆధ్యాత్మిక నేపథ్యం

శతబ్దాలనాటి అప్పన్న కొండ మెట్ల మార్గానికి ఎంతో ఆధ్యాత్మిక నేపథ్యం ఉంది. పూసపాటి వంశీయులు పీవీజీ హయంలో 1938లో ఈ మార్గాన్ని నిర్మించారు. అంతకు ముందు జానపదులు దీనిని మేకల దారిగా పిలిచేవారు. భక్తులు మెట్లను సాక్షాత్తు అప్పన్న స్వామి పాదాలుగా భావిస్తారు. అందుకే ప్రతిమెట్టుకు పసుపుకుంకుమలు పెట్టి పూజిస్తారు. మరికొందరు మార్గానికి ఇరువైపులా ఉన్న ప్రహరీపై దీపాలు వెలిగించి భక్తిని చాటుకుంటారు. అప్పన్న స్వామికి ఏడాది పొడవునా జరిగే ఉత్సవాల్లో తెప్పోత్సవం, జమ్మివేట, మకరవేట, డోలా పౌర్ణమి సమయాల్లో స్వామివారు ఈ మార్గంలోనే సింహగిరి నుంచి దిగువకు వేంచేస్తారు. గిరి ప్రదక్షిణ ఉత్సవం నాడు భక్తులు తొలి పావంచా వద్ద కొబ్బరికాయ కొట్టి గిరి తిరగడం ఆనవాయితీగా వస్తుంది.

## ప్రకృతికే ప్రాధాన్యం



**15 అడుగుల వెడల్పుతో ఉన్న మార్గాన్ని 35 అడుగులకు విస్తరించనున్నారు.**

**★ మెట్ల మార్గంలో ప్రస్తుతం ఉన్న మూడు విశ్రాంతి షెల్లర్లను అందంగా తీర్చిదిద్దడమే కాకుండా శీతల పానీయాలు విక్రయించే ఏర్పాట్లు చేయనున్నారు. మార్గాన్ని విస్తరించిన తర్వాత ఇరువైపులా ప్రహరీ నిర్మించడంతో పాటు పలు వృక్ష, పుష్ప జాతుల మొక్కలు పెంచే పనులు ఇప్పటికే ప్రారంభించారు.**

## ఇలా చేస్తే బాగుంటుంది..!

మెట్ల మార్గం విస్తరణతో పాటు దారి పొడవునా తాగునీటి కుళాయిలు, తిరుమల మెట్లమార్గంలో మాదిరిగా ఎండవానల నుంచి రక్షణ పొందేందుకు ఫైబర్ కప్పు ఏర్పాటు చేస్తే బాగుంటుందని భక్తులు అభిప్రాయ పడుతున్నారు. గతంలో ఈ మార్గంలో జంతువులు సంచరించిన సంఘటనలు దృష్టిలో పెట్టుకుని ఇరువైపులా రక్షణ కంచె ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



సహజ సిద్ధంగా ఏర్పడిన చాకిధార, ఆకాశధార జలపాతాల సవ్వడులను భక్తులు అనుభూతి పొందేలా నీటిని పైపు మార్గంలో కాకుండా రాతి కాలువలు నిర్మించి పంపించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

## త్వరలో పనులు ప్రారంభిస్తాం

కొండమెట్ల మార్గం విస్తరణ పనులు త్వరలోనే ప్రారంభిస్తాం. ఇందుకు సంబంధించిన టెండర్లు ఈనెల 28న విడుదల చేస్తాం. అనంతరం వాటిని దేవాదాయ శాఖ కమిషనర్ ఆమోదం కోసం పంపిస్తాం. అనుమతి రాగానే పనులు ప్రారంభిస్తాం. వచ్చే గిరి ప్రదక్షిణం నాటికి పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

– కె.రామచంద్రమోహన్, ఈవో, సింహాచలం దేవస్థానం



మెట్ల మార్గంలో వెళ్లే భక్తులు ముందుగా తొలి పావంచా వద్ద కొబ్బరికాయ కొట్టి నడక ప్రారంభిస్తారు. అందుకే రూ. 60 లక్షలతో అక్కడ ఉన్న పాత పెంకుల షెడ్డును తొలగించి రాతి కట్టడంతో నిర్మాణం చేపట్టారు.

**మెట్ల మార్గం**

| | | | |
|---|---|---|---|
| 15 అడుగులు | 1050 | 1 కిలోమీటరు | 2000 -3000 |
| ప్రస్తుత వెడల్పు | మొత్తం మెట్లు | మెట్ల మార్గం పొడవు | నిత్యం కాలినడకన వెళ్లే భక్తులు |

# మరో 12 మందికి శ్రీముఖాలు

**★ కలెక్టరేట్‌కు సిట్ సిఫార్సు ★ ఇద్దరు అధికారుల విచారణ**

వన్‌టౌన్, న్యూస్‌టుడే: భూ దస్త్రాల తారుమారు వ్యవహారంలో మరో 12 మంది అధికారులు, ఉద్యోగులపై శాఖాపరమైన విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) సిఫారసు చేసింది. ఇప్పటివరకు విచారణ పూర్తయిన దస్త్రాల్లో అక్రమాలకు కీలకంగా ఉన్న 70 వరకు దస్త్రాలను కలెక్టర్‌కు పంపింది. అక్రమాల తీవ్రతను బట్టి కొంతమందిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిఫార్సు చేస్తోంది. మరికొందరు ఉద్యోగులు, తహసిల్దార్లు, ఇతర సిబ్బందిపై శాఖాపరమైన విచారణ చేపట్టాలని సిఫార్సు చేస్తోంది. ఇంత వరకు ఇద్దరు విశ్రాంత తహసిల్దార్లకు జిల్లా యంత్రాంగం షోకాజ్ నోటీసులను జారీ చేసింది. తొలివిడతగా అందిన సిఫార్సు దస్త్రాల్లో దాదాపు 28 మంది బాధ్యులున్నట్టు గుర్తించారు. ఉన్నతాధికారులు మండలాల వారీగా వివరాలను రప్పిస్తున్నారు. పూర్వకాలం నాటి దస్త్రాలను సైతం పరిశీలించాల్సి రావడంతో ఆ సమాచారం రావడం కొంత ఆలస్యమవుతోంది. గత రెండు రోజుల వ్యవధిలో మరికొన్ని దస్త్రాలను సిట్ కలెక్టరేట్‌కు పంపింది. ఆయా దస్త్రాల్లో 12 మందిపై విచారణ జరిపి శాఖాపరమైన చర్యలను తీసుకోవాలని సూచించింది. దీంతో ఆయా మండలాలకు మళ్లీ లేఖలను పంపి బాధ్యుల వివరాలను తెలియచేయాలని కలెక్టరేట్ అధికారులు కోరినట్లు సమాచారం. తాజా సిఫార్సులతో శ్రీముఖాలు అందుకొనే వారి సంఖ్య 40కు చేరే అవకాశం ఉంది. ఇంకో వైపు క్రిమినల్ కేసులు నమోదు చేయొద్దని రెవెన్యూ ఉద్యోగుల సంఘం కోరుతున్న నేపథ్యంలో తదుపరి చర్యలపై కలెక్టరేట్ అధికారులు తర్జన భర్జన పడుతున్నారు.

**ఇద్దరు అధికారుల విచారణ?:** విశాఖ రూరల్ మండల తహసిల్దార్‌గా పని చేసి ఉప కలెక్టర్‌గా సీఆర్‌డిఎలో పనిచేస్తున్న ఒక అధికారి, విశాఖ ఆర్డీవోగా పనిచేసి కృష్ణా జిల్లాలో పనిచేస్తున్న మరో అధికారిని సిట్ పిలిచి విచారించినట్లు తెలిసింది. ఒక నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం జారీ అంశంలో వారిద్దరినీ విచారించారు. వీరికి 12 ప్రశ్నలతో కూడిన పత్రం అందచేసి, సమాధానాలను రాబట్టడమే కాకుండా ఎన్‌ఓసి జారీ సమయంలో ఏమైనా ఒత్తిళ్లు వచ్చాయా అనే అంశంపై కూడా ఆరా తీసినట్లు తెలిసింది. మొత్తం 15 ఎన్‌ఓసిలపై విచారణ కొలిక్కి వచ్చిన నేపథ్యంలో వాటి జారీ సమయంలో పని చేసిన అధికారుల నుంచి సిట్ మరింత సమాచారం రాబెడుతోంది. రానున్న కాలంలో మరికొంత మంది అధికారులను ప్రశ్నించనున్నట్లు తెలిసింది.

# నగదు రహిత విద్యుత్ బిల్లుల చెల్లింపుపై అవగాహన



సిబ్బందికి అవగాహన కలగజేస్తున్న సీఎండీ ఎంఎంనాయక్, పక్కన డైరెక్టర్లు

గురుద్వారా: విద్యుత్ బిల్లులను చెల్లించేందుకు ఏపీఈపీడీసీఎల్ బిల్లింగ్ వ్యవస్థతో అనుసంధానమైన బీహెచ్ఐఎం - యూపీఐ, భారత్‌క్యూఆర్ యాప్‌లకు విస్తృత ప్రచారం కల్పించాలని సంస్థ సిబ్బందికి సీఎండీ ఎంఎం నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం గురుద్వారా దరి కార్పొరేట్ కార్యాలయంలో ఏటీసీ భవనంలో సంస్థ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఉభయ గోదావరి జిల్లాలకు సంబంధించి ఈఆర్‌వో, రెవెన్యూ, క్యాషియర్లకు ఇచ్చిన శిక్షణలో సీఎండీ మాట్లాడారు. విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలందించేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. సులభతరంగా, సమయం వృథా కాకుండా విద్యుత్ బిల్లులను చెల్లించే విధానాల్ని వినియోగదారులకు తెలియజేయాలన్నారు. భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు చెల్లింపులు వంద శాతం నగదు రహితంగా జరగాలనే ఉద్దేశంతో ఈ యాప్‌లను ప్రారంభించామన్నారు. వీటిని వినియోగదారులు వినియోగించుకునే విధంగా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ శిక్షణ తరగతుల్ని ఏవో, ఏఏవో, జేఏవో కిందిస్థాయి సిబ్బంది వరకు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ యాప్‌లను వినియోగించుకునే విధానాలపై సందేహాలున్న వినియోగదారులు సంస్థ కాల్‌సెంటర్ నెంబర్ 1912కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవాలన్నారు. డైరెక్టర్లు టీవీఎస్ చంద్రశేఖర్, సీజీఎం శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బీమా కార్డులతో జర్నలిస్టులకు భరోసా: మంత్రి గంటా

ఎం.వి.పి.కాలనీ: ప్రమాద బీమా కార్డులతో జర్నలిస్టులకు చాలావరకు భరోసా లభిస్తుందని మంత్రి గంటా శ్రీనివాసరావు కోరారు. మంగళవారం వీజేఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన జర్నలిస్టులకు ప్రమాద బీమా కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రూ.198 ప్రీమియం చెల్లించిన వారికి (ఒక్కొక్కరికి) రూ. 10 లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. త్వరలోనే అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు, ఇళ్లను కేటాయించే ఆలోచన చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వీజేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, కార్యదర్శి ఎస్.దుర్గారావు, జిల్లా పౌరసంబంధాల డిప్యూటీ డైరెక్టర్ మణిరామ్‌తోపాటు, ఏపీఆర్వో శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్టు ప్రమాద బీమా కార్డులను ఆవిష్కరిస్తున్న మంత్రి గంటా

# ఉద్యోగాలు Jobs



## భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్

బెంగళూరులోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ టెక్నికల్ అప్రెంటిసెస్ (డిప్లొమా హోల్డర్లు) పోస్టుల భర్తీకి వాక్- ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనుంది.

- ✦ ఖాళీలు: టెక్నీషియన్ అప్రెంటిసెస్ - 310.
- ✦ వ్యవధి: ఏడాది.
- ✦ విభాగాలు: ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్/ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్/ మెకానికల్ ఇంజినీరింగ్/ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్/ సివిల్ ఇంజినీరింగ్/ మెకానికల్ ఇంజినీరింగ్.
- ✦ అర్హత: సంబంధిత విభాగంలో (2015 తర్వాత) డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
- ✦ వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 18 నుంచి 27 సంవత్సరాల మధ్య ఉండాలి. ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు, ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్లు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.
- ✦ స్టయిపెండ్: నెలకు రూ.4000 చెల్లిస్తారు.
- ✦ ఎంపిక: 21 ఆగస్టు నుంచి 31 ఆగస్టు వరకు నిర్వహించే ఇంటర్వ్యూల ఆధారంగా.
- ✦ ఇంటర్వ్యూ వేదిక: భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, ఎలక్ట్రానిక్స్ డివిజన్, మైసూరు రోడ్, బెంగళూరు - 560026.
- ✦ అర్హులైన అభ్యర్థులు పూర్తి వివరాలతో ఇంటర్వ్యూకి హాజరుకావొచ్చు.

చివరి తేదీ: ***31 ఆగస్టు***

వెబ్‌సైట్: **www.bheledn.com**

## ఇస్రోలో ఖాళీలు

మహేంద్రగిరి (తమిళనాడు)లో ఇస్రోకి చెందిన ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ ట్రేడ్ అండ్ టెక్నీషియన్ అప్రెంటీస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ మొత్తం ఖాళీలు: 139 (ట్రేడ్ అప్రెంటీస్ - 80, టెక్నీషియన్ అప్రెంటీస్ - 59)
- ✦ అర్హత: పదోతరగతితోపాటు సంబంధిత ట్రేడ్/ బ్రాంచ్‌లో ఐటీఐ/ ఇంజినీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
- ✦ వయసు: 35 ఏళ్లకు మించకూడదు.
- ✦ ఎంపిక: అకడెమిక్ మెరిట్ ఆధారంగా.
- ✦ దరఖాస్తు: వెబ్‌సైట్‌లో సూచించిన నమూనాలో పూర్తి వివరాలు జత చేసి పంపాలి.
- ✦ చిరునామా: ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ (ఐపీఆర్‌సీ), మహేంద్రగిరి, తిరునల్వేలి జిల్లా, తమిళనాడు

✦ చివరి తేదీ: ***2 సెప్టెంబరు***

✦ వెబ్‌సైట్: **www.iprc.gov.in**

## ఐఐటీ, మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వివిధ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ మొత్తం ఖాళీలు: 32.
- ✦ రిజిస్ట్రార్ - 1.
- ✦ సిస్టమ్స్ ఇంజినీర్ - 1.
- ✦ సెక్యూరిటీ ఆఫీసర్ - 1.
- ✦ జూనియర్ ఇంజినీర్ - 3.
- ✦ స్టాఫ్ నర్స్ - 4
- ✦ జూనియర్ టెక్నీషియన్ - 12.
- ✦ జూనియర్ అసిస్టెంట్ - 10.
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్ దరఖాస్తులు 8 సెప్టెంబరు వరకు అందుబాటులో ఉంటాయి.
- ✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: 15 సెప్టెంబరు

వెబ్‌సైట్: **www.iitm.ac.in**

**మరింత విద్యా ఉద్యోగ సమాచారం కోసం చూడండి..**

**www.eenadupratibha.net**

### ముఖ్యమైన తేదీలు

- ★ హార్టిసెట్ - 2017కు దరఖాస్తు చేయడానికి: *31* ఆగస్టు
- ★ ఇస్రోలో అప్రెంటీస్ ఖాళీలకు దరఖాస్తు చేయడానికి: *2* సెప్టెంబరు
- ★ దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డులోని ఖాళీలకు: *15* సెప్టెంబరు
- ★ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు దరఖాస్తు చేయడానికి: *4* సెప్టెంబరు

# ప్రతిభ

# ఇస్రోలో అప్రెంటీస్‌లు...

## దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు

దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు పలు విభాగాల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ మొత్తం ఖాళీలు: 15116
- ✦ జూనియర్ ఇంజినీర్ (సివిల్ - 70, మెకానికల్ - 15)
- ✦ పట్వారీ - 140
- ✦ లీగల్ అసిస్టెంట్ - 13
- ✦ స్పెషల్ ఎడ్యుకేటర్ - 1540
- ✦ ప్రైమరీ టీచర్ - 4366
- ✦ స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ - 496
- ✦ అసిస్టెంట్ టీచర్ (నర్సరీ - 320, ప్రైమరీ - 1394)
- ✦ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ - 919
- ✦ డ్రాయింగ్ టీచర్ - 295
- ✦ డొమెస్టిక్ సైన్స్ టీచర్ - 199
- ✦ పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (పీజీటీ): హోమ్‌సైన్స్ - 114, ఫిజికల్ ఎడ్యుకేషన్ - 160, ఫైన్ ఆర్ట్ - 30, మ్యూజిక్ - 1, బయాలజీ - 15, కెమిస్ట్రీ - 21, కామర్స్ - 28, ఎకనామిక్స్ - 32, ఇంగ్లిష్ - 156, హిందీ - 179, హిస్టరీ - 205, పొలిటికల్ సైన్స్ - 203, సంస్కృతం - 48, జాగ్రఫీ - 69, మ్యాథ్స్ - 20, ఫిజిక్స్ - 18, పంజాబీ - 3, ఉర్దూ - 2, అగ్రికల్చర్ - 1, సోషియాలజీ - 83.
- ✦ ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (టీజీటీ): ఇంగ్లిష్ - 678, మ్యాథ్స్ - 610, నేచురల్ సైన్స్ - 416, సోషల్ సైన్సెస్ - 603, బెంగాలీ - 1, హిందీ - 422, పంజాబీ - 214, సంస్కృతం - 254, ఉర్దూ - 213.
- ✦ ఎడ్యుకేషనల్ అండ్ ఒకేషనల్ గైడెన్స్ కౌన్సెలర్ - 432
- ✦ మ్యూజిక్ టీచర్ - 46
- ✦ దరఖాస్తు: 25 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
- ✦ ఎంపిక: రాతపరీక్ష (టైర్ - 1, టైర్ - 2) ఆధారంగా.

✦ చివరి తేదీ: ***15 సెప్టెంబరు***

వెబ్‌సైట్: **dsssonline.nic.in**

## బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ ఖాళీలు: రిస్క్ మేనేజ్‌మెంట్ ఆఫీసర్స్ - 7 (క్రెడిట్ రిస్క్ - 3, ఆపరేషనల్ రిస్క్ - 2, మార్కెట్ రిస్క్ - 2)
- ✦ అర్హత: ఏదైనా డిగ్రీతోపాటు ఎంబీఏ/ సీఏ/ ఐసీడబ్ల్యూఏ
- ✦ వయసు: 30 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలి.
- ✦ **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కింది పోస్టులను కూడా భర్తీ చేయనుంది.**
- ✦ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్‌వో) - 1. సీఏ ఉత్తీర్ణతతోపాటు 15 ఏళ్ల అనుభవం అవసరం.
- ✦ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ (సీటీవో) - 1. ఇంజినీరింగ్ డిగ్రీ లేదా ఎంసీఏ ఉత్తీర్ణులైనవారు అర్హులు. అనుభవం ఉండాలి.
- ✦ ప్రిన్సిపల్ - స్టాఫ్ ట్రెయినింగ్ కాలేజ్ - 1. ఎకనామిక్స్/ కామర్స్‌లో పీజీ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఎంబీఏ (ఫైనాన్స్)/ పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్ దరఖాస్తులు 2 సెప్టెంబరు వరకు అందుబాటులో ఉంటాయి.
- ✦ ఎంపిక: రాతపరీక్ష/ పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.
- ✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: 12 సెప్టెంబరు
- ✦ చిరునామా: ది అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (ఐఆర్ అండ్ హెచ్‌ఆర్‌డీ), బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లోక్‌మంగల్, 1501, శివాజీ నగర్, పుణె - 411 005

✦ వెబ్‌సైట్: **www.bankofmaharashtra.in**

## టీచింగ్ పోస్టులు

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిస్) టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ మొత్తం ఖాళీలు: 16
- ✦ టీచింగ్ - 9. ప్రొఫెసర్ - 1, అసోసియేట్ ప్రొఫెసర్ - 3, అసిస్టెంట్ ప్రొఫెసర్ - 5

అర్హత: 55 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో పీజీతోపాటు పీహెచ్‌డీ, బోధన/ రిసెర్చిలో అనుభవం అవసరం.

**నాన్ టీచింగ్ పోస్టులు: 7**

- ✦ సైకియాట్రిక్ సోషల్ వర్కర్ - 1, డేటా ఎంట్రీ ఆపరేటర్ - 1, స్టెనోగ్రాఫర్ - 5.
- ✦ ఎంపిక: రాతపరీక్ష/ ఇంటర్వ్యూ ఆధారంగా.
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

✦ చివరి తేదీ: ***31 ఆగస్టు***

వెబ్‌సైట్: **www.tiss.edu**

## మేనేజ్‌మెంట్ ట్రెయినీలు

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ మేనేజ్‌మెంట్ ట్రెయినీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ ఖాళీలు: 36
- ✦ మేనేజ్‌మెంట్ ట్రెయినీ (హెచ్‌ఆర్) - 12. అర్హత: 60 శాతం మార్కులతో ఎంబీఏ/ పీజీ డిగ్రీ లేదా పర్సనల్ మేనేజ్‌మెంట్ అండ్ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్‌ఆర్ లో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
- ✦ మేనేజ్‌మెంట్ ట్రెయినీ (మార్కెటింగ్) - 24. అర్హత: 60 శాతం మార్కులతో ఎంఎస్సీ (అగ్రికల్చర్) లేదా తత్సమాన అర్హత అవసరం. లేదా మార్కెటింగ్/ అగ్రిబిజినెస్ మార్కెటింగ్/ ఇంటర్నేషనల్ మార్కెటింగ్/ రూరల్ మేనేజ్‌మెంట్‌లో ఎంబీఏ/ పీడీడీబీఎం ఉత్తీర్ణులై ఉండాలి.
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
- ✦ ఎంపిక: ఆన్‌లైన్ రాతపరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.

✦ చివరి తేదీ: ***6 సెప్టెంబరు***

వెబ్‌సైట్: **www.nationalfertilizers.com**

# ప్రవేశాలు

## హార్టిసెట్ - 2017

హైదరాబాద్‌లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర హార్టికల్చరల్ యూనివర్సిటీ 2017 - 18 విద్యాసంవత్సరానికి బీఎస్సీ హార్టికల్చర్ డిగ్రీలో ప్రవేశానికి నిర్వహించే 'హార్టిసెట్ - 2017' కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

- ✦ సీట్ల సంఖ్య: 23.
- ✦ అర్హత: హార్టికల్చర్ డిప్లొమా కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.
- ✦ వయసు: 31 డిసెంబరు 2017 నాటికి 17 నుంచి 25 సంవత్సరాల మధ్య వయసున్నవారై ఉండాలి.
- ✦ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
- ✦ పూర్తి చేసిన దరఖాస్తుకు కంప్ట్రోలర్, ఎస్‌కేఎల్‌టీఎస్‌హెచ్‌యూ, రాజేంద్రనగర్, హైదరాబాద్ పేరిట చెల్లేలా తీసిన రూ.750 డీడీ (ఎస్సీ/ ఎస్టీ/ పీహెచ్ అభ్యర్థులు రూ.350) జత చేసి పంపాలి.
- ✦ పరీక్ష తేదీ: 18 సెప్టెంబరు

✦ చివరి తేదీ: 31 ఆగస్టు

వెబ్‌సైట్: **www.skltshu.ac.in**

# అసిస్టెంట్ ప్రొఫెసర్లు

**హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం 224 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.**

- ✦ అగ్రికల్చర్ - 186 (6 లైబ్రరీ సైన్స్ పోస్టులతో కలిపి).

అర్హత: అగ్రికల్చరల్ ఎకనామిక్స్/ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్/ అగ్రికల్చరల్ మైక్రోబయాలజీ/ ఆగ్రోనమీ/ క్రాప్ ఫిజియాలజీ/ ఎంటమాలజీ/ జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్/ హార్టికల్చర్/ ప్లాంట్ పాథాలజీ/ ప్లాంట్ మాలిక్యులర్ బయాలజీ అండ్ బయోటెక్నాలజీ/ సీడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ/ సాయిల్ సైన్స్ అండ్ అగ్రికల్చరల్ కెమిస్ట్రీ/ స్టాటిస్టిక్స్ అండ్ మ్యాథమెటిక్స్‌లో నాలుగేళ్ల బ్యాచిలర్స్ డిగ్రీ, కనీసం 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్)లో అర్హత సాధించి ఉండాలి.

లైబ్రరీ సైన్స్ పోస్టులకు లైబ్రరీ సైన్స్/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ డాక్యుమెంటేషన్ సైన్స్‌లో 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత లేదా తత్సమాన అర్హత అవసరం.

- ✦ అగ్రికల్చరల్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ - 22, హోమ్‌సైన్స్ - 16.
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో 20 సెప్టెంబరు వరకు.

✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: **29 సెప్టెంబరు**

- ✦ **హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ బ్యాక్‌లాగ్ (ఎస్సీ, ఎస్టీ) పోస్టులను కూడా భర్తీ చేయనుంది.**
- ✦ ఖాళీలు: అగ్రికల్చర్ - 10, అగ్రికల్చర్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ - 5, హోమ్ సైన్స్ - 3
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో 12 సెప్టెంబరు వరకు.



✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: ***29 సెప్టెంబరు***

వెబ్‌సైట్: **www.pjtsau.ac.in**

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.**


- ✦ ఖాళీలు: అసిస్టెంట్ ప్రొఫెసర్లు (బ్యాక్‌లాగ్ - 178, రెగ్యులర్ - 20)
- ✦ విభాగాలు: అనాటమీ, ఫిజియాలజీ, ఫార్మకాలజీ, మైక్రోబయాలజీ, ఎమర్జెన్సీ మెడిసిన్, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్.
- ✦ అర్హత: సంబంధిత విభాగంలో ఎండీ, ఎంఎస్, ఎండీఎస్, డీఎం, ఎంసీహెచ్, డీఎన్‌బీ, పీహెచ్‌డీ లేదా తత్సమాన అర్హత అవసరం.
- ✦ వయోపరిమితి: 1 జులై 2017 నాటికి 40 సంవత్సరాలకు మించకూడదు.
- ✦ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

✦ చివరి తేదీ: ***4 సెప్టెంబరు***

వెబ్‌సైట్: **dme.ap.nic.in**

మూడున్నర దశాబ్దాల నాటి గాజువాక హౌస్‌కమిటీ భూముల సమస్యకు పరిష్కారం సూచిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జీవో నంబరు-301ని తెరపైకి తీసుకొచ్చింది. దాని ఆధారంగా అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందజేశారు. ఇన్నాళ్లకు మోక్షం కలిగిందని భూబాధితులు ఓ వైపు సంతోషిస్తున్నా.... మరో వైపు జీవోలో ఉన్న నిబంధనలు పంటి కింద రాళ్లుగా తగలడంతో కాస్త అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. అసలు జీవోలో ఏముంది...?, ఇచ్చిన పట్టాలకు విలువ ఎంత ఉంది..? లబ్ధిదారులకు ఒనగూరిన ప్రయోజనాలు... తదితర అంశాలిలా ఉన్నాయి.





గాజువాక హౌస్‌కమిటీ నివాసాలు

న్యూస్‌టుడే, గాజువాక

## జీవోలో షరతులు ఇవీ

★ ఈ జీవో ప్రకారం పట్టా పొందిన వారు ఐదేళ్ల వరకు ఇతరులకు బదిలీ చేసుకునే వీల్లేదు.
★ ఈలోపు ఆ స్థలాన్ని అమ్మినా, కొనుగోలు చేసినా చెల్లదు.
★ ఐదేళ్ల తర్వాతనే బదిలీకి వెసులుబాటు కల్పించారు. ★ హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న ఇనాందారులు వేసిన రిట్ పిటీషన్ నంబరు- 6639/2003ను పట్టాలో పొందుపరచడంతో.... లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



తహసిల్దార్ కార్యాలయంలో లబ్ధిదారుల సందడి

## ప్రతిపక్షాల డిమాండ్లు

★ జీవో నెంబరు-301 ప్రకారంగా ఇచ్చిన పట్టాల్లోని షరతులను తొలగించి... జిల్లా కలెక్టర్ నేతృత్వంలో అధీకృత పట్టాలు ఇవ్వాలి. పట్టాల బదలాయింపునకు అయిదేళ్ల గడువు ఎత్తివేయాలి.
★ పట్టాలు పొందిన వారు బ్యాంకు రుణం పొందడానికి, ఆస్తిని అమ్ముకోవడానికి హక్కు కల్పించాలి. ★ గాజువాక రెవెన్యూ గ్రామంలోని నిర్మాణాలనే కాకుండా 1000 చ.గ.లోపు అర్బన్ ల్యాండ్ సీలింగ్ పరిమితికి లోబడి ఉన్న ఖాళీ స్థలాలను క్రమబద్ధీకరించాలి. ★ గాజువాకలో నిర్మాణం జరిగిన ఇళ్లు, భవనాలు తదితర నిర్మాణాలను బిల్డింగ్ రెగ్యులరైజేషన్ స్కీం (బీఆర్ఎస్) ద్వారా ప్లాన్ మంజూరు చేయాలి.
★ హౌస్‌కమిటీలోని నిర్మాణాలకు కన్వేయన్స్ డీడ్ (అధీకృత పట్టా) ఇవ్వాలని జీవోలో ఉన్నప్పటికీ ఆ క్లాజ్‌ను పట్టాలో చేర్చలేదు.

# జీవో నంబరు-301లో ఏముంది...?

అయోమయంలో గాజువాక భూ బాధితులు

ఆందోళనక్కర్లేదంటున్న ప్రభుత్వం



గాజువాకలో 900 ఎకరాల భూములపై ఏళ్ల తరబడి వివాదం కొనసాగుతోంది. ఇందులో 545 ఎకరాల భూములను క్రమబద్ధీకరిస్తూ గత ఏడాది జూన్‌లో రాష్ట్ర మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు జీవో నంబరు-301ని జారీ చేసింది. జీపీఎస్ విధానం ద్వారా బయోమెట్రిక్ పద్ధతిని అనుసరించి పట్టాల జారీకి మండల రెవెన్యూ అధికారులు నిర్ణయించారు. 2014 డిసెంబరుకు ముందు ప్రభుత్వ భూములను ఆక్రమించి ఇంటిపన్ను, కరెంటు బిల్లు, తెల్లరేషన్ కార్డు ఉన్న వారికి 100 చదరపు గజాలలోపు ఉచితంగా క్రమబద్ధీకరించి పట్టాలు ఇచ్చే ప్రక్రియను మొదలుపెట్టారు. గతనెల 26వ తేదీన ఉక్కు ప్రగతి మైదానంలో 6,387 మందికి ఇళ్ల పట్టాలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రారంభించారు.



సీఎం చంద్రబాబు చేతుల మీదుగా పట్టాలు అందుకుంటూ.. (పాత చిత్రం)

## ఇదీ హౌస్ కమిటీ పరిధి

హౌస్ కమిటీ పరిధిలో 50, 60, 61, 62, 63, 64వ వార్డులు ఉన్నాయి. ఈ వార్డుల్లో ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని పది వేల పైచిలుకు కుటుంబాలు నివసిస్తున్నా.... తగిన ఆధారాలతో ముందుకు వచ్చిన వారికే ఇళ్లపట్టాలను అందిస్తున్నారు. అయితే జీవోలో ఉన్న అంశాలపై పూర్తి అవగాహన లేక కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

★ 2008లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో హౌస్ కమిటీ భూ బాధితులకు జీవో నెంబరు-44ను జారీ చేసి దాని ప్రకారంగా 2004 మందికి క్రమబద్ధీకరణ పట్టాలు ఇచ్చారు. పట్టా పొందిన వెంటనే లబ్ధిదారులు వాటిని అమ్ముకోవడానికి, బదిలీ చేసుకోవడానికి, బ్యాంకుల్లో రుణం పొందడానికి వెసులుబాటు కల్పించారు. ఈసారి ఇచ్చిన జీవో నంబరు-301లో కొన్ని షరతులు లబ్ధిదారులను ఆయోమయానికి గురి చేస్తున్నాయి.

## లబ్ధిదారులకు అన్యాయం జరగదు



గాజువాకలో మూడున్నర దశాబ్దాల సమస్యను పరిష్కరించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిది. పట్టాలు పొందిన లబ్ధిదారులకు ఎలాంటి అన్యాయం జరగదు. పట్టా చెల్లుబాటుకు నిర్ణయించిన ఐదేళ్ల కాలపరిమితిని ఎత్తివేయాలని ఇప్పటికే ప్రభుత్వానికి సూచించాం. దీన్ని జీవో నెంబరు-296 మాదిరిగా రెండేళ్లకు కుదించేలా ప్రయత్నిస్తాం. ఈ భూములకు సంబంధించి హైకోర్టులో ఉన్న అంశంపై (రిట్‌పిటీషన్ నెంబరు-6639/2003 కేసు) ప్రజలకు అవగాహన కోసం పట్టాలో పొందుపరిచాం. పట్టాల పంపిణీ పూర్తయ్యాక జిల్లా కలెక్టర్ ద్వారా స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ అనుమతితో కన్వేయన్స్ డీడ్‌ను పొందే వీలు కల్పిస్తాం. రాష్ట్రంలో ఎక్కడా కూడా వెయ్యి చదరపు గజాల స్థలం క్రమబద్ధీకరించిన దాఖలాలు లేవు. ఈ విషయంలో ప్రతిపక్షాలు రాద్ధాంతం చేయడంలో అర్థం లేదు. హౌస్‌కమిటీకి సంబంధించిన రిపోర్టులు, లోగడ జారీ చేసిన జీవో నెంబర్లు 7, 44లను పూర్తిగా చదివితే వాస్తవాలు తెలుస్తాయి. జీవోలో ఉన్న షరతులతో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది లేదు. ఈ విషయంపై బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నాం. పట్టాల ఆధారంగా బీపీఎస్ అమలుకు చర్యలు తీసుకుంటున్నాం. - పల్లా శ్రీనివాసరావు, గాజువాక ఎమ్మెల్యే

## నిబంధనలు ఎత్తివేయాలి..



ఇళ్ల పట్టాలు జారీ చేయడం బాగానే ఉన్నా... అందులో నిబంధనలు సామాన్యులకు ఇబ్బందిగా మారుతున్నాయి. 9,840 మంది దరఖాస్తు చేసుకుంటే 5,386 మందికే పట్టాలు ఇవ్వడం మంచి పద్ధతి కాదు. అందరికీ పట్టాలు ఇచ్చి ఏళ్లనాటి ఇబ్బందులు తీర్చాలి. పెండింగ్ రిజిస్ట్రేషన్లు కావడంతో దస్త్రాలు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనే ఉన్నాయి. పట్టాలు ఇచ్చినందున వాటి దస్త్రాలు తిరిగి విడుదల చేసేలా ఆదేశాలు ఇవ్వాలి.
– టి.శ్రీరామ్మూర్తి, పౌరహక్కుల సంఘం, జిల్లా అధ్యక్షుడు

## ప్రజలను మోసం చేయడమే....



ఆస్తిపై పూర్తిగా హక్కు కల్పించకుండా పట్టాలు జారీ చేయడమంటే... ప్రజలను మోసం చేయడమే. పట్టాల్లో అనేక లొసుగులు ఉంచుకుని... ఉచితంగా అందించామని చెప్పుకోవడం సిగ్గుచేటు. ఇప్పటికైనా ప్రజలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. - జి.సుబ్బారావు. సీపీఎం నాయకుడు

## షరతులను బాధితులకు వివరిస్తాం



పట్టాల పేరుతో ప్రభుత్వం భూ బాధితులకు చేసిన మోసాన్ని వివరించడానికి ఈనెల 24వ తేదీ నుంచి పాదయాత్రలు చేపడుతున్నాం. వాస్తవాలను ఇంటింటికీ కరపత్రాల ద్వారా తెలియజేస్తాం. పట్టాల్లో కోర్టు రిట్ పిటీషన్ అంశాన్ని చేర్చడం ద్వారా... ఇనాందారునికి లేని హక్కును ప్రభుత్వమే కల్పిస్తున్నట్లయింది. పట్టాదారులకు న్యాయం జరిగే వరకు సీపీఐ తరఫున పోరాడుతూనే ఉంటాం. - ఎ.జె.స్టాలిన్, సీపీఐ జిల్లా కార్యదర్శి



ఇళ్ల పట్టాలతో లబ్ధిదారులు

## పట్టాలకు విలువేది.?



పట్టాల్లో విధించిన షరతులతో... వాటికి విలువ లేకుండా పోయింది. ఇప్పటికే భూ బాధితులకు న్యాయం చేయాలని పార్టీ తరఫున ఆందోళనలు సాగిస్తున్నాం. వాస్తవాలను వక్రీకరించి ప్రజలను వంచిచడం ప్రభుత్వానికి మంచిది కాదు. ఈ పట్టాలను రద్దు చేసి అధీకృత పట్టాలు ఇచ్చే వరకు పోరు ఆపేదిలేదు. అన్ని సంఘాలు, రాజకీయ పక్షాలతో ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తాం.
– తిప్పల నాగిరెడ్డి, వైకాపా సమన్వయకర్త

## సందేహాలను నివృత్తి చేస్తున్నాం



ఇళ్లపట్టాలపై లబ్ధిదారుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తున్నాం. ప్రభుత్వం ముందు చూపుతో అన్ని కోణాలను విశ్లేషించి 301 జీవో కింద పట్టాలను జారీ చేసింది. న్యాయపరంగా ఇబ్బందులు తలెత్తకూడదనే పట్టాలో కోర్టు రిట్‌పిటీషన్ అంశాన్ని ప్రభుత్వం పొందుపర్చింది. ఇళ్ల పట్టాలో అయిదేళ్లు, రెండేళ్ల కాలపరిమితి కాకుండా తక్షణమే బదలాయించుకునే అనుమతి ఇవ్వాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాం. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటిపై పూర్తి హక్కులు కల్పించేలా చర్యలు చేపట్టాం.
– టి.వేణుగోపాల్, గాజువాక ఇన్‌ఛార్జి తహసిల్దార్

# సిట్ బృందం క్షేత్రస్థాయి పరిశీలన

కొమ్మాది: బలహీన వర్గాల పేరుతో అడ్డగోలుగా అనర్హులకు పట్టాలు కేటాయించారని, వాటిని రద్దు చేసి ఆ స్థలాలు పేదలకు ఇవ్వాలనే ఫిర్యాదుపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) మంగళవారం క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టింది. రేవళ్లపాలెంలో మధురవాడ సర్వే సంఖ్యలు 214, 196/పిలోని ప్రభుత్వ భూమిలో గతంలో కొందరు తమకు కావాల్సిన వారికి బలహీనవర్గాలుగా చూపి 42 ఇళ్ల స్థల పట్టాలు మంజూరు చేయించుకున్నారు. ఆ పట్టాలు వారికి ఇవ్వకుండా తమ వద్దే ఉంచుకుని రియల్‌ఎస్టేట్ వ్యాపారం నిర్వహించారని సిట్‌కు స్థానికులు ఫిర్యాదు చేశారు. దీనిపై సిట్ బృందం మంగళవారం క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టింది. ఇరుపక్షాల నుంచి వివరాలు సేకరించింది. దీనిపై నివేదికను ఉన్నతాధికారులకు పంపి వారి ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆర్ఐ జి.రాంబాయి పేర్కొన్నారు. సర్వేయరు కె.అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## దేశపాత్రునిపాలెంలో..


పరవాడ: పరవాడ మండలం దేశపాత్రునిపాలెంలో మంగళవారం సిట్ బృందం పర్యటించింది. ఏసీపీ కె.రంగరాజు, సీఐ తిరుమలరావు, తహసిల్దారు గోపాలకృష్ణ, సర్వేయర్ సింహాచలం, వీఆర్వో గౌరీ తదితరులు రెవెన్యూ పరిధి 361, 315, 360, 364, 365, 363, 367, 326, 358 తదితర సర్వే నెంబర్లలో ఎన్‌వోసీలు జారీ చేసిన మాజీ సైనికుల డిపట్టా భూములను పరిశీలించారు. మ్యాప్‌లు, రికార్డులు ఆధారంగా ఆయా భూముల్లో కలియతిరిగారు. వాటి స్థితిగతులను పరిశీలించి వివరాలను నమోదు చేసుకున్నారు. ఏసీపీ రంగరాజు మాట్లాడుతూ దేశపాత్రునిపాలెం రెవెన్యూలో మాజీ సైనికులకు ఇచ్చిన డిపట్టా భూముల్లో 2002 సంవత్సరం తర్వాత 17 సర్వే నెంబర్లలో 17 ఎన్‌వోసీలు జారీ చేశారన్నారు. ఎన్‌వోసీల జారీలో అవకతవకలు జరిగాయా అనే విషయమై ప్రాథమిక విచారణ చేయడానికి ఇక్కడికి వచ్చామన్నారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇటువంటి ఎన్‌వోసీలు 69 జారీ అయ్యాయని, వీటిపై పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్నామని వెల్లడించారు. పరవాడ తహసిల్దారు మల్లేశ్వరరావు, వీఆర్వో సన్యాసిరాజు తదితరులు పాల్గొన్నారు.

# రూప కుటుంబీకులకు మహిళాసంఘాల పరామర్శ

తగరపువలస: ప్రేమోన్మాది హరిసంతోష్ (24) చేతిలో సజీవ దహనమైన పొట్నూరు రుక్మిణీరూప(19), ఆమె తమ్ముడు ఉపేంద్ర (15) కుటుంబ సభ్యులను పలు మహిళాసంఘాల ప్రతినిధులు మంగళవారం పరామర్శించారు. ఐద్వా జిల్లా కార్యదర్శి కె.నాగరాణి, ఉపాధ్యక్షులు భాగం లక్ష్మి, బోనెల రాంబాయి, సాయిసరిగమప వ్యవస్థాపకులు హర్షవల్లి, సభ్యురాలు లత, చైతన్య మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజేశ్వరి, జిల్లా కార్యదర్శి అన్నపూర్ణలు తగరపువలస దరి టి.నగరపాలెంలో ఉంటున్న రూప నాన్నమ్మ అప్పచ్చమ్మ, తల్లి సరోజినిలను పరామర్శించారు. అనంతరం మహిళా సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ మహిళలకు రక్షణ కరవయ్యిందన్నారు. చట్టాలు పటిష్టంగా అమలు చేయడంలో పాలకులు విఫలమవుతున్నారన్నారు. అశ్లీల చిత్రాలు, ఇంటర్‌నెట్, సెల్‌ఫోన్ల కారణంగా పిల్లలు పక్కదోవ పడుతునారని అభిప్రాయపడ్డారు.

# హాయ్! బుజ్జీ!!

# 2034లో మీ దగ్గరా చూడొచ్చు!



◆ హాయ్... సూర్యుడు గారూ! నాపేరు కిట్టూ! హాయ్‌బుజ్జీ తరఫున మిమ్మల్ని సరదాగా పలకరిద్దామని వచ్చా. 'నా గురించి తెలియనిదేముందబ్బా?' అనుకుంటున్నారేమో కానీ మరేమీ లేదు.. రెండు మూడు రోజులుగా అంతా మీ సంగతులే మాట్లాడుతున్నారు... అమెరికాలో, ప్రసార మాధ్యమాల్లో సంపూర్ణ సూర్యగ్రహణం అంటూ హల్‌చల్ నడిచింది. అవునుగానీ ఇంతకీ మీరు మా దగ్గర ఇలా ఎప్పుడు కనిపిస్తారేంటి?

▶▶ నన్ను కలవడానికి వచ్చినందుకు చాలా సంతోషం కిట్టూ. మీ దగ్గర నా సంపూర్ణ సూర్యగ్రహణం చూడాలంటే 2034 వరకు ఆగాల్సిందే. లేదంటే 2019లో దక్షిణ అమెరికా దేశాల దగ్గర కనిపిస్తానిలా. అప్పటిలోగా నా గ్రహణం గురించి మీ శాస్త్రవేత్తలేమైనా కొత్త విషయాలు తెలుసుకుంటారేమో చూద్దాం.

◆ అవును నాకూ ఉత్సాహంగానే ఉంది. అది సరే... మరి ఇప్పటి సూర్యగ్రహణం సంగతులు ఏంటి?

▶▶ ఆ విషయానికే వస్తున్నా. కానీ ఇంకాస్త దూరంగా నిలబడు! లేదంటే నా వేడిని తట్టుకోలేవు. భూమికీ, నాకూ మధ్య చంద్రుడు వచ్చినప్పుడు, మీ భూమిపై కొంత భాగంలో నేను కనిపించను. దాన్నే సూర్యగ్రహణం అంటారని వినే ఉంటావుగా. అత్యంత ప్రకాశవంతంగా వెలిగే నేను చంద్రుడి ఛాయ వల్ల ఒక సన్నటి అంచులా కనిపిస్తా. అప్పుడు ఆ ప్రదేశంలో మాత్రం సూర్యగ్రహణం కనిపిస్తుంది. ఇప్పుడు అమెరికాలో జరిగింది అచ్చంగా ఇదేనన్నమాట.

◆ అయితే ఈసారి వచ్చిన సంపూర్ణ గ్రహణం దాదాపు 99 ఏళ్ల తర్వాత ఏర్పడిందటగా. పసిఫిక్ తీర ప్రాంతం నుంచి అట్లాంటిక్ తీరం వరకు మీ గ్రహణం వల్ల చీకటి పడటం చాలా అరుదైన విషయమంటూ మా శాస్త్రవేత్తలూ చెబుతున్నారు. ఎప్పుడో 1918లో ఇలాంటి గ్రహణం కనిపించిందట. మళ్లీ ఇన్నాళ్లకు ఇలా. అందుకే దీనికి 'గ్రేట్ అమెరికన్ ఎక్లిప్స్' అంటూ పేరూ పెట్టేశారు.

▶▶ అవును కిట్టూ. అమెరికా ఒరెగాన్ నుంచి దక్షిణ కరోలినా వరకు 14 రాష్ట్రాల మీదుగా 98 కిలోమీటర్ల నుంచి 113 కిలోమీటర్ల మేర నాకు చంద్రుడు అడ్డొచ్చాడు. ఈ తతంగమంతా 2 గంటల 40 నిమిషాల పాటు జరిగింది. అందుకే ఆ ప్రాంతమంతా పట్టపగలే రెండు మూడు నిమిషాలు చీకటయ్యింది. అప్పుడు నా గ్రహణాన్ని చూడ్డానికి భారీ ఏర్పాట్లే జరిగాయనుకుంటా!

◆ అవునవును. సోమవారం అమెరికాలో అన్ని చోట్లా ఒకటే సందడి. అమెరికాలో కొన్ని చోట్ల పాక్షికంగా కనిపిస్తే కొన్ని రాష్ట్రాల్లో మాత్రం సంపూర్ణంగా గ్రహణం కనిపించింది. నేను నేరుగా చూడలేదు కానీ నాసా వాళ్లు అందించిన ప్రత్యేక ప్రసారాల్లో చూశా. విద్యార్థులకు అంతరిక్షం విషయాలు పుస్తకాల్లోనే తప్ప నిజంగా చూపించడానికి కుదరదు కదా. కానీ ఈ సందర్భంగా ఆరిజోనా స్టేట్ యూనివర్సిటీ, నేషనల్ ఇన్‌ఫార్మల్ స్టెమ్ ఎడ్యుకేషన్ నెట్‌వర్క్ లాంటివి పిల్లల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. కళ్లకు హాని జరగకుండా ఉండేందుకు కళ్లజోళ్లు ఇచ్చి నేరుగా సూర్యగ్రహణాన్ని దగ్గరుండి చూపించాయి. కొన్ని మ్యూజియాల్లో వారి కోసం గ్రహణంపై తరగతులు నిర్వహించాయి. టెలిస్కోపులిచ్చి, దాంట్లోంచి గ్రహణాన్ని చూపిస్తూ వివరాలు చెప్పుకొచ్చాయి. ఇదంతా భలేగా సాగిపోయింది.

▶▶ శాస్త్రవేత్తలు కూడా చాలా ఆసక్తి చూపినట్టున్నారే!

◆ అవును మరి. అమెరికా అంతరిక్ష పరిశోధనా కేంద్రం నాసా వారైతే మరీనూ. ఏదో రాకెట్ ప్రయోగానికి కౌంట్‌డౌన్ పెట్టినట్లు మీ గ్రహణానికీ పెట్టి ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఇక చాలామంది శాస్త్రవేత్తలైతే ఆ సమయంలో మిమ్మల్నీ, చంద్రుడినీ టెలిస్కోపుల ద్వారా ఎంతో పరీక్షగా చూశారు. దాన్నుంచి వాళ్లు నేర్చుకునే విషయాలు మీపై చేసే పరిశోధనల్లో ఎంతో ఉపయోగపడతాయని చెబుతున్నారు వాళ్లు.

మరో విషయం చెప్పడం మరిచా. మీ గ్రహణాన్ని నేల మీద నుంచే కాదు. విమానాల్లోంచి, సముద్రంలో ఓడల మీద నుంచి కూడా చూశారు కొంత మంది. ఇక వస్తా సూర్యుడు గారూ! ఈ కబుర్లన్నీ మా వాళ్లకీ చెప్పాలి కదా!

▶▶ సరే కిట్టూ. బైబై మరి!

అందం చూసే కళ్లలో ఉండదు, సాయం చేసే చేతుల్లో ఉంటుంది

- అబ్దుల్ కలాం

## పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Protection = రక్షణ
- మనోజ్ఞం = అందం

## నవ్వుల జల్లులు!



**టీచర్:** కళ్లు, ముక్కు, చెవులు ఎందుకు ఉపయోగపడతాయి?

**బిట్టు:** కళ్లద్దాలు పెట్టుకోవడానికి టీచర్!

**- జి. వెంకట రమణ,** తూర్పునాయుడుపాలెం



**టీచర్:** రామూ! పిల్లుల జాతికి చెందిన జంతువుల పేర్లు చెప్పు?

**రాము:** తల్లి పిల్లి, తండ్రి పిల్లి, పిల్లి పిల్లలు టీచర్!

**- పి. నారాయణ,** అనంతపురం

## ప్రశ్నలోనే సమాధానం!

ఇక్కడున్న ఆంగ్ల పదాల్లోనే దాని పక్కనున్న తెలుగు పదాల సమానార్థకాలు ఉన్నాయి. అవేంటో కనిపెట్టండి.

1. Boxలో ఎద్దు ☐☐
2. Beatలో తిను ☐☐☐
3. Teamలో తేనీరు ☐☐☐
4. Stageలో వయసు ☐☐☐
5. Priceలో మంచు ☐☐☐
6. Partలో కళ ☐☐☐
7. Phoneలో ఒకటి ☐☐☐
8. Earthలో చెవి ☐☐☐

**- ఎస్. మణెమ్మ,** కాజీపేట

## పట్టికలో పదాలు

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| P | F | I | E | S | P | D | T | B | N | L | P |
| C | E | T | U | J | T | H | R | I | I | N | Q |
| J | K | N | A | R | D | H | A | E | B | H | J |
| H | E | F | M | S | A | T | U | R | N | B | I |
| V | I | M | M | L | F | N | E | M | A | U | I |
| Y | G | F | E | N | O | T | U | H | N | Z | K |
| U | I | I | R | E | I | W | T | S | P | M | G |
| M | S | Q | C | P | H | C | R | W | M | E | F |
| A | P | L | U | T | O | A | M | S | E | L | A |
| S | O | J | R | U | M | M | D | E | A | R | M |
| D | I | A | Y | N | R | X | H | G | M | D | X |
| R | E | E | P | E | O | F | B | N | H | O | O |

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

MERCURY, VENUS, EARTH, MARS, JUPITER, SATURN, URANUS, NEPTUNE

## చుక్కలు కలపండి



## చిలిపి ప్రశ్న

నూతిలో ఉన్న పది కప్పల్లో తొమ్మిది చచ్చిపోతే ఇంక ఎన్ని ఉంటాయి?

**- జి. రమేష్,** పెనుబర్తి

జవాబులు: బొమ్మలో ఉన్నవే: Xantus, Xerus, Xray, Xiphias, X ray fish చిలిపి ప్రశ్న: పదీ ఉంటాయి! ప్రశ్నలోనే సమాధానం: 1. Ox 2. Eat 3. Tea 4. Age 5. Ice 6. Art 7. One 8. Ear



## బొమ్మలో ఉన్నవే

బొమ్మలో X ఆంగ్ల అక్షరంతో మొదలయ్యే అంశాలున్నాయి. అవేంటో పట్టుకుని గడుల్లో రాయగలరా?

X

## ఈటీవీలో ఈనాడు

**ఉదయం**

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: వ్యాపారాభివృద్ధికి బుధవారం గణపతిని ఎలా పూజించాలి?, చిత్రపటాలు అదృష్టాన్నిస్తాయా?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: సామాన్యుడు (జగపతిబాబు, కామ్నజెత్మాలని).

**మధ్యాహ్నం**

12-00: అభి'రుచి': మసాలా వంటలు 'చికెన్ మంచూరియా', 'కీమాఫ్రై', కారం కారంగా 'క్రాబ్స్‌పెప్పర్‌ఫ్రై', చెఫ్స్ స్పెషల్ 'ప్రాన్స్‌పకోడీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి-2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

**సాయంత్రం**

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

**రాత్రి**

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

## ఈటీవీ ప్లస్

**ఉదయం** 11:00 కిక్ రిపీట్

**మధ్యాహ్నం** 12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 మహాతల్లి రిపీట్

01:15 ఫ్రూట్స్ రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు రిపీట్

03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్

03:30 పోవే..పోరా రిపీట్

**సాయంత్రం**

04:30 నా షో నా ఇష్టం

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

**రాత్రి**

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 నా షో నా ఇష్టం

09:00 పటాస్

09:30 అల్లరే అల్లరి

10:00 సరదాగా కాసేపు

10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్

11:00 పటాస్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

## ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)

★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)

★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)

★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)

★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)

★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)

★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)

★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, సా. 4:00)

★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00)

★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)

★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (మ. 2:00, రా. 7:00)

★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (మ. 2:30, రా. 09:30).

## ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: జీవనజ్యోతి (జయసుధ), 10-00: మార్నింగ్ షో: భార్యాభర్తల బంధం (బాలకృష్ణ, రజని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మువ్వగోపాలుడు (బాలకృష్ణ, విజయశాంతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: జనం (సాయికుమార్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: పెద్దలు మారాలి (కృష్ణ, జమున), 10-00 సెకండ్ షో: అగస్టు 15 రాత్రి (అర్జున్, గౌతమి).

## ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ శాండ్విచ్ & హార్స్‌గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – స్పినాచ్ బేసిల్ క్రేప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – వెన్న చెక్కలు & మొక్కజొన్న బూరెలు, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – టమోట కోకోనట్ సూప్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (వృద్ధ వయసు వారికోసం) – క్యాబేజి చట్నీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - వంకాయ పప్పు & వంకాయ రోటి పచ్చడి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - పటిస్టప (బెంగాలీ క్యూసైన్), మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – ఆలూ పన్నీర్ బైట్స్, మ.12.30, రా.8.45: "కా అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - దొండకాయ చట్నీ అవకాడో చపాతీ రోల్, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - బట్టర్ గార్లిక్ పెప్పర్ ప్రాన్స్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్)– జపనీస్ ఫిష్ సూప్ & ప్రాన్స్ అండ్ ఫిష్ క్యాబేజి, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - స్ప్రౌట్స్ గోకరకాయ కూర, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – చాక్లెట్ కప్ కేక్స్ & ఫిష్ ఫింగర్స్, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – సెజ్వాన్ చిల్లీ నూడుల్స్, మ.2.30: చోటా షెఫ్ – చికెన్ విత్ ఎగ్ ఫ్రై, మ.3.00: పదండి విందుకు – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.5.15: స్నాక్స్ - బ్రెడ్ దహీ వడ.

## ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

**ఉదయం:** 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ పద్మనాభ స్వామి ఆలయం, పద్మనాభం, విశాఖపట్నం, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్)

## ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

**ఉదయం:** 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30తీర్థయాత్ర: శ్రీహరిహరక్షేత్రం, కర్మన్‌ఘాట్, హైదరాబాద్, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీ భవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

## ఏ ఛానల్లో ఏముంది.. 23-08-2017

**ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు-కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 అష్టగణపతితత్వం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 భక్తి చైతన్యం, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయదర్శనం - త్రివిక్రమాలయం, 09-30 దేవీసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

**ఉదయం:** 06-00 శ్రీవిష్ణు సహస్రం, 06-30 గోవింద నామాలు, 7-00 అర్చన, 7-30 శ్రీవేంకటేశ్వరస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 వినాయక వైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీవేంకటేశ్వరస్తోత్రం, 05-30 గోవిందనామాలు, 06-00 శ్రీవిష్ణుసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 గణేశాయ నమః 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

**ఉదయం:** 07-30 గోపురం, 08-00 సినిమా: భీమవరం బుల్లోడు, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: జై చిరంజీవా.

**ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: సీతారామరాజు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: పెళ్ళిసందడి, **సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

**ఉదయం:** 06-00 టెలిషాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: శీను, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: గోలిమార్, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: కరెంట్ తీగ.

ఉదయం: 06-16 ప్యాసింజర్ 57, 07-43 ఫైనల్ డెస్టినేషన్ 5, 09-25 ఫూల్స్ గోల్డ్, 11-28 స్టెప్ అప్, మధ్యాహ్నం: 01-21 ది తక్సెడో, 03-03 జాక్ ది జయింట్ స్లేయర్, సాయంత్రం: 05-11 ఘోస్ట్ రైడర్: స్పిరిట్ ఆఫ్ వెంగెన్స్, 06-55 10000 బీసీ, రాత్రి: 09-00 గెట్ స్మార్ట్, 11-03 ఘోస్ట్ షిప్.

## భూసేకరణకు గెజిట్ నోటిఫికేషన్

**ఆనందపురం, న్యూస్‌టుడే:** ఆనందపురం - పెందుర్తి రహదారి విస్తరణకు సంబంధించి సర్వే బృందాలు అందించిన సమాచారంతో గెజిట్ నోటిఫికేషన్ పత్రాలు 16వ జాతీయ రహదారి ప్రత్యేక ఉపకలెక్టర్ కార్యాలయం నుంచి ఆనందపురం తహసీల్దార్ కార్యాలయానికి మంగళవారం చేరాయి. ఈ పత్రాలను తహసీల్దార్ కార్యాలయంలోని నోటీసు బోర్డులో పొందుపర్చారు. తహసీల్దార్ కె.వి. ఈశ్వర రావు మాట్లాడుతూ ఈ పత్రాలలో ఆనందపురం మండలంలోని నారాయణ గజపతిపురం (ఎన్‌జీఆర్ పురం) రెవెన్యూ గ్రామానికి సంబంధించి బిట్-1, బిట్-2గా పలు సర్వే సంఖ్యల్లోని భూములు, గండిగుండం రెవెన్యూ గ్రామ పరిధిలో కొన్ని సర్వే సంఖ్యలకు సంబంధించిన భూముల అవసరం ఉంటుందని ప్రకటించారన్నారు. ఆయా సర్వే సంఖ్యలలోని భూములను భూసేకరణలో ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. అభ్యంతరాలుంటే తెలియజేయాలన్నారు. సంబంధిత పంచాయతీ కార్యాలయాల్లోనూ ఈ పత్రాలను ప్రజల కోసం అందుబాటులో ఉంచామన్నారు.

## ఆకట్టుకున్న 'ఆకృతి ఎలైట్' ప్రదర్శన

**ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే:** హోటల్ గేట్‌వేలో ఆకృతి ఎలైట్ ప్రదర్శనను మంగళవారం మిసెస్ విశాఖ-17 సోనాలి ప్రారంభించారు. నిర్వాహకురాలు శశి నాహత మాట్లాడుతూ నగరవాసుల అభిరుచికి తగినట్లుగా విభిన్న రకాల చీరలు, డ్రెస్ మెటీరియల్స్, 916 జ్యూయలరీ, ఆర్టిఫిషియల్ జ్యూయలరీ, గృహోపకరణాల వస్తువులతో కూడిన 57 స్టాల్స్‌ను ఒకే వేదికపైకి తీసుకువచ్చామన్నారు. ఈ నెల 23వ తేదీ రాత్రి 9 గంటల వరకు ప్రదర్శన, అమ్మకాలు జరుగుతాయని, నగరవాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ప్రదర్శనలో ఆభరణాలు తిలకిస్తున్న మిసెస్ వైజాగ్ సోనాలి

## వేలం ద్వారా రూ.1.95 కోట్ల ఆదాయం

**ఎం.వి.పి.కాలనీ :** హౌసింగ్‌బోర్డు ద్వారా ఖాళీ ఇళ్లకు నిర్వహించిన వేలం పాటల్లో రూ. 1.95 కోట్ల మేర ఆదాయం సమకూరింది. హెచ్.బి.కాలనీలోని హౌసింగ్‌బోర్డు కార్యాలయం వద్ద జరిగిన వేలం పాటల్లో పెందుర్తి దరి కృష్ణరాయపురం, మధురవాడ(కొమ్మాది రోడ్డు)లోని 12 ఎం.ఐ.జి., హెచ్.ఐ.జి. ఇళ్లకు వేలం పాటలు నిర్వహించగా.. 9 ఇళ్లు విక్రయించారు. కృష్ణరాయపురంలో 8 ఎం.ఐ.జి.లకు ఒక్కొక్కదానికి రూ. 16.60 లక్షలుగా ధర నిర్ణయించగా, రూ. 17.40 లక్షల నుంచి రూ. 22.75 లక్షల వరకు పాటదారులు పాడుకున్నారు. మధురవాడలోని నాలుగు హెచ్.ఐ.జి. ఇళ్లకు ఒక్కొక్కదానికి కనీస ధర రూ. 30.50 లక్షలుగా నిర్ణయించగా, ఒకటి మాత్రమే రూ. 33 లక్షలకు అమ్ముడైంది. సంస్థకు రూ. 1.95 కోట్ల మేర ఆదాయం వచ్చింది.

## తిరుమలదర్శిని

వసతి: రూ.500: అక్టోబరు 10 నుంచి డిసెంబరు 21 వరకు (అక్టోబరు 13, 14, 19, 20, 21, 22న తప్ప), రూ.100: అక్టోబరు 10 నుంచి డిసెంబరు 21 వరకు (అక్టోబరు 13, 14, 19, 20, 21, 22న తప్ప), రూ.50: ఖాళీలు లేవు, శ్రీనివాసం (రూ.200): అక్టోబరు 10 నుంచి డిసెంబరు 21 వరకు(అక్టోబరు 13, 14, 19, 20, 21, 22న తప్ప), దర్శనం: రూ.50: ఖాళీలు లేవు, రూ.300 (శీఘ్రదర్శనం): ఆగస్టు 28 నుంచి నవంబరు 30 వరకు (సెప్టెంబరు 2, 5, 19, 23, 27, 29, 30, అక్టోబరు 1, 6, 7,8, 13, 14న తప్ప) ఖాళీలున్నాయి.

**నోట్:** దర్శన, వసతి వివరాలు : . ఆగస్టు 25 నుంచి డిసెంబరు 21 వరకు గల సమాచారం మాత్రమే

**కల్యాణ మండపం:** తితిదే కల్యాణ మండపం ఆగస్టు 30 వరకు ఖాళీలున్నాయి. **ఫోన్ నంబర్:** తి.తి.దే. కల్యాణ మండపం: 2550265

## తెరపై ఈనాడు

**ఆనందో బ్రహ్మ:** శారద, విమాక్స్-2, శ్రీకన్య, ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-2

**ప్రతిక్షణం:** శ్రీవెంకటేశ్వర, పరమేశ్వరి పిక్చర్ పేలస్

**ANNABELLE: CREATION:** రమాదేవి, మెలోడి

**నేనే రాజు నేనే మంత్రి:** శ్రీరామ, జ్యోతి, ఊర్వశి, విమాక్స్-3 ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-1 (6.50, 9.50) ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-3 (11.00, 2.15)

**జయ జానకి నాయక:** శరత్, కామేశ్వరి (11.00, 2.30), విమాక్స్-1, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-1

**లై:** వెంకటేశ్వర, సంగం, కామేశ్వరి (6.15, 9.45); ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-3 (6.30, 9.45) శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-2,

**ఫిదా :** జగదాంబ, కిన్నెర,

**నిన్నుకోరి :** గోకుల్

**గౌతమ్‌నంద :** లీలామహల్



## నగరంలో 'ఈనాడు'

★ ఉదయం 10 గంటలకు నక్కవానిపాలెం వివేకానంద కల్యాణ మండపంలో డిటెన్షన్ విధానంపై రౌండ్ టేబుల్ సమావేశం ★ జీవీఎంసీ ఇందిరా ప్రియదర్శిని స్టేడియం జిల్లా స్పోర్ట్సు అథారిటీ, ఫ్రెండ్స్ హాకీ టోర్నమెంట్ ఆధ్వర్యంలో అంతర పాఠశాలల హాకీ టోర్నమెంట్ ★ కె.జి.హెచ్ మెయిన్‌గేట్ వద్ద కేజీహెచ్ కాంట్రాక్టు వర్కర్ల సమస్యలపై ధర్నా ★ 11 గంటలకు జిల్లా ప్రజా పరిషత్తు సర్వసభ్య సమావేశం ★ మధ్యాహ్నం 1.10 గంటలకు వై.ఎం.సి.ఎ సింఫణి హాల్‌లో సిల్క్ ఇండియా ఎక్స్‌పో -2017 ప్రారంభం ★ 5 గంటలకు పెదవాల్తేరు కరకచెట్టు పోలమాంబ అమ్మవారి దేవస్థానంలో గురుపూజ మహోత్సవం ★ సనప్ర హోటల్ సింఫణి కాన్ఫరెన్సు హాల్‌లో ఎన్.ఆర్.ఐ.పి.ఎ సమావేశం. ★ శివాజీపాలెం ఎం.వి.వి భవన్ హాస్టల్ వద్ద విద్యార్థుల దాండియా నృత్యం. ★ 6.30 గంటలకు మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో సాయిప్రియరాగ ప్రభ కార్యక్రమం

## చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 90; డ్రెస్డ్: 150; స్కిన్‌లెస్: 160.

**వెన్‌కాబ్:** ఫారం గేటు ధర: 79; లైవ్: 93; డ్రెస్డ్: 137; స్కిన్‌లెస్: 153.

(కిలోకి – రూపాయలలో)

## చేపల దిబ్బడిపాలెంలో భూకబ్జా

**చేపలుప్పాడ (గ్రామీణ భీమిలి) :** చేపలుప్పాడ పంచాయతీ చేపలదిబ్బడిపాలెంలో దాదాపు రూ. 75 లక్షల విలువైన సుమారు 15 సెంట్ల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురయ్యింది. ప్రభుత్వ మానసిక వైద్యాలయంలో ఉద్యోగ విరమణ పొందిన ఓ వ్యక్తి ఈ స్థలాన్ని కబ్జా చేసి స్థలం చుట్టూ సిమెంటు ఫెన్సింగు స్తంభాలు పాతాడు. ఆక్రమిత స్థలం బీచ్‌రోడ్డు నాలుగు వరుసల రహదారికి అత్యంత సమీపంలో ఉంది. ఈ ప్రాంతంలో గజం రూ. 12 వేల వరకూ ధర పలుకుతోంది. విలువైన ఈ స్థలం కబ్జాపై దిబ్బడిపాలెం గ్రామపెద్దలు, యువకులు భీమిలి తహసీల్దారు గంగాధరరావుకు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ ఆక్రమణను అడ్డుకుని కబ్జాదారులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు. వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ పేర్కొన్నారు.

## మద్యం దుకాణ ఏర్పాటు ప్రయత్నాలను అడ్డుకున్న స్థానికులు

**తాటిచెట్లపాలెం :** కంచరపాలెం రవీంద్రనగర్ ప్రాంతంలో మంగళవారం సాయంత్రం మద్యం దుకాణం ప్రారంభించేందుకు వ్యాపారులు చేసిన ప్రయత్నాలను స్థానికులు అడ్డుకున్నారు. రవీంద్రనగర్‌లో జనావాసాల మధ్య ఉన్న మద్యం దుకాణాన్ని తరలించాలని గత రెండు నెలలుగా కాలనీవాసులు ఆందోళన చేస్తున్నారు. మద్యం వ్యాపారులు మాత్రం వారిని ఏ మాత్రం పట్టించుకోకుండా పోలీసు బలగాలతో దుకాణం ప్రారంభించేందుకు ప్రయత్నించారు. రవీంద్రనగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోషియేషన్ ప్రతినిధులు, కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో అక్కడకు వెళ్లి వారి ప్రయత్నాలను అడ్డుకున్నారు. కంచరపాలెం సీఐ చంద్రశేఖర్, ఎస్.ఐ.సూర్యనారాయణ సిబ్బందితో వెళ్లి మద్యం దుకాణం ఏర్పాటు చేస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు. సీపీఎం నాయకురాలు బొట్టా ఈశ్వరమ్మ కాలనీవాసులకు సంఘీభావం తెలిపారు.



# దివ్యాంగదీనం..!

మహానగరంలో అత్యంత రద్దీగా ఉంటే కూడళ్లలో హను మంతవాక ఒకటి. నిత్యం కొన్ని వేల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. జాతీయ రహదారి కావడంతో భారీ వాహనాలు కూడా దూసుకొస్తుంటాయి. ఆ దరి నుంచి ఈ దరికి రావాలంటే అర్ధగంట సమయం పడుతుంది. అలా దూసుకొస్తున్న వాహనాల మధ్య నుంచి ఓ దివ్యాంగుడు ఇలా ప్రమాదకరంగా రోడ్డు దాటుతున్నాడు. దివ్యాంగులు రహదార్లు దాటేందుకు ప్రత్యేక ఏర్పాట్లు లేకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది.

# దృశ్యం.. అభ్యంతరం..

బీచ్‌రోడ్డులోని కుర్సుర ఎదురుగా అన్నమయ్య విగ్రహం వెనుక ఏర్పాటు చేసిన ఈ పోస్టర్ పట్ల పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం వేళల్లో వేలాది మంది చిన్నారులు, మహిళలు, వృద్ధులు ఈ ప్రాంతంలో నడకకు వస్తుంటారు. హీరోహీరోయిన్లు అదరాలను చుంభించుకుంటున్న ఈ దృశ్యం తమకు అసౌకర్యం కలిగిస్తోందని, ఈ ప్రాంతంలో ఇలాంటి పోస్టర్ ఏర్పాటు చేయడానికి ఎలా అనుమతి ఇచ్చారో తెలియడం లేదని స్థానికులు వాపోతున్నారు. జీవీఎంసీ అధికారులు స్పందించి వెంటనే ఈ పోస్టర్‌ను తొలగించాలని కోరుతున్నారు.








## కొమ్మ.. కొమ్మకో..
# సంతాన రెమ్మ

విశాఖ నగర పరిధిలోని బైరవకోన ప్రాంతమిది. సంతానం లేనివారు ఈ స్వామి చెంతకు వచ్చి అక్కడున్న చెట్టుకు భార్యభర్తల్లో ఒకరు ఎర్రని వస్త్రం, ఎర్రని గాజులు కడితే సంతానం కలుగుతుందని విశ్వాసం. అలా కట్టిన గాజులు, ఎర్రని గుడ్డలతో చెట్టు కొమ్మలన్నీ ఎర్రగా మారిపోయాయి. బరువు పెరగడంతో కొమ్మలన్నీ వంగి అదో పర్ణశాలలా దర్శనమిస్తోంది.



# నావ కదలదు.. మెదలదు..

బీచ్‌రోడ్డులోని రాజీవ్‌స్మృతి భవన్ ఎదుట ఇలా తెరచాప కట్టిన నావను ప్రదర్శనగా ఉంచారు. సముద్రంలోకి వెళ్లేందుగా సిద్ధంగా ఉన్నట్లుగా కనిపిస్తున్న ఈ దృశ్యం సందర్శకులను ఆకట్టుకుంటోంది..

చిత్రాలు: గోపీ, నాయుడు, ఈనాడు

# కళాంజలిలో చందేరి కుర్తా నయా కలెక్షన్స్




ఈనాడు, హైదరాబాద్

కళాంజలిలో ఈతరం మెచ్చే సరికొత్త వస్త్ర కలెక్షన్లు వచ్చాయి. వానాకాలంలో ధరించడానికి అనువైన.. మరెక్కడా దొరకని డిజైన్లతో పెటిట్ బ్లాసమ్ వస్త్రశ్రేణిని తీసుకొచ్చింది. పక్షులు, పువ్వుల ఎంబ్రాయిడరీ, ప్రింట్స్‌తో ఇవి ఎంతో స్టైలిష్‌గా ఉన్నాయి.

చందేరి కుర్తాపై పాస్టల్ ఫ్లోరల్ ఎంబ్రాయిడరీ, యోక్ వద్ద పిన్‌టక్ డిటైల్‌తో రూపొందిన వస్త్రాలు ఎంతో నాజూగ్గా ఉన్నాయి. ముదురు ఎరుపు, ఆకుపచ్చ రంగుల్లో ఈ డిజైన్లు అందుబాటులో ఉన్నాయి. వివరాలకు www.kalanjali.com, www.facebook.com/kalanjaliworld సందర్శించండి.

# ఆక్సిజన్ బకాయిల చెల్లింపునకు నిధులు

**✦ పెద్దాస్పత్రికి రూ. 80 లక్షల కేటాయింపు ✦ 'ఈనాడు' కథనానికి స్పందన**

*వన్‌టౌన్, న్యూస్‌టుడే:* ఉత్తరాంధ్ర జిల్లాల ఆరోగ్య ప్రదాయిని కేజీహెచ్ అవసరాల కోసం వినియోగించే మెడికల్ ఆక్సిజన్ బిల్లుల చెల్లింపునకు ప్రభుత్వం ఎట్టకేలకు నిధులు విడుదల చేసింది. దాదాపు 1650 పడకలతో విస్తరించిన పెద్దాస్పత్రిలో ప్రతీరోజూ సుమారు 200 మంది రోగులకు ఆక్సిజన్ వినియోగిస్తారు. గతేడాది బకాయి, ఈ ఏడాది మొదటి రెండు క్వార్టర్లకు ఇంతవరకు నిధులు విడుదల కాలేదు. ఇటీవల ఉత్తర ప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ బీఆర్డీ ఆసుపత్రిలో పాత బకాయిలు చెల్లించని కారణంగా అక్కడి గుత్తేదారు ఆక్సిజన్ సరఫరా నిలిపివేశారు. సకాలంలో ఆక్సిజన్ అందక ఆ ఆసుపత్రిలో పలువురు చిన్నారులు మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఈ నెల 13న పెద్దాస్పత్రిలో ఆక్సిజన్ సరఫరా, నిధుల బకాయిలపై 'ఈనాడు'లో ప్రచురించిన కథనానికి ప్రభుత్వం స్పందించి బకాయిల చెల్లింపులకు నిధులు విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 20 ఆసుపత్రులకు నిధులు విడుదల కాగా కేజీహెచ్‌కు రూ. 80 లక్షల వరకు కేటాయించారని ఆసుపత్రి పర్యవేక్షక వైద్యాధికారి డాక్టర్ జి.అర్జున తెలిపారు. ఈ నిధులతో గత ఏడాది బకాయి సుమారు రూ. 23 లక్షలు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొదటి ఆరునెలలకు సుమారు రూ. 50 లక్షలు పూర్తిగా చెల్లిస్తామన్నారు. బకాయిలున్నప్పటికీ మెడికల్ ఆక్సిజన్ సరఫరాలో ఎటువంటి ఇబ్బంది లేదని, కంపెనీ నేరుగా ఆసుపత్రికి సరఫరా చేస్తోందని చెప్పారు. ఆసుపత్రిలో మూడు చోట్ల ఆక్సిజన్ నిల్వకేంద్రాలను ఏర్పాటు చేసి వాటి ద్వారా వార్డులకు నేరుగా ఆక్సిజన్ సరఫరా చేస్తామని ఆయన వివరించారు.



పిల్లల వార్డులో మెడికల్ ఆక్సిజన్ సరఫరా యూనిట్